# వరంగల్ వార్త

వరంగల్ అర్బన్, రూరల్, మహబూబాబాద్, జయశంకర్, జనగామ,ములుగు

గురువారం 23, మార్చి 2023 | 16 పేజీలు


## ఉగాది ప్రజల జీవితాల్లో వెలుగులు నింపాలి

- రాష్ట్ర మంత్రి ఎర్రబెల్లి దయాకర్‌రావు



2లో...

## హెచ్3ఎన్2 వైరస్‌తో.. కలవరం



### ఆందోళన చెందుతున్న ప్రజలు

### వైరస్ సోకకుండా జాగ్రత్తలు తీసుకోవాలంటున్న డాక్టర్లు

**వరంగల్, ప్రభాతవార్త ప్రతినిధి:** వరుస వైరస్‌ల వ్యాప్తితో జనం ఆందోళన చెందు తున్నారు. 2020 జనవరి నుండి రెండు సంవత్సరాల పాటు కరోనా వేరియెంట్‌ల బారిన పడి ఇబ్బందులు ఎదుర్కొన్న జనం ఇప్పుడిప్పుడే ఉపశమనం పొందుతున్నారు. కరోనా, ఆల్ఫా, బీటా, ఒమెక్రాన్ తదితర వైరస్‌లతో ఎంతో మంది మృత్యువాత పడగా మరెంతో మంది వేలాది రూపాయలు వెచ్చించి చికిత్సలు చేయించుకుని వైరస్‌ల బారి నుండి గట్టెక్కారు. ఎన్నో జాగ్రత్తలు తీసుకున్న నేపథ్యంలో తిరిగి ఆరోగ్యాలు కుదుట పడ్డాయి. గత 10 మాసాలుగా ప్రశాంతంగా ఉంటూ ఎవరి పనిలో వారు నిగమ్న మయ్యారు. ఈ నేపథ్యంలో మరో వైరస్ వ్యాపిస్తుండడంతో జనం బెంబేలెత్తు తున్నారు. హెచ్3ఎన్2 అనే మరో వైరస్ వ్యాప్తి ప్రజలను ఆందోళనకు గురి చేస్తుంది.

హెచ్3ఎన్2 వైరస్‌తో అంతగా ప్రమాదం ఉండదని డాక్టర్లు చెబుతున్నప్పటికీ ప్రజలు మాత్రం ఆందోళన చెందుతున్నారు. వాతావరణ పరిస్థితులను బట్టి వైరస్ రూపాంతరం చెందుతుందని జాగ్రత్తలు తీసుకుంటే నియంత్రించవచ్చని వైద్యాధికారులు అంటున్నారు. జ్వరం, జలుబు, దగ్గు, తలనొప్పి, కళ్ల మంటలు, వాంతులు, శ్వాసకోశ సమస్యలు, విరేచనాలు తదితర సమస్యలు ఏర్పడడంతో మెరుగైన చికిత్స నిమిత్తం భాదితులు ఆసుపత్రులకు వెళ్లక తప్పడం లేదు. ఈ వైరస్ ఒకరి నుండి మరొకరికి వ్యాపిస్తుందని డాక్టర్లు పేర్కొం టున్నారు. వైరస్ సోకిన వ్యక్తి తుమ్ము డం ద్వారా మరో వ్యక్తికి సోకి వారం, పది రోజుల పాటు ఇబ్బందులు పడక తప్పడం

2 లో..

## నేడు ముఖ్యమంత్రి కేసీఆర్ రాక



### హెలిప్యాడ్ స్థలాన్ని పరిశీలించిన మంత్రి, ఎమ్మెల్యే

**దుగ్గొండి, మార్చి 22, ప్రభాతవార్త:** ఇటీవల కురిసిన వడగండ్ల వాన వల్ల పంటలు నష్టపోయిన రైతులను పంట పొలాలను పరిశీలించడానికి రాష్ట్ర ముఖ్యమంత్రి కేసీఆర్ రానున్నట్లు ప్రకటించడంతో బుధవారం నర్సంపేట ఎమ్మెల్యే పెద్ది సుదర్శన్‌రెడ్డి, పరకాల ఎమ్మెల్యే చల్లా ధర్మారెడ్డి స్థలాన్ని పరిశీలించారు.



2వ పేజీలో...

## ఉగాది శుభాకాంక్షలు తెలిపిన ఎమ్మెల్యే



16లో...

**మహబూబాబాద్, మార్చి22, ప్రభాతవార్త**

మహబూబాబాద్ జిల్లా ప్రజలకు ఉగాది శుభాకాంక్షలు తెలుపుతూ ఉగాది సందర్భంగా ప్రతి ఒక్కరు నూతన లక్ష్యాలతో జీవితాన్ని ప్రారంభించాలని ఎమ్మెల్యే శంకర్‌నాయక్ దంపతులు ఆకాంక్షించారు.

## తునికాకు బోనస్ గోల్‌మాల్..?



- తునికాకు కూలీల పొట్టగొట్టిన దొరలెవ్వరో..?
- నాలుగేండ్లు కానరాని బోనస్ డబ్బులు
- ఈ విషయంపై ప్రజాప్రతినిధులు, రాజకీయ నాయకులు నిలదీస్తే ముఖం చాటేశారు
- సుమారు కోటిన్నర రూపాయల నిధులు మాయ చేసినట్లుగా ఆరోపణలు
- పేద కూలీలు లభోదిబోమని గుండెలు బాధుకొంటున్నారు
- మళ్ళీ తునికాకు సీజన్ రానేవచ్చింది


**తాడ్వాయి, ప్రభాతవార్త :** ఏజెన్సీ ప్రాంతంలోని కూలీలు అడవిలో పెరిగే తునికాకు సేకరించి ప్రభుత్వానికి విక్రయించారు. ప్రభుత్వం నుండి రావాల్సిన డబ్బులు గోల్‌మాల్ అయ్యాయని పలు గ్రామాల ప్రజలు ఆరోపిస్తున్నారు. నాలుగు సంవత్సరాలుగా తునికాకు బోనస్ డబ్బులు అటవీ శాఖ చెల్లించడం లేదని విమర్శలు వస్తున్నాయి.

2 లో..

# తునికాకు బోనస్ గోల్‌మాల్..?

(మొదటి పేజీ తరువాయి..)

వేసవికాలంలో అడవిలో పెరిగే తునికాకును సేకరించి తునికాకు కాంట్రాక్టర్లకు విక్రయించి ఆ డబ్బుల కోసం ఎదురుచూసిన కూలీలకు కొందరు మహానుభావులు చేతివాటం ప్రదర్శించడంతో ఆ డబ్బులు ఇంతవరకు రాలేదని ఆరోపిస్తున్నారు. తాడ్వాయి మండల వ్యాప్తంగా 65 గ్రామాలు ఉంటాయి. ఇందులో 18 గ్రామపంచాయతీల్లో, నాలుగు గ్రామపంచాయతీలలో ఇతర కులస్తులు ఉండగా, 8 గ్రామపంచాయతీలలో ఆదివాసీ ప్రజలు నివసిస్తున్నారు. సహజ సిద్ధంగా పెరిగిన తునికాకును సేకరించిన ఆదివాసీలకు నిరాశే మిగులుతుంది. పొదస్థమానం ఎండకు, వానకు తట్టుకుని తునికాకు సేకరించగా ఆ తునికాకును కొనుగోలు చేసిన ప్రభుత్వం అటవీ శాఖ ద్వారా కూలీలకు తునికాకు బోనస్‌ను చెల్లిస్తున్నారు. 2019 నుండి ఇప్పటి వరకు లక్షలాది రూపాయల బోనస్ డబ్బులను చెల్లించకపోవడం ఏమిటని ప్రశ్నిస్తున్నారు. ఈ విషయమై పలు గ్రామాల ప్రజాప్రతినిధులు, రాజకీయ నాయకులు తాడ్వాయి మండల కేంద్రంలోని అటవీ శాఖ రేంజ్ కార్యాలయాలకు వెళ్ళి అధికారులను అడిగితే ముఖం చాటేస్తున్నారని తెలిపారు. సుమారుగా కోటిన్నర రూపాయల నిధులు గోల్ మాల్ చేసినట్లేనా ..? అనేది చర్చనీయాంశంగా మారింది. పేద కూలీలు లబోదిబోమని గుండెలు బాదుకుంటున్నారు. వేసవి సీజన్ అయిన ఏప్రిల్ చివరి వారం నుండి మే మూడవ వారం వరకు అడవిలోని తునికాకును సేకరించి అడవీ శాఖ ద్వారా కాంట్రాక్టర్లకు విక్రయిస్తారు. ఆగష్టు, సెప్టెంబర్ నెలలో ఈ తునికాకు బోనస్ డబ్బులను అడవీ శాఖ చెల్లిస్తుంటారు. అయినప్పటికి ఇప్పటి వరకు డబ్బులు రాకపోవడంతో ఈ డబ్బులు మాయం దొరలెవ్వరో బయట పడతారని, వారం బాగోతం



బట్టబయలవుతుందని ఆదివాసీ ప్రజలు ఆరోపిస్తున్నారు. మళ్ళీ తునికాకు సీజన్ రానే వచ్చిందని అంటున్నారు. మార్చి మొదటి వారం నుండి 15 రోజుల పాటు ఏజెన్సీ మండలాల్లో తునికాకు మొదెం కొట్టే పనులు ముమ్మరంగా చేస్తున్నారు.

## హెచ్3ఎన్2 వైరస్‌తో కలవరం

(మొదటి పేజీ తరువాయి..)

లేదు. దీంతో ఆసుపత్రులకు వెళ్ళే వారి సంఖ్య పెరుగుతుంది. వాస్తవంగా చలిగా ఉన్న ప్రదేశంలో ఈ వైరస్ విస్తరిస్తుందని డాక్టర్లు పేర్కొంటున్నారు. అయితే వేసవిలో వ్యాప్తి చెందడం అందరినీ కలవరపెడుతుంది. రాష్ట్రంలోని పలు ప్రాంతాల్లో డాక్టర్లు ఇప్పటికే ఈ వైరస్‌ను గుర్తించి తీసుకోవాల్సిన జాగ్రత్తలను సూచిస్తున్నారు. దీంతో మరిన్ని ప్రాంతాలకు విస్తరిస్తుందేమోనని ఆందోళన చెందుతున్న జనం జాగ్రత్తలు తీసుకోవడం ప్రారంభించారు. ఏ మాత్రం సదరు వైరస్ లక్షణాలు కనిపించినా డాక్టర్లను సంప్రదిస్తున్నారు. వైరస్ రూపాంతరాలు విచిత్రంగా ఉంటున్నాయని ప్రజలు అంటున్నారు. పగటి ఉష్ణోగ్రతలు ఎక్కువగా ఉండడం, రాత్రి అవగానే వాతావరణం ఒక్కసారిగా చల్లబడడం వైరస్ వ్యాప్తికి కారణాలుగా పేర్కొంటున్నారు. రోగనిరోధక శక్తి తక్కువగా ఉన్న వారికి కూడా హెచ్3ఎన్2 వైరస్ త్వరగా వ్యాప్తి చెందుతుందని డాక్టర్లు అభిప్రాయపడుతున్నారు. నివారణకు జాగ్రత్తలు తీసుకోవాలం టున్నారు. జనం గుమిగూడి ఉండే ప్రదేశాల్లో ఉండకూడదు. మాస్కులు విధిగా ధరించాలి. చేతులు శుభ్రంగా కడుక్కోవాలని డాక్టర్లు సూచిస్తున్నారు. రోగ నిరోధకశక్తి తక్కువగా ఉన్న వారికి ఈ వైరస్ సోకుతున్నందున యాంటీ బయాటిక్స్ ఎక్కువగా వాడవద్దంటున్నారు. వైరస్ తీవ్రత ఉంటుందని ఐసిఎంఆర్ పేర్కొంటుంది. నిర్లక్ష్యం వహిస్తే న్యుమోనియాకు గురి కాక తప్పదంటున్నారు. ఏది ఏమైనప్పటికీ పలుచోట్ల వైరస్ వ్యాపిస్తుం డడంతో గ్రామాల్లో ప్రజలు అప్రమత్తమవుతున్నారు. వైరస్ వ్యాప్తితో పాట ు ప్రచారం కూడా జరుగుతుండడంతో తగిన జాగ్రత్తలు తీసుకునే పనిలో వైరస్ దరి చేరకుండా చూసుకుంటున్నారు.

## విద్యుత్‌షాక్‌తో ఒక్కరు మృతి

### పండుగవేళ తండాలో విషాదం

**నెల్లికుదురు, మార్చి 22, ప్రభాతవార్త**

ఉగాది పండుగవేళ మండలంలోని తిమ్మతండాలో విద్యుత్‌షాక్‌తో ఒక్కరు మృతిచెందగా విషాదం చోటుచేసుకుంది. వివరాల్లోకి వెళితే స్థానిక ఎస్సై రాణా ప్రతాప్ తెలిపిన వివరాలు ఇలా ఉన్నాయి...మండలంలోని తిమ్మతండాకు చెందిన గుగులోతు సూర్య (35) తండాలో మంగళవారం జరుపుకున్న దుర్గమ్మపండుగ చేసుకున్న క్రమంలో మటన్ మిగిలింది. ఈ మిగిలిన మటన్‌ను దండెం తీగమీద ఆరవేస్తుండగా విద్యుత్‌షాక్‌కు



గురైయ్యాడు. పరిస్తితి విషమించడంతో తొర్రూరులోని ఓ ప్రవేట్ అస్పత్రికి తీసుకపోగా మ మృతిచెందినట్లు తెలిపారు. శవాన్ని పోస్టుమార్టం నిమిత్తం మానుకోట ఏరియా అస్పత్రికి తరలించినట్లు తెలిపారు.

# అకాల వర్షాలు రైతులకు కన్నీళ్ళు మిగిల్చాయి

### - ప్రభుత్వం ఎకరాకు 50వేలు చెల్లించాలి - ఎమ్మెల్యే ఈటల

**వీణవంక, ప్రభాత వార్త:** అకాల వర్షం వడగళ్ళ తో మొక్కజొన్న, వరి పంటలు పూర్తిగా దెబ్బతినడంతో రైతులకు కన్నీళ్ళు మిగిల్చాయని హుజురాబాద్ ఎమ్మెల్యే ఈటల రాజేందర్ అన్నారు. వీణవంక మండలంలో అకాల వర్షంతో అనేక గ్రామాల్లో మొక్కజొన్న, వరి పంటలకు అపార నష్టం జరుగగా తమ నాయకుల ద్వారా సమాచారం అందుకున్న ఎమ్మెల్యే ఈటల బుధవారం మండలంలోని హిమ్మత్ నగర్, రెడ్డిపల్లి, నర్సింగాపూర్ గ్రామాల్లో అకాల వర్షానికి దెబ్బతిన్న పంటలను పరిశీలించారు. అనంతరం ఎమ్మెల్యే ఈటల మాట్లాడుతూ.... ఆరుగాలం కష్టపడి ఎకరాకు 40వేలు పెట్టుబడి పెట్టి చేతికందే సమయంలో గత మూడు రోజుల క్రితం కురిసిన అకాల వర్షానికి తీవ్ర నష్టం జరగడంతో రైతుల కుటుంబాల్లో మనిషి చనిపోయిన దానికన్న ఎక్కువ విషాదఛాయాలు మిగిల్చాయని అన్నారు. గ్రామాల్లో నిరుద్యోగులు భూములను కౌలు తీసుకుని వ్యవసాయం చేసుకున్న వారి పరిస్థితి అధ్వాన్నంగా తయారైందని అన్నారు. ఇక్కడి రైతును ఆదుకుని సిఎం పంజాబ్, హర్యానా, ఉత్తరప్రదేశ్‌లోని రైతులకు ఎలాగ బెద్దానని ప్రగల్బాలు మానుకుని, వడగళ్ళ తో నష్టపోయిన రైతులకు ఎకరాకు 50 చెల్లించాలని ఆయన డిమాండ్ చేశారు. రైతులకు న్యాయం జరిగే వరకు



అండగా ఉంటామన్నారు. ఆయన వెంట అసెంబ్లీ కన్వీనర్ మాడ గౌతం రెడ్డి, జిల్లా ఉపాధ్యక్షులు ఎర్రబెల్లి సంపత్ రావు, మాజీ విండో చైర్మన్ పెద్ది మల్లారెడ్డి, మండల అధ్యక్షుడు ఆదిరెడ్డి, నేతలు మోటం వెంకటేష్, మారం తిరుపతి రెడ్డి, బొంతల అమరేందర్, కోటి, వెంకన్న, ఉప సర్పంచ్ విజేందర్ రెడ్డి, రాగిడి నరేష్ రెడ్డి, చాద రాజేందర్ రెడ్డి, ప్రశాంత్ పటేల్, రఘువరన్ తో పాటు తదితరులు ఉన్నారు.

# నేడు ముఖ్యమంత్రి కేసిఆర్ రాక

(మొదటి పేజీ తరువాయి..)

### ఎలిప్యాడ్ స్థలాన్ని పరిశీలించిన మంత్రి, ఎమ్మెల్యే



మండలంలోని అడవిరంగాపురం గ్రామంలోని పంటల పరిశీలనకు రాష్ట్ర ముఖ్యమంత్రి కేసిఆర్ రానున్నట్లు తెలియడంతో అధికార యంత్రాంగం అప్రమత్తమై ముందస్తుగా ఎమ్మెల్యే పెద్ది సుదర్శన్‌రెడ్డి, పరకాల ఎమ్మెల్యే చల్లా ధర్మారెడ్డిలు ఎలిప్యాడ్ స్థల సేకరణ కోసం ఎలిప్యాడ్ స్థలాన్ని పరిశీలించారు. ఈ కార్యక్రమంలో ఎసిపి కాట్ల కోమల భద్రయ్య, సొసైటి చైర్మన్ సుకినె రాజేశ్వర్‌రావు, వరంగల్ డీసీపీ కర్ణాకర్, ఏసిపి సంపత్‌రావు, సిఐలు సూర్యప్రసాద్, పులి రమేష్, ఎస్ఐ నవీన్‌కుమార్, సర్పంచ్ కొండెం రమాదేవి విజేందర్‌రెడ్డి, ఎంపిటిసి పిండి కుమారస్వామి, నీలం పైడయ్య, గుండెకారి రంగారావు, సింగతి రాజన్న, కార్తిక్, ఎంఆర్వో సంపత్‌కుమార్, ఎంపిడివో కృష్ణప్రసాద్, ఆర్ఐ ఆనంద్‌కుమార్, చింతం సదానందం, తదితరులు ఉన్నారు.

# ఉగాది ప్రజల జీవితాల్లో వెలుగులు నింపాలి

### - రాష్ట్ర మంత్రి ఎర్రబెల్లి దయాకర్‌రావు



**పాలకుర్తి, మార్చి22 ప్రభాతవార్త :** ఈ ఏడాది ప్రజల జీవితాల్లో ఉషస్సులు నింపాలని రాష్ట్ర పంచాయతీరాజ్ శాఖ మంత్రి ఎర్రబెల్లి దయాకర్‌రావు అన్నారు. బుధవారం ఉగాది పర్వదినం సందర్భంగా పాలకుర్తిలోని శ్రీ స్వయంభు సోమేశ్వర లక్ష్మీనరసింహస్వామి దేవస్థానంలో ప్రత్యేకపూజలు నిర్వహించారు. దేవస్థానం ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన పంచాంగ శ్రవణం కార్యక్రమాన్ని మంత్రి దయాకర్‌రావు ప్రారంభించారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రజలందరికి తెలుగు సంవత్సరాది ఉగాది శ్రీ శోభకృత్ నామ సంవత్సర శుభాకాంక్షలు తెలియచేశారు. ఈ ఏడాది శుభప్రదమై ప్రజలు సుఖసంతోషాలతో ఉండాలని, వర్షాలు సమృద్ధిగా పడి రాష్ట్రం పాడి పంటలతో, పసిడి కాంతులతో వెలుగొందాలని ఆయన ఆకాంక్షించారు. సీఎం కేసీఆర్ నేతృత్వంలో తెలంగాణ సస్యశ్యామలమై సంక్షేమం, అభివృద్ధిలో అగ్రగామిగా కొనసాగాలన్నారు. ఇప్పటికే బంగారు తెలంగాణ దిశగా రాష్ట్రం పయనిస్తోందని, దేశానికి ఆదర్శంగా నిలుస్తుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో ప్రజాప్రతినిధులు, ఆలయ ధర్మకర్తల మండలి సభ్యులు, ఆలయ అధికారులు, ఆలయ అర్చకులు, సిబ్బంది, నాయకులు తదితరులు పాల్గొన్నారు.



# అప్పుల బాధతో రైతు ఆత్మహత్య

స్టేషన్‌ఘన్‌పూర్, మార్చి22 ప్రభాతవార్త : అప్పుల బాధతో పురుగులమందు తాగి రైతు ఆత్మహత్య చేసుకున్న సంఘటన స్టేషన్‌ఘన్‌పూర్ మండలంలోని రాఘవాపూర్ గ్రామంలో బుధవారం చోటుచేసుకుంది. పోలీసులు, బంధువులు తెలిపిన కథనం ప్రకారం... మండలంలోని రాఘవాపూర్ గ్రామానికిచెందిన దండబోయిన కుమారస్వామి (48) తన వ్యవసాయ భూమిలో వేసిన పంట అలాగే కౌలుకు తీసుకున్న భూమిలో వేసి పంట ఇటీవల పడిన అకాల వర్షానికి తీవ్రంగా నష్టపోవడం జరిగిందని, తాను వ్యవసాయానికి పెట్టిన పెట్టుబడికి చేసిన ప్పు ఎలా తీర్చాలని తీవ్ర మనస్తాపానికి గురైన మృతుడు తన వ్యవసాయ బావివద్ద పురుగుల మందుతాగి ఆత్మహత్యకు పాల్పడ్డాడు. ఈవిషయంపై



స్థానికులు మృతుడి కుమారుడు దండబోయిన హరీష్‌కు ఫోన్‌చేసి తెలుపగా కుమారస్వామిని కుటుంబ సభ్యులు మెరుగైన చికిత్సకోసం ఎంజీఎంకు తరలించారు. కాగా, చికిత్స పొందుతు రైతు కుమారస్వామి మృతిచెందాడ. మృతుడి కుమారుడు హరీష్ ఫిర్యాదు మేరకు కేసునమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నామని సీఐ అల్లెరాఘవేందర్ తెలిపారు.

# మనస్థాపంతో వృద్ధుడి ఆత్మహత్య



స్టేషన్‌ఘన్‌పూర్, మార్చి22 ప్రభాతవార్త : భార్య అలిగి ఇంటికి రాకపోవడంతో మనస్తాపం చెందిన వృద్దుడు ఆత్మహత్యకు పాల్పడిన సంఘటన మండలంలోని మీది కొండ గ్రామంలో బుధవారం ఉదయం వెలుగుచూసింది. సీఐ రాఘవేందర్ తెలిపిన వివరాల ప్రకారం మండలంలోని మీదికొండ గ్రామానికిచెందిన పసుల ఎల్లయ్య(70) మూడురోజుల క్రితం ఎల్లయ్యకు అతని భార్య ఉప్పలమ్మకు మధ్య చిన్న గొడవ జరిగిందని, దీంతో అలిగిన ఎల్లయ్య భార్య ఉప్పలమ్మ వేరే వారి ఇంటికి వెళ్లి రెండు రోజులు అక్కడే ఉందన్నారు. భార్యఅలిగి వెళ్లేసరికి మనస్తాపం చెందిన ఎల్లయ్య మంగళవారం రాత్రి బహిర్భూమికి వెళ్తానని చెప్పి ఇంట్లోనుంచి వెళ్లి తిరిగి రాలేదని, ఆందోళన చెందిన మృతుడి కుటుంబ సభ్యులు వెతకగా బుధవారం ఉదయం ఎల్లయ్య తమ పొలంవద్ద చెట్టుకు ఉరివేసుకుని కనిపించినట్లు తెలిపారు. తండ్రిని తన తల్లి సరిగా పట్టించుకోకపోవడంతో మనస్తాపం చెంది క్షణికావేశానికి గురై ఉరివేసుకుని ఆత్మహత్యకు పాల్పడినట్లు మృతుడి కుమారుడు పసుల వెంకటస్వామి ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసునమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నట్లు సీఐ తెలిపారు.

# మండల కేంద్రంలోని శివాలయంలో పంచాంగ శ్రవణం

ఎల్కతుర్తి ప్రభాతవార్త మార్చి 22: ఉగాధి పండగ నూతన సంవత్సరం పురస్కరించకుని మండల కేంద్రంలోని దామెర, సూరారం, చింతల పల్లి గ్రామ పంచాయితి పరిధిలోని శివాలయంలో ఆలయ ప్రదాన అర్చకులు ప్రముఖ సిద్ధాంతి గణేశ్ అయ్యగారు పంచాంగం చదివి వినిపించారు. అనంతరం శోభాకృత నామ సంవత్సరం వివిధ రాశుల వారికి పంచాంగాన్ని ఆలయ ప్రదాన అర్చకులు భక్తులకు వివిరించారు. నూతన సంవత్సరం సంధర్భంగా మండల జిల్లా రాష్ట్ర ప్రజలు పాడిపంటలు సస్యశ్యామలం కావాలని స్వామివారిని వేడుకున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో స్థానిక సర్పంచ్ సాంబమూర్తి గౌడ్, వైస్ ఎంపిపి తంగెడ నగేశ్, మార్కెట్ డైరెక్టర్ మహేందర్, సోషల్ మీడియా మండల అధ్యక్షులు గుండేటి సతీష్, ఉప సర్పంచ్ సంకీర్తన ప్రహల్లాదరావు, మాజీ సర్పంచ్



ఎర్రబెల్లి సంపత్ రావు, మేకల కొంరయ్య, ప్రభాకర్‌రావు, లింగయ్య, వార్డు సభ్యులు బిఆర్ఎస్ గ్రామ శాఖ అధ్యక్షులు మేకల బాబు, శ్రీపతి రావు, దూలం సుధాకర్, వేముల సమ్మయ్య, భాస్కర్ గ్రామ ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

# గ్రామాభివృద్ధికి మంచి తరుణం



నార్కట్‌పల్లి, మార్చి 22 ప్రభాతవార్త శ్రీ శోభకృత్ నామ సంవత్సరం నార్కట్‌పల్లి గ్రామానికి మంచి ఫలితాలనుఅ ందజేయనున్నది కాబట్టి గ్రామ పెద్దలు అధికారులు మరిన్ని అభివృద్ధి కార్యక్రమాలను చేపట్టి ప్రజలకు విలువైన సేవలను అందజేయాలని నార్కట్‌పల్లి గ్రామ పురోహితులు గుండెపూడి జానకి రామశర్మ అన్నారు. బుధవారం తెలుగు నూతన సంవత్సరాది ఉగాది పండుగ సందర్భంగా పట్టణ కేంద్రంలోని శ్రీశ్రీ వారిజాల వేణుగోపాల స్వామి దేవాలయంలో ఏర్పాటు చేసిన పంచాంగ శ్రవణ కార్యక్రమంలో సంవత్సర ఫలితాలను వివరించారు. శోభకృత్ అంటేనే శుభాలను కలిగిస్తూ శోభాయమానంగా విరాజిల్లే సంవత్సరమని, రానున్న సంవత్సరంలో మంచి వర్షాలు ఉన్నందున రైతులకు మేలుకలుగుతుందని, గ్రామ పాలకులకు కూడా మంచి అవకాశాలు కలుగుతాయని ఆయన తెలిపారు. అనంతరం వేణుగోపాల స్వామి ఆలయ ప్రధానార్చకులు కారంపూడి సంపత్‌కుమారాచార్య లుతో కలిసి భక్తులకు వేదాశీర్వచనాలు అందజేశారు. భక్తులు అర్చకులను ఘనంగా సన్మానించారు. కార్యక్రమాలలో గ్రామ సర్పంచ్ దూదిమెట్ల స్రవంతి వెంకటేశ్వర్లు, బిఆర్ఎస్ పట్టణ అధ్యక్షుడు దోసపాటి విష్ణుమూర్తి, గ్రామ ప్రముఖులు వసునూరి పాండురంగయ్య, దయాకర్, చంద్రశేఖర్, శ్రీశైలం, దోసపాటి రఘు, ప్రసాద్, బండారు రాంబాబు, రంగ శ్రీను, సంపత్, రాధాకిషన్, కందగట్ల శ్రీనివాస్, గర్రె వెంకన్న, యాదగిరి రెడ్డి, చింతపల్లి బయ్యన్న, వాసు దేవ్, పుప్పగిరి, రమేష్, శ్రీనివాస్, రంగ లక్ష్మీనారాయణ, వెంకన్న, భాస్కర్, వేణు, శ్రీమతి, కృష్ణవేణి, విజయ లక్ష్మీ, శైలజ, రాజ్యలక్ష్మి సహాయార్చకులు ఉత్తరపల్లి నర్సింహాచార్యులు, గ్రామస్తులు అధిక సంఖ్యలో పాల్గొని ఆలయం లో ప్రత్యేక పూజలు నిర్వహిం చారు.

## నేరాలు-దారుణాలు

## విద్యుత్‌షాక్‌తో ఒక్కరు మృతి

పండుగవేళ తండాలో విషాదం

నెల్లికుదురు, మార్చి 22, ప్రభాతవార్త ఉగాది పండుగవేళ మండలంలోని తిమ్మతండాలో విద్యుత్‌షాక్‌తో ఒక్కరు మృతిచెందగా విషాదం చోటుచేసుకుంది. వివరాల్లోకి వెళితే స్థానిక ఎస్సై రాణా ప్రతాప్ తెలిపిన వివరాలు ఇలా ఉన్నాయి. మండలంలోని తిమ్మతండాకు చెందిన గుగులోతు సూర్య (35) తండాలో మంగళవారం జరుపుకున్న దుర్గమ్మపండుగ చేసుకున్న క్రమంలో మటన్ మిగిలింది. ఈ మిగిలిన



మటన్‌ను దండెం తీగమీద ఆరవేస్తుండగా విద్యుత్‌షాక్‌కు గురైయ్యాడు. పరిస్థితి విషమించడంతో తొర్రూరులోని ఓ ప్రవేట్ అస్పత్రికి తీసుకపోగా మ మృతిచెందినట్లు తెలిపారు. శవాన్ని పోస్టుమార్టం నిమిత్తం మానుకోట ఏరియా అస్పత్రికి తరలించినట్లు తెలిపారు.

## చేపల వేటకు వెళ్లి శవమై తేలాడు



గూడూరు, మార్చి 22, ప్రభాతవార్త తాగిన మైకంలో చేపల వేటకు వెళ్లి ప్రమాద వశాత్తు చెరువులో పడి ఓ గిరిజనుడు మృతి చెందిన సంఘటన మండలంలోని దామరవంచ గ్రామంలో జరిగింది. పోలీసులు, గ్రామస్తులు తెలిపిన ప్రకారం వివరాలిలా ఉన్నాయి. దామరవంచ గ్రామానికి చెందిన పొదుగు రాఘవులు(50) బుధవారం ఉదయం ఆ గ్రామ శివారులోని చెరువులో శవంగా తేలాడు. తరచుగా చేపల వేటకు వెళ్లే అలవాటు ఉన్న రాఘవులు ఈనెల 19 రాత్రి గ్రామ శివారులోని చెరువులో చేపలు పట్టేందుకు వెళ్లాడు. అప్పటికే మద్యం మత్తులో ఉన్నట్లుగా చెపుతున్న రాఘవులు ప్రమాదవశాత్తు చెరువులో పడి మునిగిపోయాడు. రెండు రోజులుగా కనిపించకుండా పోయిన రాఘవులు గురించి కుటుంబ సభ్యులు గాలిస్తుండగానే బుధవారం ఉదయం స్థానికులు కొందరు చెరువులో తేలి ఉన్న ఆయన మృతదేహాన్ని గుర్తించి కుటుంబ సభ్యులకు సమాచారమిచ్చారు. విశయం తెలుసుకున్న పోలీసులు సంఘటనా స్థలానికి వెళ్లి పరిశీలించారు. కాగా తన తండ్రి మృతిపై తమకెలాంటి అనుమానాలు లేవని, ప్రమాదవశాత్తు చెరువులో పడి మరణించాడని మృతుడి కుమారుడు మహేష్ ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి మృతదేహానికి పోస్టుమార్టం నిర్వహించినట్లు ఎస్ఐ సతీష్‌గౌడ్ తెలిపారు.

## ప్రజలంతా సుభిక్షంగా ఉండాలి

నార్కట్‌పల్లి, మార్చి 22 ప్రభాతవార్త శోభకృత్ నామ సంవత్సరంలో ప్రజలందరు సుభిక్షంగా ఉండాలని బుధవారం ఉగాది పండుగ సందర్భంగా నార్కట్‌పల్లి శ్రీశ్రీ వారిజాల వేణుగోపాలస్వామి దేవాలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించి ప్రజలకు శుభాకాంక్షలు తెలిపారు చిరుమర్తి చేయూత ఫౌండేషన్ చైర్మన్ చిరుమర్తి మనోజ్ కుమార్ .ప్రత్యేక పూజాకార్యక్రమాలలో ఎంపిటిసి దుబ్బాక శ్రీధర్ పావని, వార్డు సభ్యులు పుల్లెంల మహేశ్, మండల పార్టీ యువజన అధ్యక్షుడు పుల్లెంల వెంకట్, పట్టణ శాఖ అధ్యక్షుడు నడింపల్లి మహేశ్, బొబ్బలి దేవేందర్, రాగిరి శివశంకర్, జాల రమేశ్ పాల్గొన్నారు.






# సాంప్రదాయబద్ధంగా తెలుగు సంవత్సర ఉగాది వేడుకలు

**-ఆలయాల్లో పూజలు**

**నిర్వహించుకున్న భక్తులు**

**-పంచాంగ పఠణాన్ని**

**వినిపించిన పురోహితులు**

*కాటారం/మహాముత్తారం/మల్హర్‌రావు, ప్రభాతవార్త*

కాటారం సబ్ డివిజన్ పరిధిలోని కాటారం, మహదేవపూర్, కాళేశ్వరం, మహాముత్తారం, మల్హర్‌రావు, పలిమెల మండలాల్లో ప్రజలు బుధవారం శ్రీ శోభకృత్ నామ సంవత్సర ఉగాది పర్వదిన వేడుకలను ఘనంగా నిర్వహించుకున్నారు. ఉగాది పండుగ సందర్భంగా నతూన వస్త్రాలను ధరించి నూతన ఉత్తేజంతో ఉదయాన్నే సమీపంలోని ఆలయాల వద్దకు వెళ్లి ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం ఇండ్లలో చేదు, పలుపు, తీపి, వగరు, ఉప్పు, కారం ఇలా పద్రుచులతో కూడిన ఉగాది పచ్చడిని తాగి, తీపి భక్షాలు తిని ఉల్లాసంగా గడిపారు. అనంతరం సాయంత్రం ఆయా గ్రామాల్లోని ఆలయాల ఆవరణలల్లో ఆలయాలు పోరోహితులు భక్తులకు, ప్రజలకు



పంచాంగ పఠణాన్ని చదివి వినిపించగా ఎవరి రాశుల వారు వారి ఫలితాలను అడిగి తెలుసుకొని నివృత్తి చేసుకున్నారు. ఈసందర్భంగా పలువురు మాట్లాడుతూ..ఉగాది పర్వదినం సందర్భంగా తెలుగు నూతన సంవత్సరం ప్రారంభం అవుతుందని కావున ప్రతి ఒక్కరూ గతాన్ని మర్చి శ్రేష్టమైన ఆలోచనలు చేస్తూ మంచి మాటలు మాట్లాడుతూ విశేషమైన కర్మలను ఆచరిస్తూ నూతన జీవితాన్ని శుభారంభం చేయాలని సూచించారు. ఇలా అన్ని విషయాలలో సమానంగా ఉన్నప్పుడు జీవితం ఆనందమయం అవుతుందని అన్నారు. దుర్ఘుణాలను వదిలి సద్గుణాలను అలవర్చుకుంటూ కష్టాలను అవమానాలను సహనంతో భరిస్తూ వాటిని అవకాశాలుగా మార్చుకొని ముందుకు వెళ్లాలని ఉద్బోధించారు. మంచి అలవాట్ల తోటే ఆనందం వస్తుందని, మనం ఆనందంగా ఉంటూ ఇతరులకు ఆనందాన్ని పంచుతూ పరమాత్ముని స్మృతిలో జీవితం గడిపినట్లు అయితే గ్రహచారాలు, రాశి దోషాలు, అవమానాలు అన్నీ కూడా సమసి పోతాయని తెలిపారు. ఈకార్యక్రమాలల్లో స్థానిక ప్రజాప్రతినిధులు, అధికారులు, నాయకులు, భక్తులు, ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

## మాజీ సర్పంచ్‌ని పరామర్శించినా చల్లా

*కాటారం, మార్చి 22, ప్రభాతవార్త*



మండలంలోని చిదినేపల్లి మాజీ సర్పంచ్ గొడిశెల రాజిరెడ్డి కుటుంబ సభ్యులు ఇటీవలే జరిగిన రోడ్డు ప్రమాదంలో గాయపడి హైదరాబాద్‌లోని కిమ్స్ ఆసుపత్రిలో చికిత్స పొందుతున్నారు. కాగా విషయం తెలుసుకున్న బిఆర్ఎస్ రాష్ట్ర నాయకులు, పిఏసిఎస్ ఛైర్మన్ చల్ల నారాయణ రెడ్డి రాత్రి 10:30కు చేరుకొని వారిని పరామర్శించారు. వైద్యులతో మాట్లాడి మెరుగైన వైద్యం అందించాలని చెప్పా మనోధైర్యాన్ని కల్పించారు.

## రేణుక ఎల్లమ్మ దేవాలయంలో ఎస్ఐ ప్రత్యేక పూజలు

*చిట్యాల, మార్చి 22, ప్రభాతవార్త*



మండలకేంద్రంలోని రేణుక ఎల్లమ్మ దేవాలయంలో ఎస్ఐ గుర్రం కృష్ణ ప్రసాద్ ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఉగాది వేడుకలను పురస్కరించుకొని ఆలయంలో గౌడ సంఘం నాయకులు పూజలు నిర్వహించారు. వేడుకల్లో పాల్గొని అమ్మవారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఆయన వెంట గౌడ సంఘం అధ్యక్షులు బుర్ర శ్రీధర్, ఉపాధ్యక్షుడు మల్లేష్, గౌడ సంఘం ప్రతినిధులు శ్రీపతి సమ్మయ్య, గుర్రం తిరుపతి, బుర్ర శ్రీనివాస్, కనకయ్య, స్థానిక గ్రామస్థులు పాల్గొన్నారు.

## జికేవిఎస్ జిల్లా అధ్యక్షునిగా అరిగెల వెంకట్రాజం గౌడ్

*కాటారం, మార్చి 22, ప్రభాతవార్త*

తెలంగాణ గౌడ కల్లు గీత వృత్తిదారుల సంఘం జయశంకర్ భూపాలపల్లి జిల్లా అధ్యక్షునిగా కాటారం మండలంలోని దామెరకుంట గ్రామానికి చెందిన అరిగెల వెంకటరాజంను నియమిస్తున్న రాష్ట్ర అధ్యక్షులు అయిలి వెంకన్న గౌడ్ బుధవారం ప్రకటనలో పేర్కొన్నారు. ఈమేరకు వారికి నియామక పత్రాన్ని అందజేశారు. ఇప్పటి వరకు జిల్లా బాధ్యులకు కొనసాగుతున్న మారగోని శంకర్ గౌడ్‌ను రాష్ట్ర కమిటీ బాధ్యతలు ఇస్తున్న నేపథ్యంలో అరిగెల వెంటకరాజం గౌడ్‌ను జిలనఆల అధ్యక్షునిగా నేటి నుండి వారి బాధ్యతలు అమలులోకి వస్తాయని తెలిపారు. ఈసందర్భంగా వారు మాట్లాడుతూ..సంఘం ఆశయాలను, నియమ నిబంధనలు కల్లుగీత వృత్తిదారులను ఆర్థికంగా, రాజకీయంగా చైతన్య పరిచి సామాజిక న్యాయంపై పోరాడాలని సూచించారు. సంఘాన్ని గ్రామ స్థాయి నుండి జిల్లా వ్యాప్తంగా విస్తరించాలని, సర్దార్ పాపన్న గౌడ్ అడుగుజాడలో ప్రతి ఒక్క గౌడ కులస్థులు ముందుకు సాగాలని అన్నారు.



## అక్రమంగా అరెస్ట్ చేసిన తీన్మార్ మల్లన్నను విడుదల చేయాలి

*మహాముత్తారం, మార్చి 22, ప్రభాతవార్త*



క్యూ న్యూస్ అధినేత తీన్మార్ మల్లన్నను పోలీసులు అక్రమంగా అరెస్ట్ చేసినందుకు నిరసన తెలుపుతున్నట్లు తీన్మార్ మల్లన్న టీం మహాముత్తారం మండల కన్వీనర్ దాసరి కృష్ణ ప్రకటనలో పేర్కొన్నారు. ప్రజా సమస్యలపై కొట్లాడుతున్నత తీన్మార్ మల్లన్నను ప్రభుత్వం ఓర్వలేక, ప్రజలకు నిజాలు తెలుపుతున్నాడని అక్రమంగా పోలీసులు, బిఆర్ఎస్ గుండాలు కలిసి మల్లన్నను ఎత్తుకుపోయారని అన్నారు. లిక్కర్ స్కాం, పేపర్ లీకేజీల గురించి తీన్మార్ మల్లన్న అనేక వార్తలు రాస్తూ ప్రజలకు అర్థమయ్యే విధంగా చెబుతున్నాడన్నారు. కావున తీన్మార్ మల్లన్నను జైల్లో పెట్టాలనే దురుద్దేశ్యంతో 300మంది పోలీసులతో వచ్చి ఆఫీసులో ఉన్న సిస్టంలను ధ్వంసం చేసి, సిబ్బందిపై దాడి చేసినట్లు ఆరోపించారు. మల్లన్న కుటుంబానికి కనీసం నోటీసు ఇవ్వకుండా ఒక నియంత పాలనలాగా రాష్ట్ర ప్రభుత్వం వ్యవహరిస్తోందని అన్నారు. రాష్ట్ర ప్రజలంతా తీన్మార్ మల్లన్న వెంట ఉన్నారని, అలాగే బిజేపి, కాంగ్రెస్ పార్టీలు, ఇతర సంఘాలు, జర్నలిస్టులు మల్లన్నకు మద్ధతుగా నిలుస్తు న్నారని దాసరి కృష్ణ తెలిపారు. ఇలాంటి దుశ్చర్యలకు పాల్పడుతున్న సిఎం కేసిఆర్‌కు రానున్న ఎన్నికల్లో కవులు, కళాకారులు, మేధావులు, విద్యార్థులు, ప్రజలు తగిన గుణపాఠం చెబుతారని అన్నారు. అదేవిధంగా ప్రతి ఒక్క రాజకీయ పార్టీలు, దళిత సంఘాలు తీన్మార్ మల్లన్న అక్రమ అరెస్ట్‌పై ముక్త కంఠంతో ఖండించాలని దాసరి కృష్ణ కోరారు.

## కాళేశ్వరంలో ఉగాది కవి సమ్మేళనం

*కాళేశ్వరం(కాటారం), మార్చి 22, ప్రభాతవార్త*

జయశంకర్ భూపాలపల్లి జిల్లా మహదేవపూర్ మండలంలోని కాళేశ్వరంలో గల శ్రీ కాళేశ్వర-ముక్తీశ్వర స్వామి వారి దేవాలయంలో ఉగాది పర్వదినాన్ని పురస్కరించుకొని కవి సమ్మేళనాన్ని నిర్వహించారు. చెన్నూరు. కాటారం, కాళేశ్వరం ప్రాంతంలోని కవులు, దేవాలయ కమిటీ సభ్యులు, మాజీ సభ్యులు, పురోహితులు, దేవాలయ ఉద్యోగులు కవి సమ్మేళనంలో పాల్గొన్నారు. డాక్టర్ మాడుగుల భాస్కర శర్మ అధ్యక్షతన కవి సమ్మేళనానికి వహించగా సమన్వయకర్తగా గడ్డం లక్ష్మయ్య వ్యవహరించారు. కవులు డా,మాడుగుల భాస్కర శర్మ, గడ్డం లక్ష్మయ్య, బొడ్డు మహేందర్, దబ్బె రాజమల్లు, సంజీవరావు, రత్నాకర్, రాజు నాయక్, అక్షిత, పుల్లూరు నాగేశ్వర్, శ్రీకాంత్ శర్మ తదితరులు కవితలను వినిపించారు. ఈకార్యక్రమంలో కాళేశ్వర ఆలయ ఛైర్మన్ లింగంపల్లి శ్రీనివాస రావు, ఆలయ ఈఓ మహేష్, ఆలయ డైరెక్టర్‌లు అడప సమ్మయ్య, కామిడి రాంరెడ్డి, అశోక్, ఎంపిటీసీ రేవెళ్లి మమత-నాగరాజు, మెంగాని అశోక్, కామిడి ప్రకాష్ రెడ్డి, ఆలయ సీనీయర్ అసిస్టెంట్ ఉమామహేశ్వర రావు, ఆలయ పురోహితులు, ఆలయ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.



## పేపర్ లీకేజీపై సిబిఐతో విచారణ జరిపించాలి

**-బిఎస్‌పి మండల అధ్యక్షుడు**

**బొడ్డు రాజబాబు డిమాండ్**

*కాటారం, మార్చి 22, ప్రభాతవార్త*

తెలంగాణ పబ్లిక్ సర్వీస్ కమీషన్‌లో పేపర్ లీకేజీ ఘటనపై సిబిఐతో విచారణ చేపట్టాలని బిఎస్‌పి కాటారం మండల అధ్యక్షుడు బొడ్డు రాజబాబు డిమాండ్ చేశారు. సిఎం కేసిఆర్ కుటుంబ సభ్యులు రాష్ట్రంలో ఉన్న 30లక్షల నిరుద్యోగులకు సమాధానం చెప్పాలన్నారు. ప్రభుత్వం పర్యవేక్షణ లేకపోవడం వల్లే పేపర్ లీకేజీ జరిగిందని ఆరోపించారు. జరిగిన తప్పులను కప్పి పుచ్చుకోవడానికే రాష్ట్ర ప్రభుత్వం పరిధిలో పని చేసే సిట్‌కు కేసును అప్పజెప్పి లీకులు చేసిన వారిని కాపాడే ప్రయత్నం చేస్తుందని అన్నారు. తక్షణమే కేసును సిబిఐకి అప్పజెప్పి రాష్ట్ర ప్రభుత్వం తన చిత్తశుద్ధి చాటుకోవాలన్నారు. తప్పు చేసిన వారిని ఎంతటి వారినైనా సరే కఠినంగా శిక్షించి, గ్రూప్-1 పరీక్ష వ్రాసిన ప్రతి అభ్యర్థికి ప్రభుత్వం వెంటనే కోటి రూపాయల నష్టపరిహారాన్ని అందించాలని డిమాండ్ చేశారు. పేపర్ లీకేజీ సమస్యను మొదటగా బిఎస్‌పి వెలుగులోకి తెచ్చిందని



అన్నారు. బిఎస్‌పి రాష్ట్ర అధ్యక్షుడు డాక్టర్ ఆర్ఎస్ ప్రవీణ్ కుమార్ అమరణ ధీక్ష పోరాట ఫలితంగా ప్రభుత్వం నాలుగు గంటల్లో దిగి వచ్చి పరీక్షలను రద్దు చేసిందని అన్నారు. నిరుద్యోగులకు బిఎస్‌పి అండగా ఉండి పోరాటం చేస్తుందని అన్నారు. టిఎస్సీపిఎస్సీ ఛైర్మన్ జనార్ధన్ రెడ్డిని విధుల నుండి తొలగించాలని డిమాండ్ చేశారు. పేపర్ లీకేజీ వ్యవహారంలో ఒకరిని కూడా విడిచి పెట్టకుండా చట్టరీత్యా చర్యలు తీసుకొని కఠినంగా శిక్షించాలని బొడ్డు రాజబాబు డిమాండ్ చేశారు.

# విద్యార్థులు ఇష్టపడి చదవాలి

**- కూడా చైర్మన్ సుందర్‌రాజ్**

*ప్రభాతవార్త ప్రతినిధి- హన్మకొండ:*



విద్యార్థులు ఇష్టంతో చదివితే ఉన్నత స్థానం చేరుకుంటారని కూడా చైర్మన్ సుందర్‌రాజ్‌యాదవ్ అన్నారు. బాలసముద్రంలోని శ్రీనివాస్ గురుకుల పాఠశాల వార్షికోత్సవాన్ని వైభవంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా సంఘం రెడ్డి సుందర్‌రాజ్ యాదవ్, వరంగల్ డిసిపి మహ్మద్ అబ్దుల్ బారి, వడుప్సా హనుమకొండ అధ్యక్షుడు మాదాల సతీష్‌కుమార్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా సుందరాజు మాట్లాడుతూ విద్యార్థుల్లో సృజనాత్మకతను వెలికి తీసే ప్రయత్నమే ఈ కార్యక్రమం అన్నారు. ప్రతి విద్యార్థి మొదటి గురువు తల్లి అని అన్నారు. మహమ్మద్ అబ్దుల్ భారీ ప్రసంగిస్తూ విద్యార్థులు మొబైల్ ఫోన్స్ టీవీలకు దూరంగా ఉంటే పుస్తకాల్లో ఉన్న జ్ఞానాన్ని గ్రహించి సమయ పాలన పాటించినట్లయితే నిర్దేశించుకున్న గమ్యాన్ని చేరుకంటారని తెలియజేశారు. వడుప్సా ప్రెసిడెంట్ మాదాల సతీష్‌కుమార్ మాట్లాడుతూ పిల్లలకు చిన్నప్పటి నుండే నీతి కథలు బోధించడం ద్వారా వారిలో ఉన్న సుగుణాలు మరింత మెరుగుపడుతాయని... తద్వారా ఎన్నో విజయాలను అలవోకగా సాధించగలరని తెలిపారు. ఈ కార్యక్రమానికి విచ్చేసిన గౌరవ అతిథులుగా పాఠశాల యాజమాన్యం జ్ఞాపికలతో సత్కరించారు. అనంతరం జాతీయ గణిత ఒలంపియాడ్ పోటీ పరీక్షలో రాష్ట్ర స్థాయి ర్యాంకులు, క్రీడా విభాగంలో ప్రతిభను కనబరిచిన పాఠశాల విద్యార్థులను ఘనంగా సత్కరించారు. అతిథులుగా విచ్చేసిన శ్రీనివాస్ ఇంద్ర మాట్లాడుతూ శ్రీనివాస్ గురుకుల్ స్కూల్లో ఐఐటి ఫౌండేషన్‌లో విద్యనభ్యాసించిన ఎంతో మంది విద్యార్థులు ఉన్నత స్థానంలో ఉన్నారని తెలుపుటకు ఎంతో గర్విస్తున్నామని తెలియజేశారు. చివరగా శ్రీనివాస్ గురుకుల్ స్కూల్ కరస్పాండెంట్ చిదురాల సోమరత్నం, మాట్లాడుతూ ఈ కార్యక్రమంలో పాల్గొని విజయవంతం చేసిన ముఖ్య అతిథులు, తల్లిదండ్రులు, ఉపాధ్యాయిని, ఉపాధ్యాయులు, విద్యార్థిని విద్యార్థులకు చేసిన సంస్కృతిక కార్యక్రమాలు పలువురిని అలరించాయి.

# తీన్మార్ మల్లన్నను అరెస్టు చేయడం ప్రజాస్వామ్యాన్ని కూని చేసినట్టే

**- కాంగ్రెస్ పార్టీ ఎస్సీ విభాగం**

**వరంగల్ జిల్లా అధ్యక్షుడు**

**నరుకుడు వెంకటయ్య**

*రాయర్తి, మార్చి 22, ప్రభాతవార్త*



తీన్మార్ మల్లన్న అరెస్టు చేయడం ప్రజాస్వామ్యాన్ని కూని చేసినట్టే అని కాంగ్రెస్ పార్టీ ఎస్సీ విభాగం వరంగల్ జిల్లా అధ్యక్షుడు నరుకుడు వెంకటయ్య అన్నారు. బుధవారం వర్ధన్నపేట నియోజకవర్గ కేంద్రంలో విలేకరుల సమావేశంలో పాల్గొని మాట్లాడుతూ ఒక స్వతంత్ర భావ స్వేచ్చను కలిగేటువంటి ఒక మీడియా సంస్థను ఏర్పాటు చేసుకొని తెలంగాణ ప్రజల గోసను, అన్యాయాలను, అవినీతిని, ప్రభుత్వ నిరంకుశ పాలనను ఎండగట్టే రీతిలో ప్రజలకు అర్థమయ్యే విధంగా చేసే ప్రయత్నంలో స్థాపించిన క్యూ న్యూస్ ద్వారా ఎంతో మంది నిరుపేద బాధితులకు ఒక భరోసానిచ్చి న్యాయం చేసే బాధ్యతతో ఉంటున్న తీన్మార్ మల్లన్న అరెస్టు చేయడం ప్రభుత్వ చేతగాని తనానికి నిదర్శనం అని అన్నారు. ఒక్క జర్నలిస్టుగా ప్రభుత్వానికి ప్రజలకు మధ్య వారధిగా పనిచేస్తున్న మల్లన్న నిన్నటి రోజు రాత్రి నిర్ధాక్షిణ్యంగా పోలీసులు ఆఫీసులో చొరబడి ఎలాంటి నోటీసులు ఇవ్వకుండా అరెస్టు చేయడం సిగ్గుచేటు ఇది చేతగాని ప్రభుత్వం అన్నారు. ప్రభుత్వానికి జవాబుదారీగా ఉండే ఒక్క జర్నలిస్టు పట్ల ప్రభుత్వ వ్యవహరిస్తున్న తీరును కాంగ్రెస్ పార్టీ పక్షాన తీవ్రంగా ఖండిస్తున్నాం ప్రభుత్వం బేషరతుగా తీన్మార్ మల్లన్నకు క్షమాపణ చెప్పాలని వెంటనే విడుదల చేయాలని హెచ్చరిస్తున్నాం అన్నారు. వర్ధన్నపేట మున్సిపాలిటి కౌన్సిలర్ సమ్మెట సుధీర్, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు బంగారు సదానందం, ఆరేళ్ల ప్రభాకర్, మండల యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు ఎర్ర శ్రీకాంత్, వర్ధన్నపేట పట్టణ ఎస్సీ విభాగం అధ్యక్షులు ఎర్ర శ్రీకాంత్, వర్ధన్నపేట పట్టణ ఎస్సీ విభాగం అధ్యక్షులు చెర్రీ పెళ్లిబాబు, మండల నాయకులు బెజ్జం పాపారావు, దొమ్మటి మల్లన్న తదితరులు పాల్గొన్నారు.

# అకాల వర్షాలతో వలస కూలీలు తిరుగుపయనం

**-కమిషన్ దారులు**

**పట్టించుకోకపోవడంతో బస్సు**

**కోసం పడిగాపులు**

*చంద్రుగొండ, మార్చి 22 - ప్రభాతవార్త:*



గత నాలుగైదు రోజుల నుంచి కురుస్తున్న అకాల వర్షాలతో పాటు మండలంలోని వలస కూలీలకు సరైన వసతులు కల్పించకపోవడంతో వారు తమ రాష్ట్రాలకు వెళ్లేందుకు పడరాని పాట్లు పడుతున్నారు. వాస్తవానికి వలస కూలీలు మండలానికి రావాలంటే ఓ మధ్యవర్తి ద్వారా వస్తుంటారు. వారిని తీసుకురావడం తీసుకుపోవడం రవాణా ఖర్చులు మధ్యవర్తే భరిస్తుంటాడు. అందుకుగాను వలస కూలీలు కోస్తున్న తోటల నుంచి ఎకరానికి రూ.2 వేలు నుంచి రూ.3 వేల వరకు కమిషన్ తీసుకుంటూ వారు చెప్పిన తోటలకు మాత్రమే వీరు కోస్తుంటారు. అదే విధంగా ఈ ఏడాది కూడా చంద్రుగొండ మండలంలో వేల సంఖ్యలో వలస కూలీలు ఉన్నారు. అందులోనే భాగంగా రావికంపాడు గ్రామానికి చెందిన ఓ కమీషన్ దారుడు వీరిని తీసుకొచ్చి తోటలు అయిపోయిన అనంతరం వదిలేశాడు. అకాల వర్షాలకు సరైన వసతులు కల్పించకపోవడంతో బుధవారం చేసేదేమీ లేక దాదాపు వందమందికి పైగా వలస కూలీలు చంద్రుగొండ బస్టాండ్ ప్రాంతంలో ఓ షాపు ముందు కూర్చొని కుంట బస్సు కోసం పడిగాపులు కాస్తున్నారు. వారిని వార్తా రిపోర్టర్ పలకరించగా కమిషన్ దారుడు సహకారంతో తోటలు కోసామన్నారు. అకాల వర్షాల వల్ల సరైన వసతులు లేకపోవడంతో అదేవిధంగా మా రాష్ట్రంలో అతి ముఖ్యమైన పంట ఇప్ప పూలు ప్రారంభం కావడంతో తమ రాష్ట్రం వెళ్లేందుకు కుంట బస్సు కోసం ఎదురుచూస్తున్నట్లు తెలిపారు. ఇలా మండలంలోని వలస కూలీలకుస రైన వసతులు కల్పించక ఇబ్బందులకు గురి చేస్తున్నారు. మరికొందరైతే కూలీ డబ్బులు ఇప్పించడంలో జాపనయం చేయడంతో పోలీస్ స్టేషన్‌ను ఆశ్రయించి డబ్బులు వసూలు చేసుకున్న ఘటనలు కూడా లేకపోలేదు. ఇలాంటి ఘటనలే మండలంలో మరికొన్ని జరిగితే వచ్చే ఏడాది వలస కూలీలు రావడం కష్టమే అన్నట్లు పలువురు రైతులు వాపోతున్నారు. వలస కూలీలు మండలానికి రాకపుటతే రైతుల పండించిన పంటలు లోకల్ కూలీలకైతే సగానికి పైగా కోత కూలీలకే పెట్టాల్సి వస్తుందని, వలస కూలీలకు సరైన వసతులు కల్పించి వారికి ఇవ్వాల్సిన కూలీ పైసలు ఇచ్చి వారి రాష్ట్రాలకు క్షేమంగా పంపించాలని తెలిపారు.




# మహిళలు అన్ని రంగాల్లో ముందున్నారు

*ప్రభాతవార్త ప్రతినిధి- హన్మకొండ:*



నేడు మహిళలు అన్ని రంగాల్లో దూసుకుపోతున్నారని సత్యం స్కూల్ ప్రిన్సిపాల్ ప్రవళిక, సరిత అన్నారు. బుదవారం అంతర్జాతీయ మహిళా దినోత్సవం సందర్భంగా సత్యం స్కూల్‌లో జరిగిన ప్రిన్సిపాల్‌లకు జరిగిన సన్మాన కార్యక్రమంలో వారు మాట్లాడారు. మగవారికి దీటుగా అన్ని రంగాల్లో అభివృద్ధి చెందారు. అనడానికి ఎలాంటి సందేహం లేదు. ప్రతి మగవాడి విజయం వెనుక ఒక స్త్రీ ఉంటుంది. ప్రతి విషయంలో ఆడవారు దూసుకపోతు కుటుంబ బాధ్యతలతో పాటు ఉద్యోగి బాధ్యత సక్రమంగా నిర్వర్తించి అటు ఇల్లు, ఇటు ఉద్యోగం చేస్తూ నిర్వీరామంగా కృషి చేస్తున్న మహిళలు అందరికీ ఆదర్శం కావాలి అన్నిరు. ఈ సందర్భంగా టీచర్స్ రాధికక, కల్పన, స్వప్న, మౌనిక, గౌతమి, భబీన, సత్య, ప్రియ, స్రవంతి తదితరులు పాల్గొన్నారు.

## పంచాంగ శ్రవణంలో పాల్గొన్న బీఆర్ఎస్ నాయకులు

*రాయపర్తి, మార్చి 22, ప్రభాతవార్త*



మండల కేంద్రంలోని శ్రీ సీతారామచంద్రస్వామి దేవాలయంలో బుదవారం శ్రీ శోభకృత్ నామ సంవత్సర ఉగాది పండుగ పర్వదినాన్ని పురస్కరించుకొని పంచాంగ శ్రవణంలో బీఆర్ఎస్ పార్టీ నాయకులు పాల్గొని ప్రత్యేక పూజలు చేశారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ పార్టీ జిల్లా నాయకులు పిఏసిఎస్ మాజీ చైర్మన్ బిల్లా సుధీర్‌రెడ్డి, రైతుబంధు మండల అధ్యక్షుడు ఆకుల సురేందర్‌రావు, సర్పంచ్ గారే నర్సయ్య, ఎంపిటిసి ఐత రాంచందర్, టిఆర్ఎస్ పార్టీ నాయకులు బందెల బాలరాజు, రామరావు, మచ్చ సత్యం, పోగులకొండ వేణు, ముద్రబోయిన సుధాకర్, చందురాముయాదవ్, ఉబ్బనీ సింహాద్రి, నూనె అనిల్, తదితరులు పాల్గొన్నారు.

## భక్తి శ్రద్దలతో వాగ్‌జాయికి మొక్కులు

*పర్వతగిరి, మార్చి 22, ప్రభాతవార్త*

మండలంలోని ఇస్లావత్‌తండా గ్రామంలో ఉగాధి పండుగ సందర్భంగా స్తానికులు వాగ్ జాయి మాతకు ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ మేరకు బుధవారం తండా వాసులు తమ పంటలు సమృద్ధిగా పండాలని, పిల్లలు, పెద్దలకు ఆయురారోగ్యాలు, అష్టశ్వర్యాలు ప్రసాధించాలని కోరుతూ గిరిజనుల భక్తి శ్రద్దలతో వాగ్ జాయి మాతకి మొక్కులు చెల్లించారు. ఈ కార్యక్రమంలో సేవాలాల్ సేన యూత్ సభ్యులు మహిళలు తండా వాసులు పాల్గొన్నారు.



# వెంకటేశ్వర స్వామి దేవాలయంలో పంచాంగ శ్రవణం





నర్సంపేట, మార్చి 22, ప్రభాతవార్త

భూ నీల సమేత శ్రీ వెంకటేశ్వరస్వామి ఆలయంలో ఉగాధి పర్వదినం పురస్కరించుకొని స్థానిక దేవాలయ స్థాన పండితులు ప్రధాన అర్చకులు జ్యోతిష్య రత్న జ్యోతిష్య శిరోమణి స్వర్ణ కంకణదారులు ఉభయ వేదాంత పండితులు శ్రీమాన్ సంపన్నుడుంబూ వెంకటాచార్యులు గణించిన పంచాంగంను దేవాలయం అధ్యక్షులు ఎర్ర జగన్మోహన్‌రెడ్డి, కార్యవర్గం ఆలయ అర్చక బృందం ఆధ్వర్యంలో పంచాంగ ఆవిష్కరణ, శ్రవణం కన్నులవింధుగా జరిగింది. శ్రీమాధవాచార్యులు ఉగాధి పంచాంగం గ్రహచారం దేశ రాజకీయ సామాజిక వ్యవహారాలు ముఖ్యంగా రైతులకు ధన ధాన్యం పాడి పంటలపై వివరించారు. ఇట్టి కార్యాక్రమంలో ఆలయ చైర్మన్ జగన్మోహన్‌రెడ్డి మాట్లాడుతూ పంచాంగాలు ఉచిత వితరణ చేయడం వారి మహోన్నత కృషి పట్టుదల అంకితభావం మంచి హృదయం అని చెప్పారు. అనంతరం పూజాదికాలు చేసి ఉగాధి పచ్చడి ప్రసాద వితరణ చేసినారు. ఇట్టి కార్యక్రమంలో భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని పంచాంగ ఫలితములను తెలుసుకొని ఆయురారోగ్యములు కలిగి సుఖ సంతోషాలతో వర్ధిల్లాలని ఆశీర్వచనం చేశారు. ఆలయ అర్చకులు ముడుంబై మాధవాచార్యులు కృష్ణమాచార్యులు, రామానుజాచార్యులు, వెంకటాచార్యులు, వికాస తరంగిణి బాధ్యులు ఎంవి.కృష్ణారావు, రంగనాథ్‌స్వామి, ముఖ్య అతిథిగా నల్లా మనోహర్‌రెడ్డి, డాక్టర్ అంద్రు, వనజ, కార్యవర్గ సభ్యులు, సిరికొండ రవీందర్‌గుప్తా, చింతల నిరంజన్, రామగోని సుధాకర్, కోదాటి వీరస్వామి, అంబటి రాజు, కీర్తి మీణమయ్య, తిరుణహరి శేశగిరి రఘువీర్, సాంబయ్య, వెంశెట్టి శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

దుగ్గొండిలో....

మండలంలోని పలు గ్రామాల్లో నూతన తెలుగు సంవత్సరాధి ఉగాధి వేడుకలు పలు గ్రామాల దేవాలయాల్లో ఘనంగా బుధవారం నిర్వహించారు. తెలుగు ఉగాధి పండుగను పురస్కరించుకొని పలువురు పంచాంగ శ్రావణం శాస్రోత్సంగా నిర్వహించారు. ఈ సందర్భంగా రాశీ ఫలాలను కాలమాన పరిస్థితులను వాతావారణ పరిస్థితుల గురించి స్థానిక దేవాలయంలో పూజారులను అడిగి తెలుసుకున్నారు. తెలుగు సంవత్సరం ఉగాది ఆరు రుచులకు సమ్మేళనంగా స్వీకరించుకొని భవిష్యత్ కాలంలో మంచి జరగాలని కోరుకుంటూ పంచాంగ శ్రావణాలను నిర్వహించారు. మండల కేంద్రంలో గౌడ కులస్తులు ఊరు చివరిలో కంఠ మహేశ్వర స్వామి ఆలయంలో పూజలు నిర్వహించారు. మర్రిపల్లి గ్రామంలో యాదవ సంఘం బీరన్న దేవునికి పూజలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్‌లు మోడెం విద్యాసాగర్, ఇట్టబోయిన స్వామి, శంకేషి శోభ కమలాకర్, పెంద్యాల మమత, రాజు, చుక్క రమేష్ తదితరులు పాల్గొన్నారు.

# దెబ్బతిన్న పంటలను పరిశీలించిన వ్యవసాయాధికారులు



చెన్నారావుపేట, మార్చి 22, ప్రభాతవార్త

అకాల వడగండ్ల వానతో దెబ్బతిన్న పంటలను వ్యవసాయ విస్తరణ అధికారులు బుధవారం పరిశీలించారు. ఇటీవలే అకాల భారీ వర్షాలతో మండలంలో మొక్కజొన్న పంట తీవ్ర నష్టం వాటిల్లిన విషయం తెలిసిందే. ఈ మేరకు స్థానిక ఖాదర్‌పేట గ్రామ సమీపంలో గ్రామ సర్పంచ్ అనుముల కుమారస్వామి ఆధ్వర్యంలో ఎఇవో సంపత్ పంటలను పరిశీలించారు. నేరుగా పంట పొలాల వద్దకు పోయి రైతులతో మాట్లాడి వివరాలు నమోదు చేసుకున్నారు. ఈ కార్యక్రమంలో వీఆర్‌ఏ రాజు, రైతులు, అనిల్, ప్రశాంత్, రమేష్ తదితరులు ఉన్నారు.

**అక్కల్‌చెడలో....**

అలాగే మండలంలోని అక్కల్‌చెడ గ్రామంలో సైతం వ్యవసాయ విస్తరణ అధికారులు పంటల పరిశీలన చేపట్టారు. గ్రామ పరిధిలోని పలు తండాల్లో మొక్కజొన్న పంటలు నేలమట్ట మయ్యాయి. ఈ మేరకు ఏఇవో వినయ్ ఆధ్వర్యంలో నేరుగా పంటలను పరిశీలించి రైతులతో మాట్లాడి పలు వివరాలు తెలుసుకున్నారు. కాగా పంటల సర్వే సమగ్రంగా పూర్తి స్థాయిలో నిర్వహించి బాధిత రైతులకు అండగా నిలువాలని కాంగ్రెస్ మండల పార్టీ అధ్యక్షులు భూక్య గోపాల్‌నాయక్ పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో వీఆర్‌ఏ సునిల్, రైతు లాలు తదితరులు ఉన్నారు.

# సిపిఐ ప్రజాపోరుయాత్రను జయప్రదం చేయండి



నర్సంపేట, మార్చి 22, ప్రభాతవార్త

సిపిఐ ప్రజా పోరు యాత్రను జయప్రదం చేయాలని సిపిఐ రాష్ట్ర సమితి సభ్యులు పంజాల రమేష్ అన్నారు. బుదవారం విభజన హామీలు అమలు చేయాలని జరుగు పోరుయాత్ర వాల్ పోస్టర్లను నర్సంపేట సిపిఐ కార్యాలయం ముందు ఆవిష్కరించిన సందర్భంగా పంజాల రమేష్ మాట్లాడుతూ బయ్యారం ఉక్కు పరిశ్రమ ఖాజిపేట రైల్వే కోచ్ ఫ్యాక్టరీ, ములుగు గిరిజన యూనివర్సిటీ కేంద్ర ప్రభుత్వం ఇచ్చిన విభజన హామీలు అమలు పరచడంలో వైఫల్యం చెందిందని బిజెపి నాయకులు తెలంగాణకు తీసుకు రావలసిన హామీలను తీసుకురాకుండా భరోసా యాత్రల పేరుతోటి ఊకదంపుడు ఉపన్యాసాలు ఇస్తూ ప్రజల్ని రెచ్చగొడుతూ ఈ రాష్ట్రంలో అధికారంలోకి రావాలని చూస్తూ ఉన్నారని అలాంటి వాళ్లకు ఓటు అటడిగే అర్హత లేదని రానున్న ఎన్నికల్లో ప్రజలు తగిన గుణపాఠం నేర్పుతారని రాష్ట్రంలో అధికారంలో ఉన్న టిఆర్ఎస్ ప్రభుత్వం పేద ప్రజలకు ఇండ్ల పట్టాలిస్తామని చెప్పి డబుల్ బెడ్ రూములు కట్టిస్తామని కట్టివ్వకుండా మూడు రైతులకు పట్టాలు ఇవ్వకుండా సింగరేణి ప్రైవేటీకరణ వైపు తీసుకుపోతూ కార్మిక కర్షక పేద ప్రజల మౌళిక సమస్యలు పరిష్కరించకుండా నిర్లక్ష్య పూరితమైన పరిపాలన కొనసాగిస్తున్నారని ఇప్పటికైనా ప్రజలకు ఇచ్చిన హామీలు అమలు చేయకుంటే ప్రజలు రానున్న రోజుల్లో మీ ప్రభుత్వాల భరతం పడతారని ప్రభుత్వాలను పంజాల రమేష్ హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో సిపిఐ జిల్లా సమితి సభ్యులు మియాపురం గోవర్ధన్, సిపిఐ నర్సంపేట మండల కార్యదర్శి గడ్డం యాకయ్య, సిపిఐ నాయకులు గడ్డం నాగరాజు, సురేష్, మేడి రంజిత్, పాలక మహేష్, ఎండి పర్వీన్, స్వరూప తదితరులు పాల్గొన్నారు.

## తెలుగు ఉగాది క్యాలెండర్ ఆవిష్కరణ

నర్సంపేట, మార్చి 22, ప్రభాతవార్త



శోభకృత నామ సంవత్సరం త్రైత సిద్ధాంత తెలుగు ఉగాది పాలమి లికల క్యాలెండర్‌ను బుదవారం పోలీస్‌స్టేషన్‌లో సిఐ పులి రమేష్ ఆవిష్కరించారు. త్రైత సిద్ధాంత ప్రభోద సేవా సమితి హిందు జ్ఞాన వేదిక వరంగల్ జిల్లా కమిటి అధ్యక్షులు ఓంప్రకాష్, సభ్యులు విక్రమ్, శశిరేక, నిర్మళ, శరత్, కట్టయ్య, నర్సింహారావు, రోహిణిలతో పాటు స్థానిక ఎస్ఐ రవీందర్ ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.

## ఘనంగా ప్రశాంత్ జన్మదిన వేడుకలు

నెక్కొండ, మార్చి 22, ప్రభాతవార్త



నెక్కొండ వార్డు సభ్యుడు పట్టణ యూత్ అధ్యక్షుడు సింగం ప్రశాంత్ జన్మదిన వేడుకలు స్థానిక అంబేద్కర్ సెంటర్‌లో యూత్ సభ్యులు చేశారు. పట్టిన రోజు వేడుకలలో టిపిపిసి మెంబర్ సొంటిరెడ్డి రంజిత్‌రెడ్డి, మండల అధ్యక్షుడు బక్కి అశోక్, పట్టణ అధ్యక్షుడు పెండ్యాల హరిప్రసాద్, మాజీ ఉపసర్పంచ్ కుసుమ చెన్నకేశవులు, కొమ్మారెడ్డి, సుధాకర్‌రెడ్డి, మేరు విజయ్, దిలీప్, భానుప్రకాష్, యూత్ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

# నర్సంపేట వార్త

## శోభకృతనామ పంచాంగ శ్రవణ వేడుకలు



చెన్నారావుపేట, మార్చి 22, ప్రభాతవార్త

మండల కేంద్రం చెన్నారావుపేటలో పంచాంగ శ్రవణ వేడుకలు చేపట్టారు. శోభకృత తెలుగు ఉగాధి సంవత్సరాన్ని పురస్కరించుకొని స్థానిక సిద్దేశ్వరాలయంలో గ్రామ పెద్దల సమక్షంలో పంచాంగ శ్రవణం చేపట్టారు. ఆలయ పూజారులు బిక్షపతి శాస్త్రీ, సాయిశాస్త్రీ, గణేష్‌శాస్త్రీల ఆధ్వర్యంలో నూతన తెలుగు ఉగాధి పంచాంగ శ్రవణం చేపట్టారు. ఇందుకు గ్రామ పెద్దలు ప్రజాప్రతినిధులు తరళివచ్చి వేడుకల్లో పాల్గొన్నారు. పాడిపంటలతో రైతులంతా చల్యంగా ఉండాలని వారు వేడుకున్నారు. అలాగే ప్రజలంత ఆయురారోగ్యాలతో ఉండాలని వేడుకున్నారు. ఒక్కో రాశివారికి ఒక్కో రకమైన పంచాంగ శ్రవణం పూజారులు వినిపించడంతో వారంతా ఆసక్తిగా తిలకించారు. ఈ కార్యక్రమంలో సిద్దార్థ విద్యాసంస్థల చైర్మన్ కందిగోపాల్‌రెడ్డి, జిల్లా పరిషత్ కోఆప్షన్ సభ్యులు ఎండి.రఫి, మాజీ జడ్పిటిసి జున్నుతుల రాంరెడ్డి, కోరె కుమారస్వామి, కంకల మల్లయ్య, జున్నుతుల మహేందర్‌రెడ్డి, జున్నుతుల శ్రీధర్‌రెడ్డి, సాంబయ్య తదితరులు ఉన్నారు.

## ఘనంగా పంచాంగ శ్రవణ కార్యక్రమం



నల్లబెల్లి, మార్చి 22, ప్రభాతవార్త

తెలుగు సంవత్సరాది ఉగాది పర్వదినాన్ని పురస్కరించుకొని మండలంలోని అన్ని గ్రామాలలో ఆయా హనుమాన్ దేవాలయ ప్రాంగణాలతో పాటు వివిధ దేవాలయాల్లో పంచాంగ శ్రవణ కార్యక్రమం వేదపండితులు పురోహితుల ఘనంగా నిర్వహించారు. ఉగాధి పర్మదినాన్ని పురస్కరించుకొని తెలుగు సంవత్సరానికి మొదలు ఆనవాయితీగా మండల ప్రజలు మామిడి తోరణాలను ఇంటికి అమర్చి శద్రుచులతో కూడిన పచ్చడిని ఇష్ట దేవతలకు నైవేద్యం పెట్టడంతో పాటు అనంతరం సేవించారు. మొత్తంగా మండలంలోని శోభకృత్‌నామ సంవత్సర ఉగాధి వేడుకలు ఘనంగా జరిగాయి. మండల కేంద్రంలోని శ్రీసీతారావ ుచంద్రస్వామి ఆలయం, శ్రీ అభయాంజనేయస్వామి దేవాలయ ప్రాంగ ణంలో పురోహితులు తిరునహరి సత్యనారాయణస్వామి, కొండా కృష్ణస్వామిలు, పంచాంగ శ్రవణ కార్యక్రమాన్ని నిర్వహించి మూల విరాట్ దేవతలకు ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో స్థానిక సర్పం చ్ నానబోయిన రాజారాం, గ్రామాభివృద్ధి కమిటీ చైర్మన్ నాగవెల్లి శ్రీని వాస్, గ్రామ పెద్దలు, వ్యాపారస్తులు, పాల్గొన్నారు.

## సిద్దేశ్వరాలయంలోథార్మిక కార్యక్రమాలు

చెన్నారావుపేట, మార్చి 22, ప్రభాతవార్త



చెన్నారావుపేటలోని సిద్దేశ్వరాలయంలో బుదవారం ధర్మిక కార్యక్రమాలు ప్రారంభమయ్యాయి. తిరుమల తిరుపతి దేవస్థానం హిందు ధర్మ ప్రచార పరిషత్ వారి ఆధ్వర్యంలో నాలుగు రోజుల పాటు ఈ కార్యక్రమాలు కొనసాగనున్నాయి. ఈ మేరకు ప్రోగ్రామ్ కన్వీనర్ దర్మప్రచారక్ దాస్యం రంగనాథస్వామి ఆధ్వర్యంలో చేపట్టారు. రామాయనం భగవద్గీతపై ఉపన్యాసాలు, భజన బృందం వారిచే భక్తి పాటలు చేపట్టారు. చావరి రోజు ఈ నెల 24న మహిళలచే కుంకుమార్చన వంటివి ఉంటాయన్నారు. ఇందుకు భక్తులు తరళివచ్చి కార్యక్రమాలను విజయవంతం చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో భవన బృందం ఇంచార్జి కంచె ఐలయ్య, మహిళలు, భక్తులు పాల్గొన్నారు.

# షడ్రుచులతో ఘనంగా ఉగాది పండుగ

**గోవిందరావుపేట ప్రభాతవార్త:** షడ్రుచుల పచ్చడితో మండల వ్యాప్తంగా ఉగాది పండుగను బుధవారం ప్రజలు ఘనంగా జరుపుకున్నారు. వేకువ జాము నుండి కుటుంబ సభ్యులు లేచి ముంగిళ్లను అలంకరించి మంగళ స్నానాలు ఆచరించి పూజాది కార్యక్రమాలను నిర్వహించారు. గడపలకు, వాకిలికి మామిడి తోరణాలను కట్టి, కంకణాలు ధరించారు. అనంతరం తీపి, పులుపు, వగరు, కారం, చేదు, ఉప్పు ఆరు రకాల రుచులతో ఉగాది పచ్చడిని ప్రతి కుటుంబంలోనూ తయారు చేసుకొని పచ్చడి రుచిని ఆస్వాదించారు. అనంతరం ఉగాది పండుగకు ఎంతో ప్రాముఖ్యంగా చెప్పుకునే పచ్చళ్ళు ప్రతి ఇంట నోరూరించాయి. గోధుమపిండి, బెల్లం తదితర వస్తువులు తయారు చేసిన పచ్చళ్ళు బుధవారం వచ్చిన వచ్చి మరో రోజు ఉండదని పర్వీకులు చెబుతారు. మరికొందరు తోటి మిత్రులకు, సహచరులకు, సమీప కుటుంబీకులకు పచ్చడి పంచుకున్నారు. అనంతరం ఆయా గ్రామంలోని దేవాలయాల ప్రాంగణాల వద్ద అర్చక స్వాములవారు పంచాంగ శ్రవణం చదివి వినిపించారు. మండలంలోని పసర రామాలయంలో ప్రధాన



అర్చక స్వాములు రంగాచార్యులు ప్రజలందరికీ పంచాంగ శ్రవణం చదివి వినిపించారు. వారి వారి నామధేయమును బట్టి రాశులను బట్టి ఆదాయము, వ్యయము, రాజ్యపూజ్యము, అవమానము సంఖ్యలను విశదీకరించి తెలిపారు. దోషములు ఉన్నవారు శాంతి పూజతో ఉపశయనం పొందవచ్చు అని సూచించారు.

## బాబా ఆలయంలో ఉగాది వేడుకలు



**ఏటూర్‌నాగారం,మార్చి 22,ప్రభాతవార్త:** స్థానిక సాయిబాబా ఆలయంలో నూతన సంవత్సర ఉగాది వేడుకలను బుధవారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆలయ అర్చకులు సుదర్శన్ స్వామి ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం శోభాకృత్ నామ సంవత్సర రాశి ఫలాలు, గ్రహ స్థితులను భక్తులకు వివరించారు. పంచాంగ శ్రవణంలో ఆలయ కమిటీ చైర్మన్ మెరుగు సత్యం, ఉపాధ్యక్షులు బచ్చు సతీష్ కుమార్, అటిక సతీష్, కాత యాదగిరి, రాంబాబు, భార్గవ్, బాలయ్య, బొల్సాని గౌరీ శంకర్, సిరపురపు అశోక్,మహిళలు తదితరులు పాల్గొన్నారు.

## పేకాట రాయుళ్లు అరెస్టు

**ఏటూర్‌నాగారం,మార్చి 22,ప్రభాతవార్త:** మండలంలోని రామ్‌నగర్, ముత్యాలమ్మ ఆలయం సమీపంలో పేకాట ఆడుతున్న పేకాట రాయుళ్లను అరెస్టు చేసి వారి నుంచి రూ. 12530 లు స్వాధీనం చేసుకున్నట్లు ఎస్ఐ రమేష్ బుధవారం ఒక ప్రకటనలో తెలిపారు. అరెస్ట్ అయిన వారిలో ఏటూర్‌నాగారానికి చెందిన గార గణపతి, రామ్‌నగర్‌కు చెందిన గార గాంధీలు ఉన్నారని మరి కొందరు పారిపోయారని తెలిపారు. తప్పించుకున్న వారిలో గార నాగేష్,బొల్లె వెంకటేష్, రాజబాబు, నర్సింగరావు, తోట శ్రీకాంత్, అల్లి లక్ష్మయ్య తదితరులున్నారని దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్ఐ రమేష్ తెలిపారు.

## బ్లడ్ బ్యాంక్‌ను సందర్శించిన ఏఎస్పీ



**ఏటూర్‌నాగారం,మార్చి 22,ప్రభాతవార్త:** స్థానిక సామాజిక వైద్యశాలలోని డయాలసిస్ సెంటర్‌ను స్థానిక ఏఎస్పీ సంకీత్ బుధవారం సందర్శించారు. ఈ సందర్భంగా రోగులను పరామర్శించారు. అనంతరం రోగుల సౌకర్యార్థం బీఆర్ఎస్ నాయకుడు శ్రీధర్ వర్మ వితరణ చేసినటువంటి టీవీని ఏఎస్పీ సంకీత్ ప్రారంభించారు.

## మృతుని కుటుంబానికి ఆర్థిక సహాయం



**చెన్నారావుపేట, మార్చి 22, ప్రభాతవార్త** మండలంలోని ముగ్దుం పురం గ్రామానికి చెందిన పల్లకొండ ఆగయ్య అనారోగ్యంతో ఉదయం మరణించగా విషయాన్ని తెలుసుకున్న ఏకలవ్య సంఘము బాధ్యులు మరణించిన ఆగయ్య మృతదేహానికి పూలమాల వేసి నివాళ్లర్పించారు. అనంతరం కుటుంబ సభ్యులను పరామర్శించి 2వేల ఆర్థిక సహాయం అందించారు. ఈ కార్యక్రమంలో ఏకలవ్య సంఘము అధ్యక్షులు పులిశేరు జంపయ్య, జిల్లా ప్రధాన కార్యదర్శి రాయపురి శ్రీనివాస్, మండల ప్రధాన కార్యదర్శి పల్లకొండ తిరుపతి, పులివేరు సమ్మయ్య, వెంకటేష్ తదితరులు పాల్గొన్నారు.

## ముదిరాజ్‌లకు రిజర్వేషన్ ఫలాలు అందేలా చేయాలి

**చెన్నారావుపేట, మార్చి 22, ప్రభాతవార్త** రాష్ట్రంలో దయనీయ స్థితిలో కొట్టుమిట్టాడుతున్న ముదిరాజ్‌లపై ముఖ్యమంత్రి కే.చంద్రశేఖర్‌రావు కరుణచూపి రిజర్వేషన్ ఫలాలు అందేలా చూడాలని ముదిరాజ్ ఎంప్లాయిస్ అండ్ ప్రొఫెషనల్స్ అసోసియేషన్(మెపా) తెలంగాణ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి పులి దేవేందర్ ముదిరాజ్, రాష్ట్ర కౌన్సిల్ సభ్యులు కసుపు వెంకటరమణ బుధవారం ఒక ప్రకటనలో కోరారు. ముదిరాజ్‌లను తక్షణమే బీసీ డీ గ్రూపు నుంచి బీసీ ఏ గ్రూపులోకి మార్చాలని పేర్కొన్నారు. సుప్రీం కోర్టు సూచించినట్లుగా వెంటనే బీసీ కమీషన్ ఆధ్వర్యంలో ముదిరాజ్‌ల జనాభ సంఖ్యను లెక్కించాలని తద్వారా తగిన రిజర్వేషన్ అందేలా ఆదేశాలు జారీ చేయాలని కోరారు. రాష్ట్రంలో సుమారు 60లక్షల జనాభాలో 17 శాతంగా ముదిరాజ్‌లు ఉన్నారని తక్షణమే ఆ సంఖ్యకు అనుగుణంగా తగిన రిజర్వేషన్ అందేలా చర్యలు తీసుకోవాలని కోరారు. విద్య, ఉద్యోగ, రాజకీయ రంగాల్లో ముదిరాజ్‌లు వెనుకబడి ఉన్నారని, ఐఏఎస్ అధికారి సారథ్యంలో ప్రత్యేక కార్పొరేషన్ ఏర్పాటు చేయాలని కోరారు.

# ములుగు వార్త

## ఛలో ఢిల్లీ ధర్నా జయప్రదం చేయండి

**-మడిపల్లి శ్యాంబాబు**

**గోవిందరావుపేట ప్రభాతవార్త:**



ఎస్సీ వర్గీకరణ బిల్లు పార్లమెంటులో ప్రవేశపెట్టాలని ఈనెల 27, 28వ తేదీన న్యూఢిల్లీ జంతర్ మంతర్ వద్ద జరిగే ధర్నా కార్యక్రమానికి మాదిగలు అధిక సంఖ్యలో హాజరై జయప్రదం చేయాలని ఎంఎస్పి ములుగు జిల్లా సీనియర్ నాయకులు మడిపల్లి శ్యాంబాబు పిలుపు నిచ్చారు. బుధవారం మండలంలోని పసర ఎమ్మార్పీఎస్ కార్యాలయంలో ఎమ్మార్పీఎస్ మండల అత్యవసర సమావేశం గ్రామ కమిటీ అధ్యక్షుడు తోకల రాంబాబు అధ్యక్షతన జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా శ్యాంబాబు హాజరై మాట్లాడుతూ.. ఎస్సీలను ఎబిసిడి వర్గీకరణ బిల్లు పార్లమెంటులో ప్రవేశపెట్టాలని డిమాండ్ చేస్తూ, ఎమ్మార్పీఎస్ ఆధ్వర్యంలో ఈనెల 27, 28వ తేదీలలో ఢిల్లీ జంతరమంతర్ వద్ద మహా ధర్నా కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నామని అన్నారు. ఈ ధర్నాలో మాదిగలు, మేధావులు, విద్యార్థి సంఘాలు, యువత అధిక సంఖ్యలో పాల్గొని జయప్రదం చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో ఎమ్మార్పీఎస్ సీనియర్ నేత పంగ శ్రీను, గడ్డం సారయ్య, నీలాల మల్లేష్, మడిపల్లి వెంకటేష్, ఎంఎస్పి పార్టీ మండల నాయకుడు అజ్మీర సమ్మయ్య నాయక్ తదితరులు పాల్గొన్నారు.

## నూతన సంవత్సరాది పంచాంగ శ్రవణం

**నార్లాపూర్‌పల్లి, మార్చి 22 ప్రభాతవార్త** హైందవ సాంప్రదాయాను సారం నూతన సంవత్సరాది ఉగాది పండుగను మండలమంతా ఘనంగా నిర్వహించుకున్నారు .ఉగాది పండుగ సందర్భంగా బుధవారం మండలంలోని తిరుమలగిరి శ్రీ భక్తాంజనేయ స్వామి దేవాలయంలో శ్రీ శోభకృత్ నామ సంవత్సర ఉగాది ప్రత్యేక పూజలు నిర్వహించారు.ఆలయ ప్రధానార్చకులు ఉత్తరపల్లి నరసింహాచార్యులు ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించి ఉగాది పచ్చడిని భక్తులకు అందజేశారు.పంచాంగ శ్రవణం చేసి భక్తులకు వారి వారి గ్రహ రాశియొక్క ఫలితాలను వెల్లడించారు.అనంతరం అర్చకులను సన్మానించారు. ఉపసర్పంచ్ చెన్నబోయిన నాగేష్ యాదవ్, బోడ శ్రీను, కన్నెబోయిన వెంకన్న, బెల్లి పర్వతాలు, శేఖర్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# మంత్రి కార్యాలయంలో వైభవంగా ఉగాది వేడుకలు

**తిరుమలగిరి/ సూర్యాపేట ప్రభాతవార్త** ఫోటో టిఎంజి 03 మంత్రిని ఆశీర్వదిస్తున్న వేద పండితులు 04 శుభాకాంక్షలు తెలుపుతున్న కలెక్టర్, అదనపు కలెక్టర్ 05 శుభాకాంక్షలు తెలిపిన ఎస్పీసూర్యాపేట శాసన సభ్యులు, రాష్ట్ర విద్యుత్ శాఖ మంత్రి గుంటకండ్ల జగదీశ్వర్‌రెడ్డి క్యాంపు కార్యాలయంలో ఉగాది వేడుకలు వైభవంగా జరిగాయి. వేద పండితులు మంత్రి జగదీశ్వర్‌రెడ్డికి వేద ఆశీర్వచనం అందజేశారు. శోభకృత్ నామ సంవత్సరం ఉగాది రోజున తెలుగు తనం ఉట్టిపడేలా వస్త్రాలు ధరించిన మంత్రి క్యాంపు కార్యాలయంలో కలియ తిరుగుతూ బిఆర్ఎస్ నేతలకు ఉగాది శుభాకాంక్షలు తెలిపారు. వేద పండితులు పంచాంగ శ్రవణాన్ని వినిపించి మకర రాశికి చెందిన మంత్రికి అంతా జయమే కలుగుతుందని ముచ్చటగా మూడోసారి గెలవడం ఖాయమన్నారు. అనంతరం మంత్రి స్వయంగా ఉగాది పచ్చడ తయారు చేసి జిల్లా కలెక్టర్ వెంకట్రావ్, జిల్లా ఎస్పీ రాజేంద్రప్రసాద్, అధికారులకు అందజేశారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ శోభకృత్ నామ సంవత్సరంలో అందరికి శుభం కలగాలని దేవున్ని ప్రార్థిస్తున్నానని అన్నారు. ఎన్నో అపోహలు అనుమానాల మధ్య పోరాటంతో తెలంగాణను సాధించుకున్నామన్నారు.



తెలంగాణ జాతి అంటే ఒకటేనని ఇందులో ప్రతి ఒకరు సంతోషంగా ఉండాలన్నారు. నూతన తెలుగు సంవత్సరం సందర్భంగా పోలీసు, రెవెన్యూ, పంచాయితీ, వైద్య శాఖలకు చెందిన అధికారులు, బిఆర్ఎస్ కార్యకర్తలు, అభిమానులు మంత్రిని కలిసి శుభాకాంక్షలు తెలిపారు.

జనగామ వార్త

# సీతారామ కళ్యాణోత్సవ ప్రారంభం సందర్భంగా ధ్వజారోహణం

*జనగామ టౌన్, మార్చి22 (ప్రభాతవార్త) :* జనగామ జిల్లాకేంద్రంలోని పాతబీటు బజారులో ప్రతీ సంవత్సరం నిర్వహించే శ్రీసీతారాముల కళ్యాణోత్సవం సందర్భంగా ఈ యేడు 70వ సీతారామ కళ్యాణ మహోత్సవం ప్రారంభం సందర్భంగా ఉగాది పర్వదినాన్ని పురస్కరించుకుని బుధవారం ధ్వజారోహణ కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. ఈసందర్భంగా వేదపండితుల అప్పయ్యశాస్త్రీ, కృష్ణమాచార్య సిద్ధాంతి మంత్రోచ్ఛరణల మధ్య ఈ కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ ధ్వజారోహణ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా మున్సిపల్ చైర్‌పర్సన్ పోకల జమున, చాంబర్ ఆఫ్ కామర్స్ అధ్యక్షులు పోకల లింగయ్యలు హాజరై కార్యక్రమాన్ని నిర్వహించారు. అదేవిధంగా ఉదయమే సీతారామ లక్ష్మణ, ఆంజనేయస్వామి విగ్రహాలను మంటపంలోనికి ప్రవేశించగా విఘ్నేశ్వరపూజ, అఖండ



దీపారాధన కళశారాధన, హోమ ప్రతిష్టాపన కార్యక్రమాలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో కౌన్సిలర్ మహంకాళి హరిశ్చంద్రగుప్తా, చాంబర్ ఆఫ్‌కామర్స్ గౌరవ అధ్యక్షులు పజ్జూరి గోపయ్య, జనగామ జిల్లా రైస్ మిల్లర్ అధ్యక్షులు పజ్జూరి జయహరి, పట్టణ ఆర్యవైశ్యసంఘం అధ్యక్షులు అరుగుల శ్రీనివాస్, ఐవీఎఫ్ అధ్యక్షులు బిజ్జాల నవీన్, అవోపా అధ్యక్షులు గంగిశెట్టి ప్రమోద్, కమిటీ చైర్మన్ పోకల వేణు, నందకిషోర్ బజాజ్, ద్వారకదాస్ బజాజ్, సోమ హనుమంతరావు, బచ్చు రమేష్, రామిని రాజేశ్వర్, శ్రీనివాస్, పజ్జూరి లక్ష్మీనర్సయ్య తదితరులు పాల్గొన్నారు.

## మృతుడి కుటుంబానికి ఆర్థికసాయం

*రఘునాథపల్లి, మార్చి22 (ప్రభాతవార్త) :*



మండలంలోని పొట్టిగుబ్బడి తండాకు చెందిన గుగులోతు రమేష్ గత కొంతకాలంగా అనారోగ్యంతో బాధపడుతూ మృతిచెందగా మృతుడి కుటుంబాన్ని గ్రామపంచాయతీ పరిధిలోని యూత్ సభ్యులు, గ్రామ పెద్దలు సందర్శించి పరామర్శించారు. ఈసందర్భంగా వారి కుటుంబ సభ్యులకు రూ.35వేలు ఆర్థికసాయం అందచేశారు. ఈ కార్యక్రమంలో గ్రామసర్పంచ్ బానోతు జేతిరామ్, ఉపసర్పంచ్ గుగులోతు మోతిలాల్, అంగోతు రమేష్, అంగోత్ మోతీలాల్, హుస్సేన్, గణేష్, తిరుపతి గాంధీ, భద్రు మహేష్, నరేష్ తదితరులు పాల్గొన్నారు.

## చెరువులోపడి వ్యక్తి మృతి

*జఫర్‌గఢ్, మార్చి22 (ప్రభాతవార్త) :*



మండలంలోని కూనూరు గ్రామంలోనిపెద్దచెరువులో పడి ప్రమాదవశాత్తు ఒక వ్యక్తి మృతిచెందినట్లు జఫర్‌గఢ్ పోలీసులు తెలిపారు. పోలీసులు తెలిపిన వివరాల మేరకు... కూనూరు గ్రామానికి చెందిన షేక్ ఖాదర్‌అలీ (48) దినసరి కూలీగా పనిచేస్తుంటాడని, బుధవారం ఉదయం చెరువు వద్దకు వెళ్లగా ప్రమాదవశాత్తు కాలుజారి అందులో పడిపోవడం జరిగిందని తెలిపారు. చెరువులో శవం తేలి ఉండడాన్ని గ్రామస్తులుచూసి పోలీసులకు సమాచారంఅందించగా వారు వచ్చి గ్రామపంచాయతీ సిబ్బందితో మృతదేహాన్ని బయటకు తీశారు. కాగా, మృతుడికి ఇంకా వివాహం కాలేదని, కూలీ పనిచేసుకుంటూ ఒక్కడే ఉంటున్నాడని, కొంతకాలంగా ఖాదర్‌అలీ మనస్తాపంగా ఉన్నట్లు మృతుడి స్నేహితులు తెలిపారు. మృతుడు ఆత్మహత్య చేసుకున్నాడా, ప్రమాదవశాత్తు చెరువులోపడి మృతిచెందాడా తెలియాల్సి ఉందని, బంధువుల ఫిర్యాదు మేరకు కేసునమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్ఐ మాధవ్‌గౌడ్ తెలిపారు.

## ఘనంగా ఉగాది పండుగ వేడుకలు

*జఫర్‌గఢ్, మార్చి22 (ప్రభాతవార్త) :* తెలుగు సంవత్సరాది ఉగాది పండుగ పర్వదినాన్ని పురస్కరించుకుని మండలంలోని పలు ఆలయాల్లో వేదపండితుల ఆధ్వర్యంలో పంచాంగ శ్రవణాన్ని పఠించారు. ఈ సందర్భంగా మండలకేంద్రంలోని వడ్డెగూడెంలోని బొడ్రాయి వద్ద అర్చకులు ప్రకాశ శర్మ ఆధ్వర్యంలో ప్రజలకు పంచాంగ శ్రవణాన్ని వినిపించారు. ఈసందర్భంగా శుభకృత నామ సంవత్సరంలో ప్రజలు సుఖసంతోషాలతో పాటు పాడిపంటలతో సమృద్ధిగా పండుతాయని తెలిపారు. ఆయా గ్రామాల్లో నిర్వహించిన పంచాంగ శ్రవణాల్లో సర్పంచ్‌లు, ఎంపీటీసీలు, ప్రజలు వివిధ పార్టీల నాయకులు పాల్గొన్నారు.



## పెంబర్తి బర్త్‌డే ట్రీ ఫౌండేషన్ ఆధ్వర్యంలో పుట్టినరోజు వేడుకలు

*జనగామ రూరల్, మార్చి22 (ప్రభాతవార్త) :*



జనగామ మండలం పెంబర్తి గ్రామంలో పెంబర్తి బర్త్‌డే ట్రీ ఫౌండేషన్ ఆధ్వర్యంలో ఎండి.మునీర్ పుట్టిన రోజు సందర్భంగా మసీదు ఆవరణలో మొక్కలు నాటి ఘనంగా పుట్టినరోజు వేడుకలు నిర్వహించారు. ఈసందర్భంగా మునీర్‌ను ఫౌండేషన్ అధ్యక్షుడు గుండారాజు, సభ్యులు శాలువాతో సన్మానించి మొక్కను బహుమతిగా అందచేశారు. ఈ కార్యక్రమంలో ఎంపీటీసీ రవి, మేకల బిక్షపతి, బండ ఐలుమల్లయ్య, బస్వరాజు బాలనర్సయ్య, పెంబరినత జామియా మసీద్ కమిటీ అధ్యక్షుడు ఎండి.జహీర్, కోశాధికారి ఎండి.రజాక్, పోలోజు చంద్రకాంత్, ఎండి.ఖలీల్, బైరిశ్రీను, కాంగ్రెస్ యువనాయకులు బస్వరాజు మల్లేశ్, ప్రవీణ్,బండ ఉమేష్, మంగనాగరాజు, కంతిరి కరుణాకర్, నిడిగొండ బాను, నిర్మాల సాయికుమార్, బాలగాని ఆదిత్య, జిమ్మి శ్రీను, మేకల అరవింద్, చిర్ర మహేష్ తదితరులు పాల్గొన్నారు.

## ఆలయాల్లో పంచాంగ శ్రవణం

*పాలకుర్తి, మార్చి22 (ప్రభాతవార్త) :*



తెలుగు సంవత్సరాది ఉగాది పండుగ పర్వదినాన్ని పురస్కరించుకుని మండలంలోని పలు ఆలయాల్లో వేదపండితుల ఆధ్వర్యంలో పంచాంగ శ్రవణం చేశారు. బుధవారం మండలకేంద్రంలోని పంచగుళ్లలో అర్చకులు గంగు రఘుశర్మ ఆధ్వర్యంలో ప్రజలకు పంచాంగ శ్రవణాన్ని వినిపించారు. ఈసందర్భంగా శోభకృత్‌నామ సంవత్సరంలో ప్రజలు సుఖసంతోషాలతో పాటు పాడిపంటలు సమృద్ధిగా పండుతాయని చెప్పారు. ఆయా గ్రామాల్లో నిర్వహించిన పంచాంగ శ్రవణాల్లో ఆయా గ్రామాల సర్పంచ్‌లు, ఎంపీటీసీలు ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

## వాచర్లకు నూతన వస్త్రాలు పంపిణీచేసిన జడ్పీటీసీ

*జఫర్‌గఢ్, మార్చి22 (ప్రభాతవార్త) :* జఫర్‌గఢ్ మండలంలోని తిమ్మంపేట గ్రామంలో ఎనిమిది మంది వాచర్లకు వారు చేస్తున్న సేవలను గుర్తించి నూతన వస్త్రాలు అందచేసినట్లు జఫర్‌గఢ్ మండల జడ్పీటీసీ బేబి శ్రీనివాస్ తెలిపారు. ఈసందర్భంగా జడ్పీటీసీ బేబి శ్రీనివాస్ మాట్లాడుతూ గ్రామంలో ఇంకా మొక్కలు ఎక్కువగా నాటాలని, వాటిని నిరంతరం పర్యవేక్షిస్తూ వాటికి నీటిని అందచేస్తు కాపాడాలని, మొక్కలు రేపటి తరాలకు ఎన్నో విధాలుగా ఉపయోగపడుతాయని తెలిపారు. మంచి ఆక్సిజన్, మంచి వాతావరణం కావాలంటే ప్రతీ ఒక్కరు మొక్కలు నాటాలని సూచించారు.

## ఘనంగా ఉగాది నూతన సంవత్సర వేడుకలు

### -ఆలయాల్లో పంచాంగం శ్రవణం

*జనగామ టౌన్, మార్చి22 (ప్రభాతవార్త) :*



జనగామ జిల్లాకేంద్రంలో ఉగాది పర్వదినాన్ని పురస్కరించుకుని బుధవారం ప్రతీ ఇంటా మామిడితోరణాలు, ప్రత్యేకపూలతో అలంకరించి తెలుగు నూతన సంవత్సర వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈసందర్భంగా ప్రధాన దేవాలయాల్లో ప్రత్యేకపూజలు నిర్వహించిన అనంతరం పంచాంగ శ్రవణం చేశారు. ఈసందర్భంగా జనగామ పట్టణంలోని శ్రీరామలింగేశ్వర స్వామి దేవస్థానంలో శ్రీబ్రహ్మశ్రీ అప్పయ్యశాస్త్రీ పంచాంగ శ్రవణం చేశారు. ఈ శోభకృత్‌నామ సంవత్సరంలో ప్రజలు సుఖసంతోషాలతో పాటు పాడిపంటలు సమృద్ధిగా పండుతాయని తెలిపారు. పంచాంగ శ్రవణ కార్యక్రమంలో శ్రీరామలింగేశ్వరస్వామి దేవస్థానం చైర్మన్ రామిని రాజేశ్వర్, ఉపాధ్యక్షులు మహంకాళి హరిశ్చంద్రగుప్తా, అయితా శ్రీనివాస్, పుల్లూరి శ్రీనివాస్, బెలిదె శ్రీధర్‌గుప్తా, యామసాని శ్రీనివాస్, నాగబండి రవీందర్, అల్లాడి ప్రభాకర్, కాసం సురేష్, బుద్ద రమేష్, మారం శ్రీనివాస్, టి.బాలాచారి, సముద్రాల హనుమంతరావు, కందుకూరి నాగరాజు, లగిశెట్టి వీరలింగం తదితరులు పాల్గొన్నారు. అదేవిధంగా మండలంలోని గ్రామాల్లో నిర్వహించిన పంచాంగ శ్రవణాల్లో ఆయా గ్రామాల సర్పంచ్‌లు, ఎంపీటీసీలు ప్రజలు తదితరులు పాల్గొన్నారు. ఈసందర్భంగా భక్తులు అధికసంఖ్యలో హాజరయ్యారు.

## వల్మిడిలో శ్రీసీతారామచంద్రస్వామి దేవాలయ పనులను పరిశీలించిన మంత్రి

*పాలకుర్తి, మార్చి22 (ప్రభాతవార్త) :*



మండలంలోని వల్మిడిలోని శ్రీ సీతారామ చంద్రస్వామి ఆలయంలో జరుగుతున్న అభివృద్ధి పనులను రాష్ట్ర పంచాయతీరాజ్ శాఖమంత్రి ఎర్రబెల్లి దయాకర్‌రావు బుధవారం పరిశీలించారు. ఈనెల 30న వాల్మీకి మహర్షి నడయాడిన నేల అయిన వల్మిడి గ్రామంలో శ్రీరామనవమి సందర్భంగా నిర్వహించే శ్రీ సీతారామచంద్రస్వామి కళ్యాణంకు సంబంధించిన ఏర్పాట్లు టూరిజం కారిడార్ అభివృద్ధిలో భాగంగా ఆలయ నిర్మాణం పనులను పరిశీలించి తగు సూచనలు చేశారు. ఈసందర్భంగా మంత్రి మాట్లాడుతూ శ్రీరామనవమి వరకు పనులన్నీ పూరినత చేయాలని ఆదేశించారు. ఈ కార్యక్రమంలో సంబంధిత శాఖల అధికారులు, ప్రజాప్రతినిధులు పాల్గొన్నారు.

# ఉగాది కవి సమ్మేళనంతో క్రిష్ణవేణి టాలెంట్ స్కూల్స్



**ప్రభాతవార్త- పోచమ్మమైదాన్:** గ్రేటర్ వరంగల్ మహానగరం 22వ డివిజన్ దేశాయిపేట రోడ్డు లోని క్రిష్ణవేణి టాలెంట్ స్కూల్స్ దేశాయిపేట బ్రాంచి వారి ఆధ్వర్యంలో పోతన ఆడిటోరియంలో శ్రీశోభకృత్ నామ సంవత్సర ఉగాది పండుగ పురస్కరించుకొని కవి సమ్మేళన కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిలుగా డీఎప్పి వేణుగోపాల్‌రెడ్డి కళామతల్లి ముద్దుబిడ్డ వరంగల్ ట్రాఫిక్ ఎస్ఐ రావేళ్ల రామారావు, కృష్ణవేణి టాలెంట్ స్కూల్స్ వైస్ చైర్మన్ శ్రీనివాస్ ప్రెసిడెంట్ జైపాల్‌రెడ్డి జడ్ఐ జహంగీర్ ఏవో సురేందర్, నరోత్తమ్‌రెడ్డి, ప్రిన్సిపాల్ కళ్యాణ రామ్, బైరి సత్యనారాయణ లు పాల్గొని జ్యోతి ప్రజ్వలన చేసి కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఇందులో భాగంగా విద్యార్థినీ విద్యార్థులు సాంప్రదాయం ఉట్టిపడేలా ఉగాది పండుగపై చక్కటి కవితలను, శీర్షికలను కవులకు దీటుగా చక్కగా వర్ణియించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రజలకు విద్యార్థినినీ విద్యార్థుల తల్లి దండ్రులకు ఉగాది శుభాకాంక్షలు తెలిపారు. విద్యార్థులు ఎప్పుడు ఎలాంటి మానసిక ఒత్తిళ్లకు లోను కాకుండా కష్టాన్ని ఇష్టంగా మలుచుకొని చదువుకోవాలని అలాగే మన సంస్కృతి సాంప్రదయాలను గౌరవిస్తూ భవిష్యత్తులో పై చదువుల్లో విద్యార్థులు ఉన్నత శిఖరాలను అధిరోహించాలని వారు ఆకాంక్షించారు. ఈ వేడుకల్లో చక్కటి ప్రతిభను కనబర్చిని విద్యా ర్థులకు పాఠశాల యాజమాన్యం మెమెంటోలు బహుమతులు అందించారు. ఇందులో భాగంగా వైస్‌చైర్మన్ విచ్చేసిన అతిథులకు గౌరవ ప్రథంగా శాలువాతో ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయిని ఉపాధ్యాయులు, తల్లిదండ్రులకు ఉగాది పచ్చడి పిండి వంటలను అందజేశారు.

# స్వచ్ఛత ఉన్నప్పుడే సంరక్షణ సులభం అవుతుంది

**పరిశుభ్రమైన నీరు పారిశుద్ధమైన వాతావరణం ఉండాలి**

**మన దేహంలోనే కాదు మన ధాత్రిపైన మూడోశాతం నీరు**

**ఎన్ఎస్ఎస్ ప్రోగ్రాం ఆఫీసర్ కొడిమాల శ్రీనివాసరావు**




**వరంగల్ ప్రభాతవార్త మార్చి 22:** స్వచ్ఛమైన నీరు పవిత్రమైన గాలి పారిశుద్ధమైన వాతావరణం కల్పించుకున్నప్పుడే మానవాలి జీవన విధానం సులభతరం అవుతుందని ఎవివి కళాశాల ఎన్ఎస్ఎస్ ప్రోగ్రాం ఆఫీసర్ కొడిమాల శ్రీనివాసరావు అన్నారు. మార్చి 31 ప్రపంచ నీటి దినోత్సవం సంధర్భంగా బుధవారం కళాశాల ఎన్ఎస్ఎస్ వాలంటరీ విధ్యార్థులతో పరిశుభ్రమైన నీటిపై అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ సంధర్భంగా విధ్యార్థులను ఉద్దేసించి మాట్లాడుతూ మన చుట్టూ ధరణిపై మూడొంతుల నీటి శాతం ఉందని కానీ మనం త్రాగడానికి మాత్రం అందులో మూడో శాతం పలురకాలుగా వాడడానికి ఉపయోగ పడుతుందని అన్నారు. మన మానవ శరీ రంలో కూడా ఇంచుమించు మూడో శాతం నీరే ఉంటుందని మనం తీసుకునే నీటిలో కలుషితం లేకుండా చూసుకోవాలని అన్నారు. భావితరాలకు మంచి నీటిని అందివ్వాలంటే నీటిని పొదుపుతో పాటు నీటిని పరిశుభ్రంగా ఉంచుకోవడం చాలా అవసరమని అన్నారు. మన చుట్టూ వాతా వరణం పారిశుద్ధంగా ఉండేలా చూపుకోవడం చాలా ముఖ్యమైన అంశం అని అందుకు ప్రతి ఒక్కరూ కృషి చేయాలని అన్నారు. విధ్యార్థులు తమ తమ ఇండ్లల్లో ఇంటి చుట్టు పక్క కాలనీల్లోని ప్రజలను నీటి పరిశుభ్రతపై నీటి పొదుపు పై అవగాహన కల్పించడం మన కనీస భాధ్యతగా స్వీకరించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో సీనియర్ వాలంటరీలు విష్ణు, ఇమ్రాన్, జగదీష్, ఎండి.సమీర్, ప్రమోధ్, దీపక్, ఉత్తేజ్, తదితరులు పాల్గొన్నారు.

# బిఆర్ఎస్ ప్రభుత్వం నిరుద్యోగుల భవిష్యత్తుతో ఆడుకుంటుంది

**టిఎస్‌పిఎస్సీ లీకేజిపై సిట్టింగ్ జడ్జితో విచారణ చేయించాలి**

**తెరవెనుక అసలు పెద్దమనుషులను కఠినంగా శిక్షించాలి**

**తెలంగాణ టిడిపి రాష్ట్ర కార్యదర్శి చిలువేరు రవిందర్**



**వరంగల్ ప్రభాతవార్త మార్చి 22:** తెలంగాణ రాష్ట్రం సబ్బండ వర్గాలు ప్రజల పోరాటంతో 12వందల మంది ఆత్మబలిదానాలతో వచ్చిందని ఒక్క కెటిఆర్ కుటుంబమే పోరాటం చేయలేదని తెలంగాణ టిడిపి రాష్ట్ర కార్యదర్శి చిలువేరు రవిందర్ అన్నారు. ఏం చేసినా నడుస్తుందనే అహంకారపు ధోరణీతో రాష్ట్రంలో కెటిఆర్ కెసిఆర్‌ల పాలన చేస్తున్నారని టిఎస్‌పిఎస్సీ లీకేజితో నిరుధ్యోగుల జీవాతాలను వదిలి లిక్కర్ స్కాంలో ఇరుక్కున్న తన సోదరిని కాపాడోడానికి హస్తినకు వెల్లడం సిగ్గు చేటని అన్నారు. పేపర్ లీకేజిపై సంభందిత రాష్ట్ర మంత్రి వివరణ ఇవ్వాల్పింది పోయి ఏ సంభందం లేని కెటిఆర్ వివరణ ఇవ్వడంలో ఆంతర్యమేమిటో విధ్యా ర్థిలోకం ఆలోచించాలని అన్నారు. నిరుధ్యోగుల జీవితాలకంటే లిక్కర్ స్కాంలో ఇరుక్కున్న కల్వకుంట్ల కవిత భవిష్యత్తు ఏం ఎక్కువేం కాదని టిఎస్‌పిఎస్సీ భాగోతం సిట్టింగ్ జడ్జితో విచారణ జరిపించి తెరవెనుక ఉన్న పెద్దలను వెంటనే శిక్షించాలని డిమాండ్ చేశారు. గ్రూప్..1 ప్రశ్నాపత్రాలు భద్రపరిచిన స్ట్రాంగ్ రూంలోకి ఇతరులు వెల్లడం చూస్తుంటే ప్రభుత్వం కనుసన్నల్లోనే లీకైనట్టు తెలుస్తుందని అన్నారు. రిటేర్డ్ ప్రభత్వ అధికారులతో డ్యూటీలు చేయిస్తుంటే నిరుధ్యోగుల పరిస్థితి ఏంటని వారి వయసు కాల పరిమితి మీరుత లేదా అని ప్రభుత్వాన్ని ప్రశ్నించారు. తక్షణమే టిఎస్‌పిఎస్సీ వ్యవహారం ఓ కొలిక్కి తీసుకు రావాలని బంగారు తెలంగాణలో నిరుధ్యోగుల భవిష్యత్తు అంధాకారంగా మారుతోందని రానున్న రోజుల్లో బిఆర్ఎస్ ప్రభుత్వం విధ్యార్థులతోనే కుప్ప కూలుతోందని హెచ్చరించారు.

# మీడియాపై అనిచివేత ధోరణి బిఆర్ఎస్ కుట్రలో భాగమే

**వరంగల్ ప్రభాతవార్త మార్చి 22:** ప్రజలకు ప్రభుత్వాలకు వారధిగా నిస్పక్షిపాతంగా వ్యవహరించే మీడియాపై తెలంగాణ ప్రభుత్వం ధౌర్జన్యంగా అక్రమ కేసులు పెడ్తూ అనిచిత వేతకు పాల్పడడం బిఆర్ఎస్ పార్టీ కుట్రలో భాగమేనని ప్రముఖ సామాజిక వేత్త బిజెపి రాష్ట్ర నాయకులు డా.వల్లాల వెంకటరమణ అన్నారు. ఈ సంధర్భంగా ఆయన మాట్లాడుతూ నిజాలను నిర్భయంగా రాసే పత్రికలపై మీడియాపై రాష్ట్ర ప్రభుత్వం అణిచివేత ధోరణి మంచిది కాదని అన్నారు. అధికార పార్టీ అక్రమ పాలనపై నిస్పక్షపాతంగా వార్తలు రాసే పాత్రికేయులపై బెదిరింపులకు పాల్పడడం దొంగ కేసులు పెట్టించడం సిగ్గు చేటన్నారు. తెలంగాణ ఉధ్యమంలో చేయూతను ఇచ్చిన మీడియా అప్పుడు బెల్లంగా మారింది ఇప్పుడు అల్లంగా మారడం కెసిఆర్ కెటిఆర్‌ల నియంత పాలనకు నిధర్శనం అని అన్నారు. మీడియాతో పెట్టుకున్న అధికారులు ప్రభుత్వాలు ఎప్పుడూ బాగు పడ్డట్లు చరిత్రలో లేదని వినాశకాలు మొదలైనప్పుడే ఇలాంటి చర్యలకు పాల్పడుతారని అన్నారు. తెలంగాణ ప్రజలు మేధావులు కవులు కళాకారులు ఉధ్యోగులు నిరుధ్యోగులు యువతి యవకులు సబ్బండ వర్గాలు గమనిస్తున్నారని బిఆర్ఎస్‌కు తెలంగాణలో పాడే కట్టే రోజులు దగ్గర పడ్డాయని హెచ్చరించారు.




## గట్టుమల్లన్న ఆలయంలో ఉగాధి ఆస్థానం



**వేలేరు ప్రభాతవార్త మార్చి 22:** ఉమ్మడి వరంగల్ జిల్లాలోని ప్రముఖ శైవ క్షేత్రమైన శ్రీ గట్టుమల్లి ఖార్జున ఆలయంలో ఉగాధి పర్వదినం పురస్కరించుకుని పంచాంగ శ్రవణం ప్రత్యేక పూజలు నిర్వహించినట్లు ఆలయ ఈవో అద్దంకి నాగేశ్వర్ రావు తెలిపారు. అనంతరం శోభాకృత నామ సంవత్సరం వివిధ రాశుల వారికి పంచాంగాన్ని ఆలయ ప్రదాన అర్చకులు వినయ్ శర్మ భక్తులకు వివిరించారు. నూతన సంవత్సరం సంధర్భంగా మండల జిల్లా రాష్ట్ర ప్రజలు పాడిపంటలు సస్యశ్యామలం కావాలని స్వామివారిని వేడుకున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో జడ్పిటిసి చాడ సరిత రెడ్డి, స్థానిక సర్పంచ్ గోదెల రాజిరెడ్డి, ఎంపిటిసి వెంకటేశ్వర్లు, ఉపసర్పంచ్ సురేశ్, ఉత్సవ కమిటి చైర్మన్ పెరబోయిన రవి, డైరెక్టర్లు ఒగ్గు పూజారులు అర్యకులు మహేశ్ శర్మ భక్తులు తదితరులు పాల్గొన్నారు.

## వేలేరు మండల నూతన ఎస్సైగా డి.హరిత




**వేలేరు ప్రభాతవార్త మార్చి 22:** వేలేరు మండల పోలీస్ స్టేషన్‌లో నూతన ఎస్సైగా డి.హరిత బుధవారం భాధ్యతలు చేపట్టారు. గతంలో ఎస్సైగా విదులు నిర్వహించిన నవీణ్‌కుమార్ వరంగల్ మట్టెవాడ పోలీస్ స్టేషన్‌కు బదిలీపై వెళ్లారు. కాగా వరంగల్ అర్బన్ మహిళా పోలీస్ స్టేషన్‌లో ఎస్సైగా విధులు నిర్వహించిన డి.హరిత వేలేరు పోలీస్ స్గేషన్‌కు వచ్చారు. ఈ సంధర్భంగా ఆమెకు స్టేషన్ సిబ్బంది గ్రామ నాయకులు పెద్దలు శుభాకాంక్షలు తెలియ జేశారు. ఈ సంధర్భంగా ఎస్సై మాట్లాడుతూ శాంతి భద్రతలకు ఎలాంటి విగాతం కలిగించినా చట్టపరమైన చర్యలు తప్పవని పోలీసులు ఎప్పుడూ ప్రజాశ్రేయస్సే కోరుకుంటారని తెలిపారు.

## అక్రమంగా తరలిస్తున్న ఇసుక ట్రాక్టర్లు పట్టివేత



**భీమదేవరపల్లి ప్రభాతవార్త మార్చి 22:** మండల కేంద్రంలో అక్రమంగా తరలిస్తున్న ఇసుక ట్రాక్టర్లను వంగర ఎస్సై నీలోజు వెంకటేశ్వర్లు అదుపులోకి తీసుకుని కేసు నమోదు చేసినట్లు తెలిపారు. ఈ సంధర్భంగా ఎస్సై మాట్లాడుతూ మండలంలోని వంగర గ్రామానికి చెందిన ఇల్లందుల కుమారస్వామి, డప్పు రవిలు తమ ట్రాక్టర్లను అక్రమ ఇసుక రవాణకు వాడుతున్నారని ఇసుక తరలిస్తున్న తరుణంలో పట్టుకుని విచారించి సంబందిత కేసులు నమోదు చేశామని అన్నారు. వాహన దారులు సరైన ధృవ పత్రాలతో పాటు నిభందనలకు లోబడి వ్యాపారాలు కొనసాగించు కోవాలని చట్టపరిధిని ఎవ్వరూ అతిక్రమించినా కఠిన చర్యలు తప్పవని హెచ్చరించారు.

# ముత్తారం మండలంలో ఉగాది పర్వదిన వేడుకలు

**- ఆలయాల్లో పంచాంగ శ్రవణం వినిపించిన అయ్యగార్లు**



ముత్తారం, ప్రభాతవార్త.
ముత్తారం మండలంలో అన్ని గ్రామాల్లో శుభకృత్ నామ సంవత్సర ఉగాది పర్వదిన వేడుకలను బుధవారం ఘనంగా నిర్వహించారు. మండలంలోని పలు ఆలయాల్లో అయ్యగార్లు పంచాంగ శ్రవణం వినిపించారు. మాజీ ఎంపిపి, రైతు బంధు మండల కన్వీనర్ అత్తె చంద్రమౌళి ఆధ్వర్యంలో లక్కారం గ్రామంలో గల శ్రీ కోదండ రామాలయంలో అయ్యగారు శ్రీనివాస చార్యులు పంచాంగ శ్రవణం వినిపించారు. ఆయా గ్రామాల్లో ఉగాది పచ్చడి, బచ్చాలు పంపిణీ చేసుకుంటూ పండుగ శుభాకాంక్షలు తెలియజేశారు. తెల్లవారుజామున రైతులు తమ పని మూట్లకు పూజలు నిర్వహించి ఎద్దులతో, ట్రాక్టర్లతో సాగుబాట కార్యక్రమాన్ని నిర్వహించారు. అలాగే ఖమ్మంపల్లి గ్రామంలో వేదపండితులు దూలం రమేష్ సిద్ధాంతి ఆధ్వర్యంలో పంచాంగ శ్రవణాన్ని వినిపించారు. ఈ ఏడాది పంటలు సమృద్ధిగా పండాలని ప్రజలు పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా గ్రామాల ప్రజలు వారి వారి పేర్లపై పంచాంగాన్ని చెప్పించుకున్నారు.

## ప్రజా సమస్యలపై "చిన్న చూపు" సమావేశాలకు డుమ్మా కొడుతున్న అధికారులు



ఇబ్రహీంపట్నం - ప్రభాతవార్త :
మండల పరిషత్ సర్వసభ్య సమావేశంపై ప్రజాప్రతినిధులు, ఉన్నతాధికారులు చిన్న చూపు చూస్తున్నారు అంటే అవును అని చెప్పవచ్చు. ఇందుకు ఉదాహరణ...మూడు నెలలకు ఒకసారి నిర్వహించే సర్వసభ్య సమావేశాలకు కొద్ది మంది మాత్రమే ప్రజాప్రతినిధులు, కిందిస్థాయి అధికారులు హాజరు కావడమే ఇందుకు నిదర్శనము. మండలంలో 17 మంది సర్పంచ్‌లు ఉండగా ఇందులో 10 మంది మహిళా సర్పంచ్‌లు, ఏడుగురు పురుషులు ప్రాతినిథ్యం వహిస్తున్నారు. పదిమంది మహిళా సర్పంచ్‌లు ఉండగా కనీసం ఇద్దరు కూడా సమావేశాలకు హాజరు కాకపోవడం గమనార్హం. మండల కేంద్రానికి చెందిన సర్పంచ్ తప్ప మరే ఇతర మహిళా సర్పంచ్‌లు హాజరు కాకపోవడం ప్రజా సమస్యలపై అధికారులకు ఫిర్యాదు చేయకపోవడం వెనుక వారి చిత్తశుద్ధి అర్థమవుతుంది. అలాగే ఏడుగురు ప్రజాప్రతినిధులు ఉండగా ముగ్గురు, నలుగురు మాత్రమే హాజరవుతున్నారు. మండలంలో 12 మంది ఎంపిటిసిలు ఉండగా 8 మంది మహిళ ఎంపిటిసిలు, 4 పురుషులు ఉన్నారు. సర్వసభ్య సమావేశాలకు కనీసం నలుగురు ఎంపిటిసిలు కూడా హాజరు కాకపోవడం ప్రజా సమస్యలపై చిన్న చూపు చూస్తున్నారు అనే వాదనలు మండలంలో బలంగా వినిపిస్తున్నాయి. అలాగే మండలంలోని ప్రతి శాఖ నుంచి మండల స్థాయి ఉన్నత అధికారి పాల్గొని ప్రజా సమస్యలపై స్పందించి జవాబుదారీగా వ్యవహరించాలి, కానీ ప్రతి శాఖ నుంచి కిందిస్థాయి సిబ్బందిని సమావేశాలకు పంపించడంపై ఉన్నతాధికారులకు ప్రజా సమస్యలపై ఉన్న చిత్తశుద్ధి ఏ పాటిదో అర్థమవుతుంది. గత మూడు నాలుగు సర్వసభ్య సమావేశాలకు ప్రజాప్రతినిధులు, అధికారులు పూర్తిస్థాయిలో హాజరుకాక ప్రజా సమస్యలు తెలిపేవారు లేక పోవడంతో తూతూ మంత్రంగా సర్వసభ్య సమావేశాలు నిర్వహించారు. ఈనెల 25న నిర్వహించే సర్వసభ్య సమావేశాల్లో ఉన్నతాధికారులు, ప్రజాప్రతినిధులు పాల్గొని ప్రజా సమస్యలపై చర్చిస్తారా లేక గతంలో లాగే తూతు మంత్రంగా నిర్వహిస్తారా అని మండలంలో చర్చించుకుంటున్నారు.

# మడలేశ్వర స్వామి ఆలయానికి మైక్ సెట్ అందజేత



పెద్దపల్లి, ప్రభాతవార్త.
పెద్దపల్లి పట్టణంలోని శ్రీ మడలేశ్వర స్వామి ఆలయానికి బుధవారం సుల్తాన్పూర్ గ్రామానికి చెందిన తూర్తి సతీష్ 15వేల రూపాయల విలువ గల మైక్ సెట్‌ను అందజేశారు. రజక సంఘం అధ్యక్షులు బొడ్డుపల్లి శ్రీనివాస్ మాట్లాడుతూ శ్రీ మడేలేశ్వర స్వామి భగవంతుని శుభ ఆశీస్సులు తూర్తి సతీష్‌కు కలగాలని, రజక సంఘం అభివృద్ధికి కృషి చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో బొడ్డుపల్లి వెంకటేశం, బొడ్డుపల్లి అశోక్, దొడ్డుపల్లి జగదీష్, ముత్యానూరి మల్లికార్జున్, సాదరాజు శంకర్, బొడ్డుపల్లి క్రిష్ణ, గుడికందుల శ్రీనివాస్, బొడ్డుపల్లి మొండయ్య, చిట్టి శ్రీనివాస్, ఎలబోతారం మొగిలి, ముక్కర లక్ష్మయ్య, శ్రీనివాస్, రాజేశం, నస్పూర్తి కనకయ్య, బొడ్డుపల్లి లక్ష్మణ్, నర్సయ్య, మహేష్, కె.కనకయ్య తదితరులున్నారు.

## వైభవంగా స్వయంభు శ్రీ లక్ష్మివెంకటేశ్వర స్వామి జాతర ఉత్సవాలు

ఇబ్రహీంపట్నం - ప్రభాతవార్త :



ఉగాది నూతన సంవత్సరం సందర్భంగా మండలంలోని వర్షకొండ గ్రామంలోని అతి పురాతన స్వయంభు శ్రీలక్ష్మి వెంకటేశ్వర స్వామి ఆలయంలో బుధవారం జాతర ఉత్సవాలు వైభవంగా నిర్వహించారు. ఇట్టి జాతర ఉత్సవాల్లో భాగంగా స్వయంభు వెంకటేశ్వర స్వామి ఆలయంలో భక్తులు ప్రత్యేక పూజలు నిర్వహించారు. శ్రీలక్ష్మి వెంకటేశ్వరస్వామి ఆలయం వద్ద దాతల సహాయంతో నిర్మించిన శ్రీ ఆంజనేయస్వామి, గరత్మంతుడు స్వామి విగ్రహాలను సర్పంచ్ దొంతుల శ్యామల తుకారం, ఎంపిటిసి పొనుకంటి వెంకట్, గ్రామాభివృద్ధి కమిటి సభ్యులతో కలిసి ఆవిష్కరించారు. జాతర ఉత్సవాల్లో భాగంగా శ్రీ వెంకటేశ్వరస్వామి వారిని పల్లకిలో ఊరేగించారు. ఈ సందర్భంగా గ్రామస్థులు తమ ఎడ్ల బండ్లతో ట్రాక్టర్లతో ఆలయం చుట్టూ ప్రదిక్షణలు నిర్వహించి ప్రత్యేక మొక్కులు చెల్లించుకున్నారు. జాతరకు వచ్చే భక్తులకు పద్మశాలి సేవా సంఘం సభ్యులు చల్లని మినరల్ వాటర్‌ను భక్తులకు అందించారు. ఈ కార్యక్రమంలో ఉపసర్పంచ్ లక్ష్మణ్, గ్రామాభివృద్ధి కమిటి సభ్యులు దొమకొండ చిన్నరాజన్న, జోగ ధనుంజయ్, ప్రేమ్‌కుమార్, శ్రీనివాస్, చిన్నయ్య, దేవయ్య, రమేష్, బాలకిషన్, బాపు మల్లయ్య, అర్చకులు మధుర అన్వేష్ స్వామి, రామస్వామి, లక్ష్మణ్ స్వామి, విగ్రహ దాతలు, వార్డు సభ్యులు, గ్రామస్థులు పాల్గొన్నారు.

## ఉగాది వేడుకలు

కోరుట్ల రూరల్, ప్రభాతవార్త:
తెలుగు శ్రీ శోభకృత్ నామ సంవత్సర ఉగాది సందర్భంగా మండలంలోని అన్ని గ్రామాలల్లో హనుమన్ దేవాలయలలో పంచాంగ శ్రవణాన్ని గ్రామస్తులకు అర్చకులు వినిపించారు. ఈ కార్యక్రమంలో సర్పంచులు, ఎంపీటీసీలు, ఉపసర్పంచులు, పీఎసీఎస్ చైర్మెన్లు, గ్రామస్తులు పాల్గొన్నారు.

## విగ్రహాల ప్రతిష్ట మూర్తుల శోభయాత్ర

కోరుట్ల రూరల్, ప్రభాతవార్త:
మండలంలోని వెంకటాపూర్ గ్రామంలో నూతనంగా నిర్మించిన శ్రీ సీతారామంజనేయ దేవాలయ విగ్రహ ప్రతిష్టపన వేడుకలు బుధవారం ప్రారంభమయ్యాయి. కాగ విగ్రహాల ప్రతిష్ట మూర్తుల శోభయాత్ర నిర్వహించారు. జెడ్పీచైర్మెన్ దావ వసంత విగ్రహ ప్రతిష్టపనలో పాల్గొని ప్రత్యేక పూజలు చేశారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ తోట నారాయణ, సర్పంచ్ తోట శారదలిగారెడ్డి, ఉపసర్పంచ్ ముస్తాఫా, అలయ కమిటి సభ్యులు భక్తులు పాల్గొన్నారు.

## అంగరంగ వైభవంగా మల్లికార్జున స్వామి పట్నాలు

**- తిలకించిన పెద్దపల్లి ఎమ్మెల్యే దాసరి**



పెద్దపల్లి, ప్రభాతవార్త.
పెద్దపల్లి నియోజక వర్గంలోని గౌరెడ్డి పేట గ్రామంలో ఉగాది పర్వదినాన్ని పురస్కరించుకొని బుధవారం జీలుగుల మల్లికార్జున స్వామి పట్నాలు అంగరంగ వైభవంగా నిర్వహించారు. ఈ పట్నాలకు పెద్దపల్లి ఎమ్మెల్యే దాసరి మనోహర్ రెడ్డి హాజరై తిలకించారు. ఈ సందర భ్ంగా ఎమ్మెల్యే దాసరి మనోహర్ రెడ్డి మాట్లాడుతూ నియోజక వర్గ ప్రజలు సుఖ సంతోషాలతోపాటు, పాడి పంటలతో విరజిల్లాలని స్వామివారిని వేడుకున్నారు. అనంతరం గ్రామ ప్రజలకు ఉగాది పండుగ శుభాకాంక్షలు తెలిపారు. కార్యక్రమంలో పెద్దపల్లి ఎంపిపి బండారి స్రవంతి శ్రీనివాస్ గౌడ్, ఆలయ కమిటీ సభ్యులు, బిఆర్ఎస్ నాయకులు, గ్రామ ప్రజలు, భక్తులు పాల్గొన్నారు.

## 22వ డివిజన్‌లో మహిళా సాధికారత కేంద్రం ప్రారంభం



గోదావరిఖని, ప్రభాతవార్త.
రామగుండం కార్పొరేషన 22వ డివిజన్ ఇందిరా నగర్‌లో విజయమ్మ ఫౌండేషన్ మహిళాసాధికారత కుట్టు మిషన్ శిక్షణ కేంద్రంను కో ఆప్షన్ సభ్యురాలు తస్లిమా భాను బుధవారం ప్రారంభించారు. పేద ముస్లిం మహిళలు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు. కార్యక్రమంలో విజయమ్మ ఫౌండేషన్ కో ఆర్డినేటర్ ఎడెల్లి శ్యాం, సిద్ధు, ట్రైనర్ సుజాత, ముస్లిం మహిళలున్నారు.

## స్వచ్ఛ భారత్ మిషన్‌పై అవగాహన కార్యక్రమాన్ని విజయవంతం చేయండి

**- నేడు మండల పరిషత్ కార్యాలయం సమావేశం, అధికారులు, ప్రజాప్రతినిధులకు అవగాహన**
**- ఎంపిడిఓ కలికోట శ్రీనివాస్**

ముత్తారం, ప్రభాతవార్త.
స్వచ్ఛ భారత్ మిషన్‌పై నేడు ముత్తారం మండల కేంద్రంలో మండల ప్రజా పరిషత్ కార్యాలయంలో గల సమావేశ మందిరంలో అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించనున్నట్లు ఎంపిడిఓ కలికోట శ్రీనివాస్ ఒక ప్రకటనలో తెలిపారు. మండలంలోని అన్ని శాఖల అధికారులు, సర్పంచ్‌లు, ఎంపిటిసిలు, ప్రజాప్రతినిధులకు ఈ అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించనున్నట్లు తెలిపారు. ఉదయం 11గంటలకు ప్రారంభమయ్యే ఈ అవగాహన కార్యక్రమానికి సకాలంలో హాజరు కావాలని ఆయన కోరారు.

## డివిజన్‌లో ఘనంగా ఉగాది పండుగ వేడుకలు



మెట్‌పల్లి అర్బన్ - ప్రభాతవార్త :
మెట్‌పల్లి డివిజన్ కేంద్రంతో పాటు మెట్‌పల్లి, ఇబ్రహీంపట్న, మల్లాపూర్ మండలాల్లో, పలు గ్రామాల్లోని అన్ని ఆలయాల్లో శోభాకృత్ నామ సంవత్సర ఉగాది పండుగను బుధవారం వైభవంగా నిర్వహించారు. ఉదయం వేళల నుంచి ఆలయాల్లో భక్తులు ప్రత్యేక పూజలు నిర్వహించి పురోహితుల సమక్షంలో పంచాంగ శ్రావణంలో పాల్గొన్నారు. పిల్లలు, పెద్దలు అందరూ కొత్త బట్టలు ధరించి ఆలయాలకు వెళ్ళి స్వామి వారి దర్శించుకుని షడ్రుచులతో తయారు చేసిన పచ్చడిని ప్రసాదంగా ఆలయాల్లో స్వీకరించారు. ఆయా సంఘాల ఆధ్వర్యంలో పలు ఆలయాల్లో పురోహితుల సమక్షంలో పంచాంగం పఠణం చేసి జాంజారాలను ధరించి ఆయా ఆలయాల్లో స్వామి వారి ఆశీర్వాదం తీసుకున్నారు. ఆయా కార్యక్రమాల్లో ఆలయాల కమిటి సభ్యులు, ఆయా సంఘాల సభ్యులు, తదితరులు పాల్గొన్నారు.

# మాదిగలంతా యుద్ధానికి సిద్ధం కావాలి

### ఎస్సీ వర్గీకరణపై బీజేపీ నిర్లక్ష్యం వీడాలి
### -ఎమ్మార్పీఎస్ రాష్ట్ర అధికార ప్రతినిధి సతీష్



స్టేషన్‌ఘన్‌పూర్, మార్చి22 ప్రభాతవార్త :
ఎస్సీ రిజర్వేషన్ల వర్గీకరణకు గత 28ఏళ్లుగా మద్దతు తెలిపి దేశంలో అధికారంలోకి వస్తే వందరోజుల్లోనే వర్గీకరణ చేస్తామని హామీ ఇచ్చి తొమ్మిదేళ్లుగా ఇచ్చిన హామీని నెరవేర్చకుండా మాదిగలకు, ఉపకులాలను బీజేపీ పార్టీ దారుణంగా మోసం చేసిందని ఎమ్మార్పీఎస్ రాష్ట్ర అధికార ప్రతినిధి బురి సతీష్ మాదిగ విమర్శించారు. మాదిగల సంగ్రామ యాత్ర 17వ రోజులో భాగంగా బుధవారం స్టేషన్‌ఘన్‌పూర్ పట్టణానికి చేరుకుంది. ఈసందర్భంగా ఎమ్మార్పీఎస్, ఎమ్మెస్పీ నాయకులు యాత్రకు ఘనస్వాగతం పలికారు. ఈ సందర్భంగా సతీష్ మాట్లాడుతూ ప్రజలను నమ్మించడంలో, నమ్మిన ప్రజలను దారుణంగా మోసం చేయడంలో బీజేపీ పార్టీకి నోబెల్ బహుమతి ఇవ్వవచ్చునని ఎద్దేవా చేశారు. ఎస్సీ రిజర్వేషన్ల వర్గీకరణ అమలులో లేకపోవడం వల్ల విద్యారంగంలో, ప్రభుత్వ ఉద్యోగాల్లో మాదిగ జాతి తీవ్రంగా నష్టపోతుందన్నారు. గతంలో మాదిగలను మోసం చేసిన పార్టీలన్నీ కాలగర్భంలో కలిసిపోయాయని బీజేపీకి కూడా అదేగతి పడుతుందని జోష్యం చెప్పారు. తెలంగాణ రాష్ట్రంలో అత్యధిక జనాభా కలిగిన మాదిగలు తిరగబడితే బీజేపీ భూస్థాపితం కావడం ఖాయమన్నారు. బీజేపీ మీద జరగబోయే యుద్ధానికి మాదిగలంతా సిద్ధం కావాలని పిలుపునిచ్చారు. అందులో భాగంగా ఏప్రిల్ 4న జరిగే ఛలో హైదరాబాద్‌కు పెద్దఎత్తున తరలి రావాలని పిలుపునిచ్చారు. కార్యక్రమంలో ఎమ్మార్పీఎస్ పొలిట్ బ్యూరో సభ్యుడు బొడ్డు దయాకర్, ఉమ్మడి వరంగల్ జిల్లా మాజీ అధ్యక్షుడు కొయ్యడ మల్లేశ్, జిల్లా కన్వీనర్ పైసా రాజశేఖర్, కోకన్వీనర్ ఇనుముల అనిల్, ఎమ్మెస్పీ జిల్లా ఇన్‌చార్జి ఇనుముల నర్సయ్య, మండల ఇన్‌చార్జి చాడ ఏలియా, మంద శ్రీను, గాదె శ్రీధర్, గోవిందు, ఇసాక్, సలిమేల నాగరాజు, చింతల స్వామి, కొడపాక ఆదాం పాల్గొన్నారు.




## కల్లుగీత సహకార సంఘం ఆధ్వర్యంలో ఉగాది ఉత్సవం



జనగామ, మార్చి22 ప్రభాతవార్త :
జనగామ పట్టణంలోని తాటివనంలో బుధవారం శ్రీ శోభకృత్ నామ తెలుగు నూతన సంవత్సరాది ఉగాది పర్వదినాన్ని పురస్కరించుకుని ఘనంగా ఉగాది పచ్చడి కార్యక్రమాన్ని కులపెద్దలు పాముకుంట్ల మధుకర్‌గౌడ్, రంగురవి, సారికొల్ల గౌడ్ ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈసందర్భంగా వారు మాట్లాడుతూ తెలుగు నూతన సంవత్సరంలో గౌడ బంధువులందరికి గీతకార్మికులందరికి మంచి జరగాలని శ్రీకంఠమహేశ్వరస్వామి, వనం మైసమ్మ, రేణుక ఎల్లమ్మ తల్లి దీవెనలు ఎల్లవేళలా అందరికి ఉండాలని భక్తితో పూజలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో సొసైటీ అధ్యక్షులు పాముకుంట్ల పెద్దయాదగిరిగౌడ్, కార్యదర్శి దూలం సత్తయ్య, గౌరవ సభ్యులు పాముకుంట్ల కృష్ణమూరినత, రంగు వెంకటయ్య, బూడిద గోపి, ఆలేటి నరేందర్ చీకట్లన వీన్, బూడిద సత్యనారాయణ, పాముకుంట్ల సురేష్, బూడిద రవీందర్, కానుగు బాలనర్సయ్య, బూడిద చంద్రశేఖర్, రంగుశ్రీధర్ తదితరులు పాల్గొన్నారు.

# చిన్న అరుణాచలంలో రుద్రాక్షలతో అలంకరణ

**-అరుణాచలేశ్వర స్వామి వారికి దర్శించుకున్న భక్తులు**

**-శివనాగస్వామిచే పంచాంగ శ్రవణం**

దుమ్ముగూడెం, ప్రభాతవార్త :
దుమ్ముగూడెం మండల పరిధిలోని నర్సాపురం గ్రామంలో ఉన్న ద్వాదశ జ్యోతిర్లింగ, సహస్ర లింగ, స్పటిక లింగక్షేత్రం చిన్నఅరుణాచలంలో ఉగాది పర్వదినాన్ని పురస్కరించుకుని స్వామివారికి రుద్రాక్షలతో లింగాలను అలంకరించి ప్రత్యేక పూజలు నిర్వహించారు. శ్రీశోభకృతనామ సంవత్సరంలో అందరికి శుభములు జరగాలని, సాక్షాత్తు పరమేశ్వరుడి నేత్రం నుండి ఉద్భవించి పరమేశ్వరుడితో సమానమైన రుద్రాక్షను మెడలో వేసుకుని రక్షణ పొందాలని, ఆలయ వ్యవస్థాపకుడు శివనాగస్వామి భక్తులకు తెలిపారు. బుధవారం ఉదయం నాలుగు గంటల నుండి అరుణాచలేశ్వర స్వామి వారికి అభిషేకములు, 12 జ్యోతిర్లింగాలకి, 12 రుద్రాక్ష మండపాలలో అలంకరణ, భక్తులచే 12 రుద్రాక్షలు, 12 జ్యోతిర్లింగాల వద్ద సమర్పించే కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా భక్తులకు ఉచితంగా ఒక రుద్రాక్షను ఆలయ నిర్వాహకులు ప్రసాదంగా ఇచ్చారు. సాయంత్రం ఉగాది పర్వది నాన్ని పురస్కరించుకుని ఆలయ వ్యవస్థాపకుడు శివనాగస్వామిచే పంచాంగ శ్రవణ కార్యక్రమం నిర్వహించారు. అలాగే భక్తులు స్వయంగా జ్యోతిర్లింగాలలో ఒకటైన శ్రీఅన్నపూర్ణ సమేత కాశీవిశ్వనాధుని శివలింగానికి ధాన్యాభిషేకం చేశారు. ఈ కార్యక్రమంలో అధిక సంఖ్యలో భక్తులు పాల్గొని రుద్రాక్షలతో అలంకరించిన స్వామివారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు.







## శ్రీదాసాంజనేయ స్వామి వారి ఆలయ అభివృద్ధికి I కేజీ వెండి విరాళం

భద్రాచలంకల్చరల్, ప్రభాతవార్త :
భద్రాచలం పట్టణం తాతగుడి సెంటర్ నందు గల శ్రీ దాసాంజనేయ స్వామి వారి ఆలయ అభివృద్ధిలో భాగంగా బుధవారం యశోద రాంబాబు లీలావతి దంపతులు, వారి కుటుంబ సభ్యులు స్వామివారి వెండిరుద్రాక్ష మండపము చేయించుటకు 1కేజీ వెండిని విరాళముగా అందజేశారు. ఈ సందర్భంగా ఆలయ కమిటీ వారు వారికి ప్రత్యేక పూజలు నిర్వహించి సత్కరించారు. ఈ కార్యక్రమంలో ఆలయ అధ్యక్షులు శ్రీతోట శేషు, కార్యదర్శి కటుకూరి హరిబాబు, కోశాధికారి గుడుమాసు లక్ష్మణ్‌కుమార్, సహాయ కార్యదర్శి నంగి శ్రీనివాస్, కమిటీ సభ్యురాలు లక్ష్మీప్రసన్న, ఆలయ అర్చకులు కిరణకుమార్ శర్మ తదితరులు పాల్గొన్నారు.

## నేడు, రేపు ప్రభుత్వ డిగ్రీ కళాశాలను పరిశీలన

భద్రాచలంఅర్బన్, ప్రభాతవార్త ::
భద్రాచలం పట్టణంలోని ప్రభుత్వ డిగ్రీ కళాశాలను గురు, శుక్ర వారాలలో నాక్ కమిటీ బృందం పరిశీలించనుంది. కళాశాల సందర్శన అనంతరం కళాశాలకు గ్రేడింగ్ ఇవ్వనుంది. ఏ గ్రేడ్ వస్తే ప్రభుత్వ డిగ్రీ కళాశాల రూపురేఖలు మారనున్నాయని, కళాశాలకు బంగారు భవిష్యత్తు కలుగుతుందని, ఎంతో మంది పేద డిగ్రీ విద్యార్థులకు న్యాయం జరుగుతుందని, విద్యార్థులు ఇంకా ఉన్నత విద్యలో బ్రహ్మాండంగా రాణించే అవకాశం ఉంటుందని పూర్వ విద్యార్థుల సంఘం ఆశాభావం వ్యక్తం చేసింది. కావున కళాశాల ప్రగతికి పాటుపడదామని, నాక్ కమిటీ బృందం పరిశీలనలో పూర్వ విద్యార్థులు కూడా పాల్గొని కళాశాల గొప్పదనాన్ని చాటుదామని పిలుపునిచ్చారు.

## వేణుగోపాలస్వామి గుడిలో పంచాంగ శ్రవణం

స్టేషన్‌ఘన్‌పూర్, మార్చి22 ప్రభాతవార్త :



మండలంలోని ఇప్పగూడెం గ్రామంలో ఉగాది పర్వదినాన్ని పురస్కరించుకుని ప్రతీ సంవత్సరం మాదిరిగానే సాంప్రదాయబద్ధంగా ఈసంవత్సరం కూడా శ్రీ వేణుగోపాలస్వామి దేవాలయంలో బుధవారం సాయంత్రం పంచాంగ శ్రవణం జరిగింది. గ్రామంలోని ప్రముఖులు, గ్రామపెద్దలు, గ్రామ ప్రజల సమక్షంలో పూజారులు రామచంద్రమూర్తి, భాస్కరాచార్యులు, శ్రీశోభకృత్ నామసంవత్సరం పంచాంగంను చదివి వినిపించారు. ఈ కార్యక్రమంలో శ్రీవేణుగోపాలస్వామి దేవాలయం కమిటీ సభ్యులు కొల్లూరిశ్రీనివాస్, దామెర వేణు, మందపురం సతీష్, ఆకుల రవిందర్, కొల్లూరి మహేష్, బత్తుల సంపత్, రమణ, చట్ల సురేష్, అరూరి జయప్రకాశ్, ఆరూరి రాములు, చట్ల రమేష్, గొడిశాల వెంకటేశ్, గొడిశాల రామచంద్రు తదితరులు పాల్గొన్నారు.

జయశంకర్ వార్త
భూపాలపల్లి, కాటారం, ఏటూర్‌నాగారం, ములుగు

# ఆర్టీసీ ఉద్యోగులకు సన్మానం

భూపాలపల్లి, మార్చి22, ప్రభాతవార్త

బీజేపీ ఓబీసీ మోర్చా ఆధ్వర్యంలో ఆర్టీసీ ఉద్యోగులను జయశంకర్ భూపాలపల్లి జిల్లా కేంద్రంలో బుధవారం ఘనంగా సన్మానించారు. ఉగాది శోభకృత్ నామ సంవత్సరం సందర్భంగా పట్టణంలోని అంబేద్కర్ సెంటర్ వద్ద ఆర్టీసీ కండక్టర్, డ్రైవర్లను బీజేపీ ఓబీసీ మోర్చా జిల్లా అధ్యక్షుడు దొంగల రాజేందర్ ఆధ్వర్యంలో శాలువా కప్పి సన్మానించారు. ఈ సందర్భంగా దొంగల రాజేందర్ మాట్లాడుతూ ఆర్టీసీ బస్ కండక్టర్, డ్రైవర్లు దసరా, దీపావళి, సంక్రాంతి, రాఖీ, ఉగాది వంటి అనేక పండగల సమయంలో సైతం తమ కుటుంబ సభ్యులను సైతం వదలి ప్రజల కోసం పని చేస్తున్న వారిని గౌరవించటం ఎంతో సంతోషదాయకమని అన్నారు. ప్రజలను సురక్షిత ప్రాంతాలకు చేరవేయటంలో కీలక పాత్ర పోషిస్తున్న ఆర్టీసీ ఉద్యోగుల సేవలు ఎంతో గొప్పవని కొనియాడారు. ఈ కార్యక్రమంలో నాయకులు గీస సంపత్, ఉనుకొండ రామక్రిష్ణ, అజ్మీర రాజునాయక్, నాంపల్లి కుమార్ తదితరులు పాల్గొన్నారు.



## పెండింగ్ బిల్లులు చెల్లించాలంటూ ఈనెల 24న నిరసన

భూపాలపల్లి, మార్చి22, ప్రభాతవార్త

ఎయిడెడ్ జీతాలు, పెండింగ్ బిల్లులు చెల్లించాలని డిమాండ్ చేస్తూ ఈనెల 24న జిల్లా కేంద్రంలోని ట్రెజరి ముందు నిరసన ప్రదర్శన చేపట్టడం జరిగిందని ఉపాధ్యా సంఘాల పోరాట కమిటీ బుధవారం విడుదల చేసిన ప్రకటనలో తెలిపింది. గత మూడు మాసాలుగా ఎయిడెడ్ టీచర్లకు వేతనాలు చెల్లించటం లేదని, సప్లిమెంటరీ వేతనాలు, సెలవు జీతాలు, ఇతర క్లయిమ్‌లు, తదితర బిల్లులు నెలల తరబడి మంజూరు కావటం లేదన్నారు. ఉపాధ్యాయ సంఘాలు పదే పదే పెండింగ్ బిల్లులు చెల్లించాలని కోరినప్పటికి ఫలితం లేకుండా పోయిందని ఆవేదన వ్యక్తం చేశారు. పెండింగ్ బిల్లుల సాధన కోసం జయశంకర్ భూపాలపల్లి జిల్లా కేంద్రంలోని ట్రెజరి కార్యాలయం ముందు ఈనెల 24న మధ్యాహ్నం 2 గంటలకు నిరసన కార్యక్రమం నిర్వహించటం జరుగుతుందని జిల్లా స్టీరింగ్ కమిటీ సభ్యులు ఎం రాజమల్లయ్య, రఘుపతిరెడ్డి, రమణారెడ్డి, సేవానాయక్, రమేష్, తిరుపతి వెల్లడించారు. బిల్లుల చెల్లింపులో పురోగతి లేని పక్షంలో ఈనెల 28న రాష్ట్ర స్థాయి మహాధర్నా నిర్వహించటం జరుగుతుందని వెల్లడించారు.

## పాత్రికేయున్ని పరామర్శించిన చల్ల నారాయణ రెడ్డి

**-వైద్య ఖర్చుల నిమిత్తం రూ.5వేల ఆర్థిక సహాయం**

కాటారం, మార్చి 22, ప్రభాతవార్త



మండలంలోని ధన్వాడ గ్రామానికి చెందిన సీనీయర్ పాత్రికేయులు నారమల్ల సారయ్య గత రెండు రోజుల క్రితం జరిగిన రోడ్డు ప్రమాదంలో తీవ్ర గాయాలు అయి హన్మకొండలోని ఓ ప్రయివేటు ఆసుపత్రిలో చికిత్స పొందుతున్నాడు. కాగా విషయం తెలుసుకున్న బిఆర్‌ఎస్ రాష్ట్ర నాయకులు, పిఏసిఎస్ చల్ల నారాయణ రెడ్డి ఆసుపత్రికి చేరుకొని చికిత్స పొందుతున్న సారయ్యను, వారి కుటుంబ సభ్యులను పరామర్శించారు. అండగా ఉంటామని, అన్ని విధాలుగా ఆదుకుంటామని వారికి భరోసా కల్పించారు. ఆసుపత్రిలో వెంటిలేషన్ సౌకర్యానికి ఇబ్బందులుగా ఉండడంతో వైద్యుల సూచనల మేరకు హైదరాబాద్ నిమ్స్ ఆసుపత్రికి తరలించే విధంగా నారాయణ రెడ్డి చర్యలు చేపట్టారు. పరిస్థితి తీవ్రతరంగా ఉండడంతో వెంటనే అంబులెన్స్ మాట్లాడి హైదరాబాద్ నిమ్స్ ఆసుపత్రికి తరలించి వారికి రూ.5వేల ఆర్థిక సహాయం అందజేశారు. నారాయణ రెడ్డి వెంట బిఆర్‌ఎస్ నాయకులు వీరగోని కిరణ్ గౌడ్, శేఖర్ తదితరులు ఉన్నారు.

## ఉద్యోగ భద్రత హక్కుల సాధన ఐఎఫ్‌టీయూ ఉద్యమ ఫలితమే

**-ఐఎఫ్‌టీయూ రాష్ట్ర అధ్యక్షులు ఆరెల్లి కృష్ణ**

మణుగూరు, ప్రభాతవార్త, మార్చి 22:

సింగరేణి సంస్థలో కాంట్రాక్టు కార్మికుల ఉద్యోగ భద్రత హక్కుల సాధన ఐఎఫ్‌టీయూ ఉద్యమ ఫలితమే అని ఆ యూనియన్ రాష్ట్ర అధ్యక్షులు ఆరెల్లి కృష్ణ అన్నారు. ఆయన బుధవారం మణుగూరులో జరిగిన కాంట్రాక్టు కార్మికుల జనరల్ బాడీ సమావేశంలో పాల్గొని మాట్లాడారు. పదేళ్లుగా హైపవర్ కమిటీ వేతనాలు అమలు కావడం లేదని, సింగరేణి కాంట్రాక్టు కార్మికుల పరిస్థితి అధ్వానంగా ఉందన్నారు.

## రేపటి ఛలో హైదరాబాద్‌ను విజయవంతం చేయండి

**-ఎన్‌పిడిసిఎల్ కార్యనిర్వాహణాధ్యక్షులు నాగుల తిరుపతి రెడ్డి**

కాటారం, మార్చి 22, ప్రభాతవార్త



విద్యుత్ సంస్థలో జరుగుతున్న పరిణామాల దృష్ట్యా 2022 సంవత్సరానికి సంబంధించి వేతన సవరణ, ఒకే సంస్థలో రెండే వేర్వేరు సర్వీస్ రూల్స్ పెట్టడం వలన స్టాండింగ్ రూల్‌కు వ్యతిరేఖంగా ఈనెల 14న న్యాయ పరమైన డిమాండ్ల సాధన కోసం భారీ ఎత్తున ఎన్‌పిడిసిఎల్ విద్యుత్ భవన్ ముట్టడి కార్యక్రమం జరిగిందని తెలిపారు. కార్మికులను ఐక్యం చేయడానికి నాడు కార్యాచరణ వివరిస్తూ బేసిక్‌ను సరి చేసి మెరుగైన పిఆర్‌సి, విద్యుత్ ఆర్టిజన్ ఉద్యోగులకు స్టాండింగ్ ఆర్డర్ రద్దు చేసి ఏపిఎస్‌ఈబి రూల్ ఇవ్వాలని, ప్రధానమైన డిమాండ్స్‌తో పాటు 29డిమాండ్లను పోల్చి చెబుతూ ఎన్‌పిడిసిఎస్, ట్రాన్స్‌కో నాయకులతో జిల్లాలోని రేగొండ 132కెవి విద్యుత్ ఉపకేంద్రం నుండి మొదలైన జీప్ యాత్ర అబ్బాపూర్, గోరికొత్తపల్లి, ములుగు తాడ్వాయి, మేడారం, ఏటూరునాగారం, మంగపేట, పేపర్ కమలాపూర్ మీదుగా మల్లూర్ రాజుపేట వరకు ధర్నాల గురించి రేపు 24న విద్యుత్ సౌధ ముట్టడి గురించి కార్మికులను సంఘటితం చేస్తూ యాత్ర జరిగిందని తెలిపారు. కావున రేపు జరుగబోయే హైదరాబాద్ విద్యుత్ సౌధ నిరసన కార్యక్రమానికి ఎన్‌పిడిసిఎల్ కంపనీ నుండి భారీ ఎత్తున విద్యుత్ ఉద్యోగులు, ఆర్టిజనల్ విద్యుత్ ఉద్యోగులు, ట్రాన్స్‌కో అండ్ జెన్‌కో అన్ని విభాగాల కార్మికులు, తెలంగాణ విద్యుత్ ఎంప్లాయిస్ యూనియన్(హెచ్-82) ఆధ్వర్యంలో చేపట్టే నిరసన కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని ఎన్‌పిడిసిఎల్ కంపనీ కార్యానిర్వాహణ అధ్యక్షులు నాగు తిరుపతి రెడ్డి పిలుపునిచ్చారు.

## ఈపీ ఆపరేటర్ సూటబుల్ జాబ్ సమస్య పరిష్కరించాలి

మణుగూరు, ప్రభాతవార్త, మార్చి 22:

సింగరేణి సంస్థలో పని చేస్తున్న ఈపీ ఆపరేటర్లు ఎదుర్కొంటున్న సూటబుల్ జాబ్ సమస్య పరిష్కరించేందుకు చర్యలు తీసుకోవాలని, అన్ని కార్మిక సంఘాలతో సింగరేణి సంస్థ యాజమాన్యం చేసుకున్న ఒప్పందం అమలు చేయాలని కోరుతూ బుధవారం ఈపీ ఆపరేటర్ల ఆధ్వర్యంలో హైదరాబాద్ కేంద్ర కార్మిక శాఖ కార్యాలయంలో డిప్యూటీ లేబర్ కమిషనర్ సెంట్రల్ మహేష్‌ఎం సట్టికర్‌ను కలిసి వినతి పత్రం అందజేసినట్లు ఆపరేటర్ల నాయకులు ఎస్డీ నాసర్ పాషా తెలిపారు.

## అమ్మానాన్న వృద్ధాశ్రమంలో ఉగాది వేడుకలు

మణుగూరు, ప్రభాతవార్త, మార్చి 22:

మణుగూరు మండల కేంద్రంలోని అమ్మా నాన్న వృద్ధాశ్రమంలో బుధవారం ఆంగ్ల ఉపాధాయయులు మీరాహుస్సేన్, విద్యార్థుల ఆధ్వర్యంలో ఉగాది వేడుకలు నిర్వహించారు. పంచాంగ శ్రవణం నిర్వహించారు. అనంతరం వృద్ధులకు ఉగాది పచ్చడితోపాటు పండ్లు, రొట్టెలు అందజేశారు. ఈ కార్యక్రమంలో కరి ధర్మారావు, తారా ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

## వృద్ధురాలికి నిత్యవసర వస్తువులు పంపిణీ

మణుగూరు, ప్రభాతవార్త, మార్చి 22:

మణుగూరు మండలంలోని కమలాపురం గ్రామానికి చెందిన అంధె కృష్ణకుమారి అనే వృద్ధురాలికి రెండు నెలలకు సరిపడా నిత్యవసర సరుకులు బుధవారం వీఫర్‌యూ చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో ట్రస్ట్ సభ్యులు పంపిణీ చేశారు.

## వైభవంగా ఉగాది పండుగ వేడుకలు

భూపాలపల్లి, మార్చి22, ప్రభాతవార్త

తెలుగు సంవత్సరాది శోభకృత నామ సంవత్సరంను పురస్కరించుకొని జయశంకర్ భూపాలపల్లి జిల్లా కేంద్రంలో ప్రజలు వేడుకలను అత్యంత వైభవంగా, సాంప్రదాయ బద్ధంగా నిర్వహించుకున్నారు. ఇండ్లలో మామిడి తోరణాలు కట్టి, బచ్చాలు, ఉగాది పచ్చడి చేసి కుటుంబ సభ్యుల సమక్షంలో అత్యంత భక్తి శ్రద్ధలతో వేడుకలు చేసుకున్నారు. పట్టణంలోని పలు ఆలయాల్లో పంచాంగ శ్రవణ కార్యక్రమంను నిర్వహించారు. పట్టణంలోని శ్రీశ్రీశ్రీ చతుర్రూప అయ్యప్పస్వామి, సహస్ర నామ శివాలయం, వేయి నామాల వెంకటేశ్వరస్వామి, సాయిబాబా మందిరం, గీతా మందిరం, సుబాస్‌కాలనీ రామాలయం, ఆంజనేయస్వామి ఆలయంలో ప్రధాన అర్చకులు ప్రత్యేక పూజలు నిర్వహించిన అనంతరం పంచాంగ శ్రవన కార్యక్రమం నిర్వహించగా భక్తులు అధిక సంఖ్యలో హాజరయ్యారు.

## బొడ్రాయి వద్ద ప్రత్యేక పూజలు

భూపాలపల్లిరూరల్, మార్చి22, ప్రభాతవార్త



భూపాలపల్లి మండలంలోని గొర్లవీడు గ్రామంలో బుధవారం ఉగాది పర్వదినంను పురస్కరించుకొని సర్పంచ్, గ్రామ పెద్దలు ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం ఆలయంలో పంచాంగ శ్రవణం కార్యక్రమం నిర్వహించగా గ్రామంకు చెందిన పలువురు హాజరు అయ్యారు. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ తాటికంటి శంకర్, బిఆర్‌ఎస్ నాయకులు మండల రవీందర్‌రెడ్డి, మండల విద్యాసాగర్‌రెడ్డి, పినిగాని నర్సయ్య, గాజుల రవీందర్ తదితరులు పాల్గొన్నారు.

## వాటర్ పౌంటేన్‌ను ప్రారంభించిన మేనేజర్

భూపాలపల్లిరూరల్, మార్చి22, ప్రభాతవార్త



భూపాలపల్లి ఏరియాలోని కేటికే 1వ గని ఆవరణలో ఏర్పాటు చేసిన వాటర్ పౌంటెన్‌ను బుధవారం గని మేనేజర్ వెంకట్రావు ప్రారంభించారు. దుర్గామాత ఆలయంలో ఉగాది పండుగ సందర్భంగా నిర్వహించిన పూజా కార్యక్రమాల అనంతరం వాటర్ పౌంటెన్‌ను ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో ఇంజనీర్ ప్రవీణ్, సీనియర్ పర్సనల్ ఆఫీసర్ సాధన్‌కుమార్, గుర్తింపు, ప్రాతినిధ్య సంఘాల నాయకులు కొచ్చెర్ల రవికుమార్, మాటేటి శ్రీనివాస్ పాల్గొన్నారు.

## తీన్మార్ మల్లన్న అరెస్ట్ పట్ల నిరసన

భూపాలపల్లి, మార్చి22, ప్రభాతవార్త

క్యూ న్యూస్ అధినేత తీన్మార్ మల్లన్నను పోలీసులు అక్రమంగా అరెస్ట్ చేయటం పట్ల జయశంకర్ భూపాలపల్లి జిల్లా కేంద్రంలో 7200 తీన్మార్ మల్లన్న టీం బుధవారం నిరసన కార్యక్రమం చేపట్టింది. ఈ సందర్భంగా తెలంగాణ ప్రభుత్వంకు వ్యతిరేకంగా నినాదాలు చేశారు. అనంతరం జిల్లా అధ్యక్షుడు రవి పటేల్ మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రజా సమస్యలపై పోరాటం చేస్తున్న తీన్మార్ మల్లన్నను అక్రమంగా పోలీసులు, బిఆర్‌ఎస్ గుండాలు ఎత్తుకు పోవటం జరిగిందని ఆరోపించారు. ముందస్తుగా ఎటువంటి నోటీస్‌లు లేకుండా 300 మంది పోలీసులు వచ్చి కార్యాలయంలోని సీసీటలను ఎత్తుకుపోవటం జరిగిందని అన్నారు. తెలంగాణ ప్రభుత్వం నియంత పాలన సాగిస్తుందని, ఎన్ని సార్లు మల్లన్నను అరెస్ట్ చేసినా మేమంతా అండగా ఉంటామని వెల్లడించారు.

# సీతారామ కళ్యాణానికి ముస్తాబౌతున్న ఆలయాలు

**-గ్రామాలల్లో వేడుకలకు సర్వంసిద్ధం**

*మహబూబాబాద్ రూరల్, ప్రభాతవార్త*

ప్రజలు ఎంతో భక్తిశ్రద్ధలతో కొలుచుకునే సీతారాముల కళ్యాణ వేడుకలను ఎంతో వైభవంగా జరుపుకునేందుకు ఇప్పటికే పలు దేవాలయాలలో ఉత్సవకమిటీ సభ్యులు ఏర్పాట్లలో నిమగ్నమయ్యారు. దీనిలో భాగంగానే ఉగాది పర్వదినం నుండి సీతారామ కళ్యాణ వేడుకలను పురస్కరించుకొని ఈ నెల 30వరకు ప్రతిరోజు వివిధ రీతిలో పూజా కార్యక్రమాలను నిర్వహించేందుకు అర్చకులు సిద్ధమయ్యారు. అయితే మహబూబాబాద్ మండలంలోని అమనగల్, సింగారం, జంగిలిగొండ, పర్వతగిరి గ్రామశివారు సోమ్లతండ, ముఖ్యంగా రెడ్యాల గ్రామంలో గత సంవత్సరం నూతనంగా నిర్మించిన రామాలయంలో కళ్యాణ ఉత్సవాలను ఘనంగా నిర్వహించనున్నారు. దీంతోపాటు



కళ్యాణవేడుకలు నిర్వహించే ప్రాంతంలో ఎలాంటి అవాంచనీయ సంఘటనలు చోటుచేసుకోకుండా పోలీస్ అధికారులు ప్రత్యేకచర్యలు చేపట్టనున్నారు. ప్రతియెటా నిర్వహించే రాములోరి కళ్యాణ వేడుకలను భక్తిశ్రద్ధలతో జరుపుకునేవిధంగా భక్తులు సిద్ధమయ్యారు. అయితే కళ్యాణవేడుకరోజున కొంతమంది భక్తులు ప్రతి ఇంటిలో స్వామివారి విగ్రహాలను ఏర్పాటు చేసి కళ్యాణవేడుకలను నిర్వహిస్తారు. స్వామివారి కళ్యాణవేడుకలలో ఆయా ప్రాంతాలలో నిర్వహించే ఉత్సవకమిటీ సభ్యులతోపాటు ప్రజాప్రతినిధులతోపాటు భక్తులు భారీసంఖ్యలో పాల్గొని కళ్యాణవేడుకను కనులారా వీక్షించి భక్తిని చాటుకుంటారు.

# క్యూ న్యూస్ కార్యాలయంపై దాడి హేయమైన చర్య

**-తీన్మార్ మల్లన్నను విడుదల చేయాలి**

**-ప్రజాసంఘాల రాస్తారోకో,ధర్నా**

*బయ్యారం, మార్చి22, ప్రభాతవార్త*

బయ్యారం మండలకేంద్రంలో వివిధ రాజకీయపార్టీ నాయకులు, కులసంఘాల నాయకులు, విద్యార్థిసంఘ నాయకుల ఆధ్వర్యంలో క్యూన్యూస్ కార్యాలయాన్ని ధ్వంసంచేసి తీన్మార్ మల్లన్న అరెస్ట్‌కు నిరసనగా మహబూబాబాద్-భద్రాచలం ప్రధాన రహదారిపై గంటకు పైగా రాస్తారోకో నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయా సంఘాల నాయకులు మాట్లాడుతూ.. క్యూన్యూస్ వ్యవస్థాపకులు, ప్రశ్నించే గొంతుక తీన్మార్ మల్లన్న కొన్ని నెలలుగా బీఆర్ఎస్ ప్రభుత్వం చేస్తున్న అరాచక పాలనను ప్రశ్నిస్తూ, భూకబ్జాలను వెలికితీస్తూ రోజురోజుకు తెలంగాణ ప్రజలను చైతన్యపరుస్తున్నాడని అలాగే కవిత లిక్కర్‌స్కాం, గ్రూప్-1 పేపర్ లీకేజ్‌పై వరుస కథనాలు రాస్తూ అటు తెలంగాణ సమాజాన్ని, ఇటు నిరుద్యోగులను చైతన్యం చేయడాన్ని చూసి ఓర్వలేక హైద్రాబాద్ క్యూన్యూస్ కార్యాలయంపై



బీఆర్ఎస్ గుండాలు, పోలీసులు చొరబడి ధ్వంసం చేసి తీన్మార్ మల్లన్నను అరెస్ట్‌చేయడం హేయమైన చర్య అన్నారు. తక్షణమే దాడులు చేసినవారిని అరెస్ట్‌చేసి కేసులు నమోదుచేయాలని డిమాండ్ చేశారు. పత్రికా కార్యాలయంపై దాడులకు ప్రేరేపించడం సిగ్గుచేటన్నారు. తెలంగాణలో బీఆర్ఎస్ పార్టీ నాయకుల అరాచకాలు రోజురోజుకు విపరీతంగా పెరిగిపోతున్నాయని వీరి అన్యాయాలను, అక్రమాలను ఎప్పటికప్పుడు ప్రజలకు తెలియపరుస్తూ తీన్మార్ మల్లన్న ఎప్పుడూ ప్రతిపక్ష పార్టీలకు మద్ధతుగా ఉంటుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో విహెచ్‌పి జిల్లా అధ్యక్షుడు యలమంచిలి వెంకటేశ్వర్‌రావు, బీజేపీ పార్టీ నాయకులు వీసం వెంకటేశ్వర్లు, కాంగ్రెస్ పట్టణ అధ్యక్షుడు నాయిని శ్రీనివాసరెడ్డి, నాయకులు జూలకంటి సీతారామరెడ్డి, బానోత్ సుధాకర్‌నాయక్, మందనపు వెంకన్న, సిపిఐ(ఎంఎల్) రాష్ట్ర నాయకులు తుడుం వీరభద్రం, పిడిఎస్‌యు రాష్ట్ర నాయకుడు నేతకాని రాకేష్, ప్రజాపంథ సంయుక్త కార్యదర్శి బిల్లకంటి సూర్యం, సిఐటియు మండల కార్యదర్శి వల్లాల వెంకన్న, ఏఐఎస్ఎఫ్ఐ జిల్లా అధ్యక్షుడు మాగం లోకేష్, నాయకులు తోకల వెంకన్న, భావ్‌సింగ్, విజయ్, ఉపేందర్, శ్రీనివాస్, రవీందర్‌నాయక్, జర్నలిస్ట్ ఇంద్రారెడ్డి, గోవర్ధన్, నరేష్, ప్రకాష్, లక్ష్మణ్, రమేష్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## బలగం భళా..

**-మెచ్చుకున్న ఎమ్మెల్సీ తక్కెళ్లపల్లి**

**-తెలంగాణ ప్రజలు ఆదరించాలి**

*-ఉగాది శుభాకాంక్షలు తెలిపిన రవీందర్‌రావు*

*మహబూబాబాద్, మార్చి22, ప్రభాతవార్త*

గత కొద్దిరోజుల క్రితం విడుదలైన బలగం సినిమా ఎంతో భావోద్వేగానికి లోనుచేసిందని తక్కెళ్లపల్లి రవీందర్‌రావు అన్నారు. బుధవారం కుటుంబ సమేతంగా అలాగే బీఆర్ఎస్ కార్యకర్తల్ని పట్టణంలోని లక్ష్మిటాకిస్‌లో నడుస్తున్న బలగం సినిమాకు తీసుకెళ్లారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ.. గత కొన్నేళ్లుగా ఇలాంటి సినిమా రాలేదని ఇప్పుడు



తెలంగాణ బిడ్డలు రచించి తీసిన బలగం సినిమా గత జ్ఞాపకాలను గుర్తుచేసిందన్నారు. ఇంతటి సినిమాకు సంగీత దర్శకులుగా ఉన్న బీమ్స్ ఈ జిల్లాకు చెందినవాడు కావడం గర్వకారణం అన్నారు. ఈ సినిమా తెలంగాణలోని ప్రతి హృదయాన్ని కదలిస్తుందని తెలిపారు. పల్లెటూరులో కుటుంబ నేపథ్యానికి దగ్గరగా సినిమా ఉందన్నారు. ఎలాంటి ఆడంబరాలు లేకుండా సహజసిద్ధంగా తీసిన సినిమా బలగం ఘనవిజయాన్ని అందుకుందన్నారు. ఈ సినిమాకు కష్టపడిన ప్రతి ఒక్కరికి ప్రత్యేక అభినందనలు తెలిపారు. ఇలాంటి సినిమాలో మళ్లీ తెలంగాణలో రావాలని ఆ దిశగా దర్శకులు కృషిచేయాలన్నారు. అనంతరం తెలంగాణ రాష్ట్ర ప్రజలందరికి శోభకృత్ నామ సంవత్సర ఉగాది శుభాకాంక్షలు తెలిపారు. ఆయన వెంట సతీమణి సంధ్యారాణి, పిల్లలు యశ్వంత్‌రావు, దుశ్యంత్‌రావు, వార్డు కన్సిలర్‌లు హరిసింగ్ నాయక్, విజయ, నాయకులు మంగళపల్లి కన్న, జెర్రిపోతుల వెంకన్న, కరుణాకర్‌రెడ్డి, మాదరబోయిన యాకన్న, మహేందర్‌రెడ్డి, నిమ్మల శ్రీను, తదితరులు ఉన్నారు.

# ఉగాది పర్వదినాన్ని పురస్కరించుకొని ఆలయంలో పంచాగశ్రవణం

*కురవి, మార్చి22, ప్రభాతవార్త*

ఉగాది పర్వదినాన్ని పురస్కరించుకొని మండలకేంద్రంలోని భద్రకాళి సమేత వీరభద్రస్వామి ఆలయంలో బుధవారం పంచాంగ శ్రవణాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఆలయ అర్చకులు, పండితులు ద్వాదశ రాశులతోపాటు రైతులకు, కూలీలకు,రాజకీయ నాయకులకు సంబందించిన రశిఫలాలను అందరికి వివరించారు. ఈ కార్యక్రమంలో ఆలయ అర్చకులు అనిల్‌కుమార్‌శర్మ, శ్రీనివాసులు, విజయ్‌కుమార్, పుణ్యమూర్తి తేజశర్మ, శ్రీకాంత్, సుబ్రహ్మణ్యం రవి, సర్పంచ్ నూతక్కి పద్మావతి, ఎంపిటిసి చిన్నం భాస్కర్, నాగిరెడ్డి, వీరభద్రం మహేందర్‌రెడ్డి, పలువురు గ్రామపెద్దలు, భక్తులు పాల్గొన్నారు.



## మహబూబాబాద్ వార్త



మహబూబాబాద్, తొర్రూరు

## ఘనంగా ఉగాది పర్వదిన వేడుకలు



*మరిపెడ, మార్చి22, ప్రభాతవార్త*

శోభకృత నామ సంవత్సరాది ఉగాది పర్వదినాన్ని పురస్కరించుకొని మున్సిపాలిటి కేంద్రంతోపాటు మండలంలోని వివిధ గ్రామాలలో ప్రజలు బుధవారం ఘనంగా జరుపుకున్నారు. ఉదయాన్నే నిద్రలేచి తలస్నానాలు ఆచరించి ఇంటి గుమ్మాలకు మామిడి తోరణాలు ఏర్పాటు చేసుకున్నారు. తమ ఇష్టదైవాలకు షడ్రుచులతో కూడిన పిండివంటలను నైవేద్యంగా సమర్పించారు. ఉగాదిపచ్చడి తయారుచేసి ఇంటిల్లిపాది తీసుకున్నారు. ఆలయాల్లో అర్చకులు పంచాంగాన్ని చదివి వినిపించారు. ఈ ఏడాది వర్షాలు సమృద్ధిగా కురిసి పంటలు బాగా పండాలని రైతులు పూజలు చేశారు. తెలుగుసంవత్సరాది సందర్భంగా రైతులు వచ్చే ఏడాదికి పనులు ప్రారంభించారు.

## మదర్స-యే-ఇస్తామియా నూతన కమిటీ ఎన్నిక



*మరిపెడ, మార్చి22, ప్రభాతవార్త*

మరిపెడ మున్సిపాలిటీ హౌసింగ్‌బోర్డులో ఉన్న మదర్సా-యె-ఇస్లామియా రౌజతుల్-బనాత్ బాలికల మదర్స ప్రిన్సిపల్ మౌలానా సాదిక్ హస్వామి, హఫీజ్ సాజిద్‌ల అధ్యక్షతన జరిగిన సమావేశంలో నూతన అధ్యక్షునిగా సయ్యద్ సర్వర్‌సాబ్‌ను ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. ఉపాధ్యక్షులుగా షేక్ యాకుబ్‌పాషా, మహ్మద్ గౌసుద్దీన్, మహబూబ్, కార్యవర్గ సభ్యులుగా షేక్ అబ్జల్, షబ్బీర్, పాషామియా, అప్సర్, అయూబ్, ముక్తార్, అవేజ్, వలిసాబ్, హమీద్, హాఫీజ్, ఇమాముద్దీన్, మున్సూర్, యాకుబ్‌లు ఎన్నికయ్యారు. అధ్యక్షుడు సయ్యద్ సర్వర్ మాట్లాడుతూ.. బాలికల మదర్సా అభివృద్ధికొరకు తొడ్పడుతామన్నారు. తమ ఎన్నికకు సహకరించిన వారికి ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు.

## బ్రహ్మంగారి ఆలయంలో పంచాగశ్రవణం



*మహబూబాబాద్, మార్చి22, ప్రభాతవార్త*

ఉగాద్వి పర్వదినం సందర్భంగా మున్సిపాలిటీ కేంద్రంలోని మద్విరాట్ పోతులూరి వీరభద్రబ్రహ్మేంద్రస్వామి ఆలయంలో బుధవారం పంచాగశ్రవణం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఆలయట్రస్ట్ చైర్మన్ పమ్మి సనాతనాచారిఅనురాధ దంపతులు, ప్రధానకార్యదర్శి తాడూరు మాధవచారి, కోశాధికారి మెతుకు శంకర్, సహాయకార్యదర్శి అరెందుల వెంకటేశ్వర్లు, భక్తులు చిరంజీవచారి, ప్రభావతిదేవి, రాజు, రత్నమాచారి, వేణుగోపాలచారి, చిన్న, శ్రీనివాస్, దేవేంద్ర, మోహనచారి, నాగమల్లచారి, శేఖర్, చిట్టిమల్ల రఘు తదితరులు పాల్గొన్నారు.

# రైతులు అధైర్యపడొద్దు ప్రభుత్వం ఆదుకుంటుంది

### -మంత్రి ఎర్రబెల్లి

తొర్రూరు రూరల్, మార్చి 22, ప్రభాతవార్త

ఇటీవల వచ్చిన గాలివానకు నెలకొరిగిన పంటలను రాష్ట్ర పంచాయతీరాజ్‌శాఖ మంత్రి ఎర్రబెల్లి దయాకర్‌రావు పరిశీలించారు. బుధవారం మండలంలోని హరిపిరాల, కర్కాల గ్రామాలలో పర్యటించి నష్టపోయిన పంటను పరిశీలించి అనంతరం ఆయన మాట్లాడుతూ.. రైతులు ఎలాంటి ఆందోళన చెందవద్దని ప్రభుత్వం పంటనష్టపరిహారాన్ని చెల్లించేందుకు చర్యలు తీసుకుంటుందన్నారు. ఇప్పటికే అధికారులకు పంటనష్టంపై నివేదికలు ఇవ్వాలని ఆదేశాలు ఇవ్వడం జరిగిం దన్నారు. ముఖ్యమంత్రి చంద్ర శేఖర్‌రావు రైతులను ఆదుకోవడం జరుగుతుందని రైతులకు భరోసా కల్పించారు. మంత్రి వెంట జిల్లాపరిషత్ ఫ్లోర్‌లీడర్ మంగళపల్లి శ్రీనివాస్, జిల్లా వ్యవసాయ అధికారి ఛత్రు నాయక్, ఎంపిపి తూర్పాటి చిన్నఅంజయ్య, ఆయా గ్రామాల సర్పంచ్‌లు, ఎంపిటిసిలు, అధికారులు, రైతులు తదితరులు ఉన్నారు.



### శివాలయంలో మంత్రి పూజలు

మండలంలోని నాంచారిమదురు గ్రామంలోని శివాలయంలో రాష్ట్ర పంచాయతీరాజ్‌శాఖ మంత్రి ఎర్రబెల్లి దయాకర్‌రావు ప్రత్యేక పూజా కార్యక్రామలు నిర్వహించి పంచాగశ్రవణంలో పాల్గొన్నారు.

# జర్నలిజానికి ఆంక్షలా...?

తొర్రూరు రూరల్, మార్చి22, ప్రభాతవార్త

ప్రభుత్వంలోని ప్రజాప్రతినిధులు వ్యవహరిస్తున్న విధానాలను ప్రజల్లో ఎండగడుతున్న తీన్మార్ మల్లన్నను అక్రమంగా అరెస్ట్‌చేయడాన్ని తీవ్రంగా ఖండిస్తున్నామని జర్నలిస్టు, ప్రజాసంఘాల నాయకులు తీవ్రంగా ఖండించారు. బుధవారం డివిజన్‌కేంద్రంలోని సంఘాల ఆధ్వర్యంలో తీన్మార్ మల్లన్న అక్రమ అరెస్ట్‌ను ఖండిస్తూ ఆందోళన చెపట్టారు. అనంతరం నాయ కులు మాట్లా డుతూ.. జర్నలిజానికి ఆంక్షలు విధించడం సిఎం కేసీఆర్ ప్రభుత్వానికి తగదని బీఆర్ఎస్ పార్టీ నాయకులు చేస్తున్న అరాచక పాలనను ప్రశ్నిస్తూ భూకబ్జాదారులను వెలికితీస్తూ ప్రజలను చైతన్యపరుస్తున్నాడని సీఎం కూతురు ఎమ్మెల్సీ కవిత లిక్కర్‌స్కాం, గ్రూప్-1పేపర్ లీకేజీ తదితర అనేక అంశాలను లెవనెత్తుతున్న మల్లన్నను అరెస్ట్‌చేయడం అప్రజాస్వామికం అన్నారు. క్యూన్యూస్ కార్యాలయాన్ని ధ్వంసంచేయడం హేయమైన చర్య అని, ఇప్పటికైనా వెంటనే అతన్ని విడుదల చేయాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో జర్నలిస్టులు, ప్రజాసంఘాల నాయకులు మహేష్, ఎండి అమీర్, నరేందర్, కొమ్మనబోయిన యాకయ్య, దిలీప్, బూరుగు శ్రీకాంత్, మహంకాళి శ్రీనివాస్, గణేష్,నవీన్, శోభన్, షారుఖ్‌ఖాన్, ఉమేష్, సాయి తదితరులు పాల్గొన్నారు.



## ప్రయాణికుల దాహార్తిని తీర్చేందుకే చలివేంద్రం ఏర్పాటు

బీబీనగర్, మార్చి 22 ప్రభాతవార్త



ఎండ తీవ్రతల దృష్ట్యా వడదెబ్బ తగలకుండా ప్రజలందరూ గతు జాగ్రత్తలు పాటించాలని బిజెపి రాష్ట్ర నాయకులు గూడూరు నారాయణరెడ్డి అన్నారు. గూడూరు నారాయణరెడ్డి ఫౌండేషన్ ఆధ్వర్యంలో హైద్రాబాద్-వరంగల్ జాతీయ రహదారిపై గూడూరు టోల్‌ప్లాజా ఇరువైపులా చల్లని మినరల్ వాటర్ చలివేంద్రాన్ని ఉగాది పండుగ సందర్భంగా సినీ హీరోహిన్ అనుశ్రీ ప్రతిపాఠితో కలిసి ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా నారాయణరెడ్డి మాట్లాడుతూ శరీరంలో నీటి సమతుల్యత కాపాడుకోవడం చాలా ముఖ్యమన్నారు. ఇందుకోసం నీటి శాతం ఎక్కువగా ఉన్న ఆహార పదార్థాలు తీసుకోవడం మంచిదన్నారు. వేసవి దృష్ట్యా ప్రయాణికులకు, పాదచారుల దాహార్తి తీర్చేందుకు గూడూరు నారాయణరెడ్డి ఫౌండేషన్ ఆధ్వర్యంలో గత కొన్ని ఏండ్లుగా చలివేం ద్రం ఏర్పాటు చేస్నుత్నామన్నారు. ప్రయాణికులు సద్వినియోగపర్చుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో బిజెపి మండల అధ్యక్షులు సురకంటి జంగారెడ్డి, ఉపాధ్యక్షులు రాజు నాయక్, పటోళ్ల శ్యామ్‌గౌడ్, శ్రీనివాస్‌రెడ్డి, రామకృష్ణ, కాలభైరవ రాజు, సురేందర్, చిల్కపల్లి రవీందర్, ఎర్ర వెంకటేశం తదితరులున్నారు.

## ఆంజనేయ స్వామి ఆలయంలో హుండీ లెక్కింపు

చౌటుప్పల్, మార్చి 22 ప్రభాతవార్త

చౌటుప్పల్‌లోని లక్కారంలోని 7వ వార్డులోని శ్రీ ప్రసన్న ఆంజనేయ స్వామి దేవాలయంలో బుధవారం శుభకృత్ నామ సం.ర ఉగాది పర్వదిన వేడుకలను కన్నుల పండుగగా నిర్వహించారు. ప్రత్యేక పూజలు, పంచాంగ పఠనం గావించారు. అనంతరం హుండీ లెక్కింపు నిర్వహించారు. కార్యరకమంలో ఆలయ గౌరవ సలహాదారులు పాశం సంజయ్‌బాబు, పాశం రఘుపతి, లందగిరి బీమయ్య, లందగిరి వెంకటేశం, కౌన్సిలర్లు కాసర్ల మంజుల శ్రీనివాస్‌రెడ్డి, కొయ్యడ సైదులుగౌడ్, మాజీ సర్పంచు కానుగు యాదమ్మ బాలరాజు, నాయకుల ఆకుల ఇంద్రసేనారెడ్డి, మునుకుంట్ల మల్లేశం తదితరులున్నారు.

## ఘనంగా శుభకృత్ నామ ఉగాది వేడుకలు

చౌటుప్పల్, మార్చి 22 ప్రభాతవార్త



చౌటుప్పల్ మండల వ్యాప్తంగా శనివారం శోభకృత్ నామ సంవత్సర వేడుకలను గ్రామ గ్రామాన నిర్వహించారు. గ్రామాల్లోని ప్రధాన ఆలయాల్లో ప్రత్యేకంగా ఏర్పాటు చేసిన మట్టి కుండల్లో ఉగాది పచ్చడిని తయారు చేసి పంపిణీ చేశారు. పంచాంగ పఠనం గావించారు. చౌటుప్పల్‌లోని శ్రీ సీతారామచంద్ర స్వామి దేవాలయంలో నిర్వహించిన ఉగాది వేడుకల సందర్భంగా ఆలయ ప్రధాన అర్చకులు పెద్ది సుధాకర్ శర్మ శోభకృత్ నామ సం.ర పంచాగ పఠనం గావించి, ఉగాది పచ్చడి వితరణ గావించారు. వేడుకల్లో వేడుకల్లో మున్సిపల్ చైర్మన్ వెన్‌రెడ్డి రాజు -సంధ్య దంపడులు, వైస్ చైర్మన్ బత్తుల శ్రీశైలంగౌడ్, కౌన్సిలర్లు కొరగోని లింగస్వామి, ఆలె నాగరాజు, గ్రంధాలయ చైర్మన్ ఊడుగు మల్లేశంగౌడ్, ఆలయ మాజీ చైర్మన్ దేవరపల్లి గోవర్ధన్‌రెడ్డి, మాజీ ధర్మకర్తలు మునుకుంట్ల సత్యనారాయణ, ఉప్పల కుసుమ కృష్ణగుప్తా, జక్కర్తి శేఖర్, పస్తం గంగరాములు, మాజీ మార్కెట్ చైర్మన్ బొడ్డు శ్రీనివాస్‌రెడ్డి, తాడూరి పరమేష్, మంచికంటి భాస్కర్‌గుప్తా, గుజ్జుల సురేందర్‌రెడ్డి, ఊడుగు శ్రీనివాస్‌గౌడ్, కొసనం రాంరెడ్డి, కాసుల వెంకన్న, నల్ల పర్వతాలు, మొగుదాల రమేష్‌గౌడ్, కామిశెట్టి చంద్రశేఖర్, బొమ్మిరెడ్డి వెంకట్‌రెడ్డి, పల్సం రాములు, కుక్కల నర్సింహా, ఊడుగు రమేష్, దాడి సురేందర్‌రెడ్డి, బొడ్డు అంజిరెడ్డి, చింతల తిరుమల్‌రెడ్డి, బడుగు బాలరాజు, పోలోజు రాజు, గంగాపురం హరిశంకర్, పగడాల శ్రీనివాస్, ఉప్పల కేధారీనాథ్, బొడ్డు రాజేందర్‌రెడ్డి, శివచారి తదితరులున్నారు.

## ఉచిత రాగి జావ కేంద్రం ప్రారంభం

బీబీనగర్, మార్చి 22 ప్రభాతవార్త

బీబీనగర్ మండల కేంద్రంలోని బైపాస్ రోడ్డులో గల అంబేద్కర్ విగ్రహం వద్ద బాంబినో కంపెనీ సౌజన్యంతో ఏర్పాటు చేసిన ఉచిత రాగి జావా కేంద్రాన్ని బిఆర్ఎస్ రాష్ట్ర నాయకులు గోళి పింగల్‌రెడ్డి బుధవారం ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వేసవి కాలంలో ప్రజల దాహార్తి తీర్చడంతో పాటు ఆరోగ్యకమైన రాగి జావా అందించడంతో ప్రజలకు ఎంతో మేలు జరుగుతుందన్నారు.

# తొర్రూరు వార్త

## విద్యుత్‌షాక్‌తో ఒక్కరు మృతి

### పండుగవేళ తండాలో విషాదం



నెల్లికుదురు, మార్చి 22, ప్రభాతవార్త

ఉగాది పండుగవేళ మండలంలోని తిమ్మతండాలో విద్యుత్ షాక్‌తో ఒక్కరు మృతిచెందగా విషాదం చోటుచేసుకుంది. వివరాల్లోకి వెళితే స్థానిక ఎస్సై రాణా ప్రతాఫ్ తెలిపిన వివరాలు ఇలా ఉన్నాయి...మండలంలోని తిమ్మతండాకు చెందిన గుగులోతు సూర్య (35) తండాలో మంగళవారం జరుపుకున్న దుర్గమ్మ పండుగ చేసుకున్న క్రమంలో మటన్ మిగిలింది. ఈ మిగిలిన మటన్‌ను దండెం తీగమీద ఆరవేస్తుండగా విద్యుత్‌షాక్‌కు గురైయ్యాడు. పరిస్థితి విషమించడంతో తొర్రూరులోని ఓ ప్రవేట్ అస్పత్రికి తీసుకపోగా మ మృతిచెందినట్లు తెలిపారు. శవాన్ని పోస్టుమార్టం నిమిత్తం మానుకోట ఏరియా అస్పత్రికి తరలించినట్లు తెలిపారు.

## ఘనంగా ఉగాది వేడుకలు

తొర్రూరు రూరల్, మార్చి 22, ప్రభాతవార్త



ప్రతిఒక్కరు భక్తిశ్రద్ధలతో మండలంలోని ఆయా గ్రామాలలో ప్రజలు తెలుగు సంవత్సరాది ఉగాది పర్వదిన వేడుకలను ఘనంగా నిర్వహించారు. బుధవారం డివిజన్‌కేంద్రంలోని కస్తూర్బా, సంక్షేమ బాలికల గురుకుల వసతి గృహాలల్లో ఉగాదివేడుకలను నిర్వహించారు. మామిడాకులతో తోరణాలు, రంగవళ్లులు, పిల్లల అల్లరిచేష్టలు, పెద్దల హడావుడి, కొత్తబట్టలతో అందరి ఇళ్లు కళకళలాడాయి. షడ్రుచుల మిళితమైన శ్రేష్ట పదార్థం ఉగాది పచ్చడిని సేవించి పండుగను జరుపుకున్నారు. నూతన వస్త్రాలు ధరించి దైవదర్శనాలు చేసుకొని పెద్దలు ఆశీస్సులు తీసుకున్నారు. ఇండ్లల్లో దేవతార్చన, పంచాగపూజలు నిర్వహించారు. ప్రత్యేకంగా తయారుచేసిన ఉగాదిపచ్చడి, పండివంటలు నైవేద్యంగా సమర్పించారు. గ్రామాలతోపాటు పట్టణంలో ఏ దేవాలయానికి వెళ్లినా భక్తులతో సందడినెలకొంది.

## సత్తయ్య మృతికి ఎమ్మెల్యే చిరుమర్తి నివాళి

చిట్యాల రూరల్, మార్చి 22 ప్రభాతవార్త

చిట్యాల మండలం వెలిమినేడు గ్రామానికి చెందిన ఆరూరి సత్తయ్య అనారోగ్యంతో మృతి చెందారు. బుధవారం నకిరేకల్ ఎమ్మెల్యే చిరుమర్తి లింగయ్య మృతదేహాన్ని సందర్శించి పూలమాల వేసి నివాళులు అర్పించారు. మృతుని కుటుంబ సభ్యులను పరామర్శించి ప్రగాఢ సానుభూతి, సంతాపాన్ని తెలిపారు. భాదిత కుటుంబానికి పరామర్శ: వెలిమినేడు గ్రామానికి చెందిన బైకాని అశోక్ ప్రమాదవశాత్తు ఇటీవల మరణించడంతో భాదిత కుటుంబ సభ్యులను పరామర్శించి ఓదార్చారు. ఆయన వెంట బిఆర్ఎస్ జిల్లా నాయకులు రాచకొండ కిష్టయ్య, కొలను వెంకటేష్‌గౌడ్, ఎఎంసి డైరెక్టర్ చింతకింది వెంకటేష్, గ్రామశాఖ అధ్యక్షుడు ఆరూరి శ్రీశైలం, మాజీ అధ్యక్షుడు బొంతల రామకృష్ణారెడ్డి, నాయకులు బైకాని నాగరాజు తదితరులు ఉన్నారు.

# 26న బద్దిపోచమ్మతల్లి ఆలయ వార్షికోత్సవం

**గూడూరు, మార్చి 22, ప్రభాతవార్త**

గూడూరులో గత సంవత్సరం ఇక్కడి సనాతన శివాలయానికి అనుబంధంగా నూతనంగా నిర్మించిన బద్దిపోచమ్మతల్లి ఆలయ ప్రథమ వార్షికోత్సవాన్ని ఈనెల 26న నిర్వహిస్తున్నట్లు ఆలయ కమిటి ప్రతినిధులు తెలిపారు. ఈమేరకు శివాలయ ప్రాంగణంలో బుధవారం వార్షికోత్సవ సమాచార కరపత్రాలను ఆవిష్కరించారు. వార్షికోత్సవ వేడుక సందర్భంగా ఆరోజు ఉదయం నుండే పోచమ్మ తల్లి ఆలయంలో ప్రత్యేక పూజలు, అమ్మవారికి నవనీతాధివాసము, పంచామృత అభిషేకం, సామూహిక జలాభిషేకాలు నిర్వహించనున్నట్లు తెలిపారు. అదేరోజు పోచమ్మతల్లికి పట్టణవాసులు బోనాలు కూడా సమర్పిస్తారని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆలయకమిటి చైర్మన్ ఏపూరు రవీందర్‌రెడ్డి, బీరం శ్రీపాల్‌రెడ్డి, గాదె సాగర్, పెసరి శివ, బాషిపాక నవీన్, కందికొండ శ్రీను, దారం శ్రీనివాస్, బొబ్బ శ్రీనివాస్‌రెడ్డి, మండల మల్లేష్, శివకుమార్, బండారి యుగంధర్, ఆలయ అర్చకుడు పాల్గొన్నారు.



**శివాలయ హుండీ లెక్కింపు...**

గూడూరులోని సనాతన శివాలయానికి చెందిన హుండీ లెక్కింపు బుధవారం నిర్వహించినట్లు కమిటీ ప్రతినిధులు శ్రీపాల్‌రెడ్డి, సాగర్ తెలిపారు. ఆలయంలో ఫిబ్రవరి మాసంలో జరిగిన శివరాత్రి వేడుకల సందర్భంగా ఏర్పాటు చేసిన హుండీలో భక్తులు కానుకల రూపంలో వేసిన మొత్తాన్ని లెక్కించగా రూ.35050లు ఆదాయంగా వచ్చిందని తెలిపారు. అదే విధంగా బద్దిపోచమ్మతల్లి ఆలయ హుండీ ఆదాయం రూ.9600లు లభించినట్లు వారు తెలిపారు. ఒక భక్తుడు హుండీలో యుఎస్ఎ డాలర్‌ను వేసారని తెలిపారు. హుండీ లెక్కింపులో ఆలయ కమిటి చైర్మన్‌తో పాటు పలువురు సభ్యులు కూడా పాల్గొన్నారు.

# ఎయిడెడ్ ఉపాధ్యాయుల జీతాలు చెల్లించాలి : టిపిటిఎఫ్



**భద్రాచలంక్రైం, ప్రభాతవార్త:**

ఎయిడెడ్ ఉపాధ్యాయుల జీతాలతో పాటుగా అన్ని మేనేజ్మెంట్లలోని ఉపాధ్యాయుల పెండింగ్ బిల్లులు చెల్లించాలని కోరుతూ ఈనెల 24న సాయంత్రం నాలుగు గంటలకు భద్రాద్రికొత్తగూడెం జిల్లా ట్రెజరీ కార్యాలయం ముందు యుఎస్‌పిసి ఆధ్వర్యంలో నిరసన ప్రదర్శనను విజయవంతం చేయాలని తెలంగాణ ప్రోగ్రెసివ్ టీచర్స్ ఫెడరేషన్ టిపిటిఎఫ్ జిల్లా అధ్యక్షులు బుటారి రాజు, జిల్లా ఉపాధ్యక్షులు తాటి సత్తిబాబు, ఉపాధ్యాయదర్శిని సంపాదక వర్గ సభ్యులు మునిగడప రామాచారి ఉపాధ్యాయులను కోరారు. స్థానిక టిపిటిఎఫ్ కార్యాలయంలో బుధవారం జరిగిన భద్రాచలం ప్రాంత జిల్లా కమిటీ సభ్యుల సమావేశంలో వారు మాట్లాడుతూ.. కేటాయించిన బడ్జెట్ ఉన్నప్పటికీ గత మూడు నెలలుగా ఎయిడెట్ టీచర్లకు వేతనాలు ఇవ్వడం లేదాని, గిరిజన సంక్షేమ శాఖలోని ఉపాధ్యాయుల, సిఆర్టిల, గురుకులాల ఉపాధ్యాయుల, ప్రభుత్వ మరియు జిల్లా పరిషత్ ఉపాధ్యాయుల సప్లిమెంటరీ వేతనాలు, సెలవు జీతాలు, టిఎస్‌జిఎల్ఐ, జిపిఎఫ్ క్లైములు, పిఆర్సీ బకాయిలు, మెడికల్ రియింబర్స్మెంట్, పెన్షన్ బకాయిలు తదితర బిల్లులన్నీ నెలల తరబడి మంజూరు కావటం లేదని, ఉపాధ్యాయ సంఘాలు పదే పదే ప్రాతినిధ్యం చేసినప్పటికీ ఫలితం లేకపోవడం, పది రోజుల్లో ఆర్థిక సంవత్సరం ముగింపు కొస్తున్నా బకాయిలు చెల్లింపులు చేసేటందుకు ఆర్థిక శాఖ చొరవ చూపటం లేదని, మార్చి 23వ తేదీ లోపు ఎయిడెడ్ ఉపాధ్యాయుల జీతాలు, పెండింగ్ బిల్లులన్నీ చెల్లింపులు చేయకుంటే, యుయస్పిసి రాష్ట్ర స్టీరింగ్ కమిటీ పిలుపు మేరకు మార్చి 24న జిల్లా ట్రెజరీ కార్యాలయం ఎదుట నిరసన ప్రదర్శన నిర్వహిస్తామని, మార్చి 28న హైదరాబాదులో జరిగే రాష్ట్ర స్థాయి మహాధర్నాకు జిల్లా నుండి పెద్ద ఎత్తున ఉపాధ్యాయులు హాజరవుతారని వారు తెలిపారు.




# శ్రీరామ నవమి ఉత్సవాలు ప్రారంభం



**గూడూరు, మార్చి 22, ప్రభాతవార్త**

గూడూరులోని శ్రీలక్ష్మీనారాయణస్వామి ఆలయంలో బుధవారం రాత్రి శ్రీరామ నవమి నవరాత్రి ఉత్సవాల కార్యక్రమాన్ని ప్రారంభించారు. ప్రతి సంవత్సరం శ్రీరామనవమి సందర్భంగా గూడూరు గుడిలో నవరాత్రి ఉత్సవాలు నిర్వహించడం గత అనేక సంవత్సరాలుగా ఆనవాయితీగా వస్తున్నది. ఈ నవరాత్రి ఉత్సవాలను ఉగాది పర్వదినం నాడు ప్రారంభించుకోవడం ప్రతి యేటా జరిగే తంతుగా ఉండగా ఈసారి కూడా ఈ వేడుకల నిర్వహణకు ఏర్పాట్లు చేస్తున్నారు. శ్రీరామనవమి పర్వదినం ఈనెల 30న ఉండగా ఆనవాయితీ ప్రకారం బుధవారం రాత్రి నవరాత్రి ఉత్సవాలను శాస్త్రోక్తంగా ప్రారంభించారు. ఆలయ అర్చకులు వేదాంతం వరదరాజాచార్యులు ఆరంభ పూజలు నిర్వహించగా సర్పంచ్ నూనావత్ రమేష్‌నాయక్, స్థానిక పురోహితుడు పర్వతోజు నరేష్‌శాస్త్రి, ఉత్సవ కమిటి ప్రతినిధులు మేర్గు నరేష్, సమ్మెట సుధాకర్, పానుగంటి నవీన్, చిక్కుల నరేష్, పిట్టల మధుసూధన్ తదితరులు పాల్గొన్నారు.

# స్ఫూర్తి కల్చరల్ అకాడమీ ఆధ్వర్యంలో ఉగాది అవార్డ్స్‌ప్రధానోత్సవం

**ఖమ్మం కార్పొరేషన్, మార్చి 22 ప్రభాతవార్త:**

నగరంలోని ఓ ప్రైవేట్ ఫంక్షన్‌హాల్లో స్ఫూర్తి కల్చరల్ అకాడమీ ఖమ్మం వారి ఆధ్వర్యంలో ఉగాది అవార్డ్స్‌ప్రధానోత్సవం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా జిల్లా పరిషత్ చైర్మన్ లింగాల కమల్‌రాజు, కళాపరిషత్ చైర్మన్ చైర్మన్ నాగబత్తిని రవి, మహిళా ప్రాంగణం అధికారి వేల్పుల విజేత, నాగపట్నం రవి, ఏఆర్ఓ ఖమ్మం అర్బన్ బాలబత్తుల శిరిన్మయిలు పాల్గొని జ్యోతి ప్రజ్వలన చేసి కార్యక్రమాన్ని ప్రారంభించారు. అనంతరం సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహించారు. ఉగాది పండుగను పురస్కరించుకొని పద్మశ్రీ అవార్డు గ్రహీత వనజీవి రామయ్య దంపతులకు, సాకిని రామచంద్రయ్యలతో పాటు గిన్నిస్ రికార్డు గ్రహీత సింధు తేజస్వి, ప్రముఖ రచయిత్రి గాజుల భారతి శ్రీనివాస్, నాట్యమయూరి మీనా ఏలూరి, జాతీయ అవార్డు గ్రహ్రాత వి.ఎన్. మల్లీశ్వరి, సీనియర్ ప్రీలాన్స్ జర్నలిస్ట్ యండి. షఫీయుజమలకు స్ఫూర్తి కల్చరల్ అకాడమీ ఉగాది అవార్డులను ప్రధానం చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ..కళలు అంతరించిపోతున్న ఈ సమయంలో 'స్ఫూర్తి కల్చరల్ అకాడమీ ఇటువంటి కార్యక్రమాలు చేపట్టడం అభినందనీయమని, జీవితంలో ఒక లక్ష్యం పెట్టుకుని దానికి తగినట్లుగా కృషిచేస్తే సత్ఫలితాలను, గుర్తింపును సాధించవచ్చని తెలిపారు. ఈ కార్యక్రమంలో భాగంగా జ్యోతి నివవాస్ అంద విద్యార్థులకు ఖమ్మం కళాపరిషత్ అధ్యక్షుడు నాగబత్తిని రవి 5వేల రూపాయలు, స్ఫూర్తి కల్చరల్ అకాడమీ ఫౌండర్, ఆర్గనైజర్ మామిడి వినయ 5వేలను నగదు రూపంలో అందించారు. చిన్నారులు శ్వేతవర్షిణి, సాహితి, మామిడి యస్విలు చేసిన నృత్యాలు ప్రధాన ఆకర్షణగా నిలిచాయి.






# ఇంటింటా ఉగాది వేడుకల శోభ

### గుడిలో పంచాంగ శ్రవణం

గూడూరు, మార్చి 22, ప్రభాతవార్త

శోభకృత్‌నామ సంవత్సరం ఉగాది పర్వదిన వేడుకలతో బుధవారం ప్రతి తెలుగు ఇంట పండుగ శోభ కనిపించింది. ఉగాది పండుగ సందర్భంగా మండలం లోని అన్ని గ్రామాల్లో సందడి నెలకొంది. ఆరోజు ఉదయం నుండే ఇంటింటికి మంగళ తోరణాలు (మామిడి) కట్టి తమ ఇష్ట దైవాలను పూజించుకున్నారు. కొత్త కుండల్లో షడ్రుచుల ఉగాది పచ్చడి తయారు చేసుకొని ఆరగించారు. నూతన వస్త్రాలు ధరించి కుటుంబ సభ్యులంతా ఆనందంగా గడిపారు. ఇదిలా ఉండగా ఉగాది పర్వదినాన్ని పురస్కరించుకొని గూడూరు శ్రీలక్ష్మీనారాయణస్వామి ఆలయం ప్రాంగణంలో ఆనవాయితీ ప్రకారం బుధవారం సాయంత్రం పంచాంగ శ్రవణ కార్యక్రమం నిర్వహించారు. ఆలయస్థానాచార్యులు వేదాంతం వరదరాజాచార్యులు ప్రత్యేక పూజలు నిర్వహించి పంచాంగ శ్రవణం చేసి నూతన సంవత్సర శుభాశుభాలు, రాశిఫలాల గురించి వివరించారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ నూనావత్ రమేష్‌నాయక్, ఆలయ కమిటీ ప్రతినిధులు ఏపూరు రవీందర్‌రెడ్డి, మేర్గు నరేష్, ఉపసర్పంచ్ శివరాత్రి సంపత్‌లతో పాటు పలువురు గ్రామ ప్రముఖులు, విశ్రాంత ఉద్యోగులు, వ్యాపారులు, రైతులు పాల్గొని పంచాంగ శ్రవణం విన్నారు.



# పేదల ప్రగతికి పెద్ద పీట..!

**-పేదల పాలిట పెన్నిధిగా బీరెల్లి ఎంపీటీసీ**

**-ఎస్సీలకు డప్పులు కొనుగోలు ఆర్థిక సహాయం**

**-అభినందించిన కలెక్టర్, జడ్పీచైర్మన్**

తాడ్వాయి, ప్రభాతవార్త :

ఏజెన్సీ ప్రాంతంలోని పేదల కోసం నడుం కట్టిన ఓ మహిళ ఎంపీటీసీ పెద్ద పీట వేస్తుంది. ములుగు జిల్లాలోని తాడ్వాయి మండలం బీరెల్లి గ్రామపంచాయతీ అభివృద్ధిలో వెనుక బడింది. ఈ గ్రామంలో పేద ప్రజలు చాలా మంది ఉన్నారు. ఇందులో ఎస్సీలు ఆర్థిక, సామాజిక, రాజకీయ రంగాలలో, విద్య పరంగా చేయూతనిచ్చేవారు లేక వెనుకబడి పోతున్నారు. బీరెల్లి గ్రామపంచాయతీలో ఎంపీటీసీగా పనిచేస్తున్న ఇర్సా వడ్ల భవానీనారాయణ నడుం కట్టారు. ఎస్సీలకు కావాల్సిన డప్పుల కొనుగోలు కోసం ఆర్థిక



సహాయం చేశారు. జిల్లా పరిషత్ మందిరంలో బీరెల్లి ఎస్సీలను పిలిపించి వారికి డబ్బులు కొనుగోలు చేసి ఉచితంగా పంపిణీ చేశారు. అదే రోజు కలెక్టర్ కార్యాలయంలో అన్ని మండలాలకు చెందిన అధికారులు, ప్రజాప్రతినిధులకు అభివృద్ధిపై సమావేశం జరిగింది. ఈ క్రమంలో ఈ విషయం తెలిసిన జిల్లా కలెక్టర్ కృష్ణ ఆదిత్య, జడ్పీచైర్మన్ కుసుమ జగదీష్‌లు బీరెల్లి ఎంపీటీసీని అభినందించారు. పేదలను ఆదుకోవడంలో సేవలందించినందుకు గాను ఎంపీటీసీ సేవలు అభినందనీయమన్నారు. మిగతా ప్రజాప్రతినిధులు కూడా బీరెల్లి ఎంపీటీసీని ఆదర్శంగా తీసుకుని పేదలకు సేవ చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో బీరెల్లి సర్పంచ్ జాజ చంద్రం, ఉపసర్పంచ్ వంగరి అనసూర్యనదానందం, సింగిల్‌విండో డైరెక్టర్ కాయితీ లింగాచారి, దాయ రాజు, తదితరులు పాల్గొన్నారు.

## ఉగాది శుభాకాంక్షలు తెలిపిన ఎమ్మెల్యే

**-ఎమ్మెల్యే బానోత్ శంకర్‌నాయక్**



మొదటి పేజీ తరువాయి

ఉగాది పర్వదినాన్ని పురస్కరించుకొని బుధవారం ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో ఉగాది పచ్చడి తయారుచేసి పార్టీ నాయకులకు, కార్యకర్తలకు అందజేశారు. అనంతరం వారు మాట్లాడుతూ.. తీపి, చేదు, వగరు, పులుపు, కారం, ఉప్పు వంటి ఆరు రుచుల సమ్మిళితమైన ఉగాది పచ్చడితో ఈ ఉగాది మనందరికి సంపూర్ణమైన ఆయురారోగ్యాలని ప్రసాదించాలని కోరారు. అనంతరం జిల్లా ప్రజలందరికి శోభకృత్ నామ సంవత్సర ఉగాది శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో టౌన్‌సిఐ సతీష్, రూరల్ సిఐ రమేష్‌నాయక్, వైస్‌చైర్మన్ ఎండి ఫరీద్, రాజేష్ తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా పక్రసావలి జాతర ఏర్పాట్లు

ఎల్లంతుర్తి ప్రభాతవార్త మార్చి 22:

మండల కేంద్రంలోని ధామెర గ్రామంలో గత రెండు వందల



సంవత్సరాలుగా కొనసాగుతున్న పక్రిస వలి జాతర ఏర్పాట్లు నిర్వాహకులు అంగ రంగ వైభంగా చేశారు. ప్రతీ యేడు నిర్వహిస్తున్న ఈ జాతరకు మండల కేంద్రంలోని చుట్టూ నాలుగు జిల్లాల ప్రజలు కుల మతాలకు అతీతంగా దర్శించుకుని మొక్కులు చెల్లించుకుంటారు. భక్తులు తెలిపిన వివరాల ప్రకారం ప్రతి సంవత్సరం ఉగాది పర్వదినం పురష్కరించుకుని దామెర గుట్టపై పరమ భక్తుడైన పక్రిస వలి జాతర నిర్వహిస్తారని కులమతాలకు అతీతంగా భక్తులు జెండాలు పట్టుకుని గుట్టపైకి ఎక్కుతారని అన్నారు. గుట్టపైన ఉన్న పక్రిస వలి సమాధిని దర్శించుకుంటే కోరిన కోరికలు తీరుతాయని ఇక్కడి ప్రజల నమ్మకంగా చెబుతున్నారు.

## మానుకోటలో ఘనంగా ఉగాది వేడుకలు



మహబూబాబాద్ నెహ్రూసెంటర్, మార్చి22, ప్రభాతవార్త

మహబూబాబాద్ మున్సిపాలిటి కేంద్రంలో ఉగాది పర్వదిన సందర్భంగా ఆలయాల్లో ప్రత్యేక పూజా కార్యక్రమాలు నిర్వహించారు. ఇందులో భాగంగా బుధవారం రామాలయంలో ఆలయ చైర్మన్ డాక్టర్ అనిల్‌గుప్తా ఆధ్వర్యంలో అర్చకులు రాధాకృష్ణమూర్తి పంచాగశ్రవాన్ని నిర్వహించారు. ఈ యేడాది రైతులకు అంతా శుభసూచకంగా ఉందని, రాజకీయంగా కొంత అనిచ్చిత జరిగినా చివర్లో సజావుగా సాగుతుందని తెలిపారు. పాడిపంటలు సంమృద్ధిగా ఉంటాయన్నారు. ఎమ్మెల్యే శంకర్‌నాయక్‌కు రాజకీయ భవిష్యత్తు చాలా బాగున్నట్లు పంచాంగంలో పెర్కొన్నారు. అనంతరం ఎమ్మెల్యే శంకర్‌నాయక్‌దంపతులు ప్రత్యేక పూజాకార్యక్రమాలు నిర్వహించి, ఆలయ చైర్మన్ అనిల్‌గుప్తా, అర్చకుడు రాధాకృష్ణమూర్తిలను శాలువాతో సత్కరించారు. ఈ పూజా కార్యక్రమంలో మార్నేని వెంకన్న, వైస్‌చైర్మన్ ఎండి ఫరీద్, మాలె నాగేశ్వర్‌రావు, కౌన్సిలర్ చిట్యాల జనార్దన్, భక్తులు బోనగిరి గంగాధర్, సురేష్, గుండా రాజశేఖర్, ఆలయ కమిటీ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

## లక్ష్మీ టౌన్షిప్‌లో ఉగాది వేడుకలు

**పాల్గొన్న వరంగల్ ఏసీపీ, ట్రాఫిక్ సిఐ**

ప్రభాతవార్త- పోచమ్మమైదాన్:



శ్రీశోభకృత్ నామ సంవత్సర ఉగాది పండుగను పురస్కరించుకొని గ్రేటర్ వరంగల్ మహానగరం 12వ డివిజన్‌లోని లక్ష్మీ టౌన్షిప్‌లో ట్రాఫిక్ ఎస్ఐ రావెళ్ల రామారావు, లక్ష్మీటౌన్షిప్ అసోసియేషన్ ఆధ్వర్యంలో వేద పండితులచే పంచాంగ శ్రవణ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా వరంగల్ ఏసీపీ బోనాల కిషన్, ట్రాఫిక్ సిఐ జి.బాబులాల్ పాల్గొని జ్యోతి ప్రజ్వలన చేసి వేడుకలను ప్రారంభించారు. కార్యక్రమాలలో భాగంగా రచయిత తమ రచనలు, కవులు, కవితలు వర్ణించగా, కళాకారులచే సాంస్కృతిక కార్యక్రమాలు, సాంప్రదాయక సంగీతం చిన్నారుల నృత్యాలు, ముఖ్యంగా గా గంధర్వుడు రావెళ్ల రామారావు ఆలపించిన ఉగాది గాన మాధుర్యాలు అందరినీ ఆకట్టుకున్నాయి. అనంతరం గౌరవ అధ్యక్షులు, అధ్యక్షులు కమిటీ సభ్యులు విచ్చేసిన అతిథులను గౌరవప్రదంగా శాలువాలతో సన్మానించి తదుపరి అత్యుత్తమ ప్రతిభ కనబరిచిన కళాకారులకు మెమొంటోలతో ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమంలో లక్ష్మీటౌన్షిఫ్ ప్రెసిడెంట్ నేలకుర్తి కరుణాకర్‌రెడ్డి, సెక్రటరీ రామచంద్రమూర్తి, ట్రెజరర్ బంక సుదర్శన్, గౌరవ అధ్యక్షులు గజ్జి రవి తదితరులు పాల్గొన్నారు.

## కమలపూర్ గ్రామ రెడ్డికుల అధ్యక్షునిగా తిరుపతి రెడ్డి

కమలాపూర్ ప్రభాతవార్తమార్చి22:

కమలాపూర్ మేజర్ గ్రామ పంచాయిది రెడ్డికులానికి అధ్యక్షునిగా కట్కూరి తిరుపతి రెడ్డి ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. ఈ సందర్భంగా ఆయన



మాట్లాడుతూ కుల సంఘంలో ఎప్పుడూ చురుకుగా పాల్గొనే నాకు గ్రామ కులసంఘం నాయకులు మిత్రులు ఏకగ్రీవంగా ఎన్నుకోవడం సంతోషంగా ఉందని తెలిపారు. తనపై నమ్మకంతో అప్పజెప్పిన భాధ్యతలు సక్రమంగా నిర్వహిస్తానని కులం సంఘం బలోపేతానికి తన వంతు కృషి చేస్తానని అన్నారు. అధ్యక్షునిగా ఎన్నిక కావడానికి సహకరించిన మండల జిల్లా గ్రామ నాయకులకు కుల పెద్దలకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేశారు. ఈ కార్యవర్గంలో ఉపాధ్యక్షులుగా పల్లె కర్ణాకర్ రెడ్డి, సెక్రెటరి కట్కూరి జైపాల్ రెడ్డి, సహాయ కార్యదర్శిగా కట్కూరి వెంకట్ రాంరెడ్డి, కోశాధికారి కట్కూరి చంద్రా రెడ్డి, డైరెక్టర్స్ ఎండ్లపెల్లి తిరుపతి రెడ్డి, పెండ్యాల చంద్రారెడ్డి, పల్లె కొంరారెడ్డి, చల్లా సుధాకర్ రెడ్డిలు ఉన్నారు.